


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



'బుడమేరు' సమస్యకు శాశ్వత పరిష్కారం
7

# అభివృద్ధికి ఆకాశ బాట



గన్నవరం విమానాశ్రయం నూతన టెర్మినల్ నమూనా

- పోర్టులు, ఎయిర్ పోర్టులే ప్రగతికి మార్గాలు
- కొత్త ఎయిర్ పోర్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష
- గన్నవరం ఎయిర్ పోర్టు విస్తరణకు నమూనాల పరిశీలన
- భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణంపై రివ్యూ

ఏపీకి కొత్తగా ఏడు ఎయిర్ పోర్టులను ప్రభుత్వం ప్లాన్ చేసింది. వీటి నిర్మాణంపై ఇప్పటికే నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం, సాధ్యమైనంత త్వరగా కొత్త ప్రాజెక్టుల పనులు ప్రారంభించే చర్యలు మొదలుపెట్టింది. కేంద్ర పౌరవిమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ విపిన్ కుమార్ తదితర ఉన్నతాధికారులతో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం, తాడేపల్లిగూడెం, నాగార్జునసాగర్, తుని-అన్నవరం, ఒంగోలు ప్రాంతాల్లో కొత్తగా ఎయిర్ పోర్టుల ఏర్పాటు అంశాలపై సమీక్షలో లోతైన చర్చ జరిపారు.

2


ఎయిర్ పోర్టుల నిర్మాణంపై సీఎం చంద్రబాబు సమీక్ష. హాజరైన కేంద్ర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ విపిన్ కుమార్ తదితరులు.


హెచ్ఐసీసీలో జరిగిన ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల్లో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సీఎం చంద్రబాబు

'స్త్రీ విద్యపై ప్రప్రథమంగా గళమెత్తిన ఉద్యమకారిణి, ఆదర్శ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ఘననివాళి అర్పిస్తున్నాను. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి, అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమించిన సావిత్రిబాయి స్ఫూర్తి మనకు ఆదర్శం. ఆనాటి కట్టుబాట్లను కాదని 1848లోనే సావిత్రిబాయి పూలే పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించడం అనేది అసామాన్య విషయం. ఆనాటి ఆమె చొరవ తెలుగుదేశం పార్టీ మహిళా సాధికారత సిద్ధాంతానికి ఆలంబనగా మారి మహిళా రిజర్వేషన్లకు దారి తీసిన విషయం తెలిసిందే. కులమత భేదాలకు అతీతంగా సమాజం కోసం తపించిన సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మరొక్క మారు ఘననివాళి అర్పిస్తున్నాను'.

-చంద్రబాబు నాయుడు

3
ఎక్కడున్నా తెలుగుజాతి ఒక్కటే


4
విజయవాడ పటమటలోని దత్తపీఠాన్ని సందర్శించి పూజలు నిర్వహించిన అనంతరం గణపతి సచ్చిదానంద స్వామి ఆశీస్సులు అందుకుంటున్న సీఎం చంద్రబాబు.



7
## నగదురహిత చికిత్సల్లో హైబ్రిడ్ విధానం
- వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్


2
## 22ఏ భూములపై త్వరలో నిషేధం ఎత్తివేత
- 20నుంచి తిరిగి రీ సర్వే: మంత్రి అనగాని


9
## 8న విశాఖకు ప్రధాని నరేంద్ర మోదీ
- ఏర్పాట్లపై అధికారులతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్


10
## కబ్జాకోరుల నుంచి మా భూములు కాపాడండి
- ప్రజా వినతుల్లో ఫిర్యాదుల వెల్లువ

## బడివద్దకే.. హైటెక్ పాఠాల బండి
- మంత్రి లోకేష్ ఆలోచనలకు ఇన్ఫోసిస్ కార్యరూపం
- విద్యార్థుల కోసం 'ఏపీ మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్'
- రూ.5 కోట్లతో వాహనం ఏర్పాటు చేసిన ఇన్ఫోసిస్
- నమూనా వాహనాన్ని పరిశీలించిన మంత్రి లోకేష్


5

6
## నేటినుంచి ఇంటర్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం

చైతన్యరథం

# అభివృద్ధికి ఆకాశ బాట

- పోర్టులు, ఎయిర్ పోర్టులే ప్రగతికి మార్గాలు
- కొత్త ఎయిర్ పోర్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష
- గన్నవరం ఎయిర్ పోర్టు విస్తరణకు నమూనాల పరిశీలన
- భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణంపై రివ్యూ



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో కొత్తగా 7 ఎయిర్ పోర్టులు రానున్నాయి. వీటిపై ఇప్పటికే నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం, ఆ ప్రాజెక్టులను గ్రౌండ్ చేసే పనులు మొదలు పెట్టింది. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం 7 ఎయిర్ పోర్టులు ఉన్నాయి. విశాఖ, తిరుపతి, కడప, రాజమండ్రి, గన్నవరం ఎయిర్ పోర్టులను ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్వహిస్తోంది. కర్నూల్ ఎయిర్ పోర్టును రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుండగా.... పుట్టపర్తి ప్రైవేటు ఎయిర్ స్ట్రిప్‌గా ఉంది. వీటికితోడు భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ సిద్ధమవుతోంది. అయితే పెరుగుతున్న అవసరాల నేపథ్యంలో కొత్తగా మరో 7 ఎయిర్ పోర్టులను తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాం లోనే కొన్ని ప్రాజెక్టులకు అడుగులు వేయగా... తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం వాటిని పక్కన పెట్టింది. ఈ పరిస్థితుల్లో మళ్లీ వాటిని పట్టాలెక్కించేం దుకు, భవిష్యత్ అవసరాలు తీర్చేందుకు కూటమి ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో భాగంగా రాష్ట్రం లో ప్రస్తుతం జరుగుతున్న ఎయిర్ పోర్టుల విస్తరణ, నిర్మాణంతోపాటు, కొత్త ఎయిర్ పోర్టుల నిర్మాణంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాసంలో శుక్రవారం సమీక్షించారు. కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్‌నాయుడు సహా ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులు సమీక్షకు హాజరయ్యారు.

ప్రభుత్వం కొత్తగా కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం, తాడేపల్లిగూడెం, నాగార్జున సాగర్, తుని- అన్నవరం, ఒంగోలులో కొత్తగా ఎయిర్ పోర్టులు ఏర్పాటు చేయనుంది. కుప్పం ఎయిర్ పోర్ట్ కోసం ఫీజిబులిటీ రిపోర్ట్ సిద్ధం చేశారు. రెండుదశల్లో ఈ ఎయిర్ పోర్టు నిర్మాణం జరగనుంది. మొదటి దశలో 683 ఎకరాలు, 2వ దశలో 567 ఎకరాలు కలిపి మొత్తం 1,250 ఎకరాలు ఇప్పటికే గుర్తించారు. అయితే దీనికి సమీపంలో ఐఏఎఫ్, హెచ్‌ఏఎల్, బెంగుళూరు ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులున్న కారణంగా... ఎయిర్ స్పేస్ అంశాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని అధికారులు వివరించారు. ఈ కారణంగా దీనికి సంబంధిత వర్గాలనుంచి ఎన్‌వోసి తీసుకోవాల్సి ఉంది.

శ్రీకాకుళం ఎయిర్‌పోర్టు విషయానికి వస్తే ఫీజిబులిటీ సర్వే పూర్తైంది. రెండు ఫేజుల్లో 1,383 ఎకరాల్లో దీన్ని నిర్మించనున్నారు. ఇప్పటికే భూసేకరణ ప్రారంభమైంది. ఫేజ్ 1లో 680, ఫేజ్ 2లో 536 ఎకరాల్లో దీన్ని చేపట్టనున్నారు.



దగదర్తి ఎయిర్ పోర్టు నిర్మాణం గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే నిర్ణయించారు. 1379 ఎకరాల్లో నిర్మించాలని నాడు నిర్ణయించగా... అందులో 635 ఎకరాల భూసేకరణ టీడీపీ ప్రభుత్వమే పూర్తి చేసింది. మరో 745 ఎకరాలు సేకరించాల్సి ఉంది. ఈ ఎయిర్‌పోర్టుకు అన్ని అనుమతులున్నాయి. ఈ ప్రాంతంలో బీపీసీఎల్ రిఫైనరీ వస్తోంది. వీటికితోడు ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోంది. దీన్ని దృష్టిలో పెట్టుకుంటే ఇది కార్గోకు, ఇండస్ట్రీకి ఉపయోగపడేలా మంచి ఎయిర్‌పోర్టు అవుతుంది. అదే విధంగా శ్రీ సిటీ సెజ్‌లో ఎయిర్ స్ట్రిప్ తెచ్చే అంశాన్నీ పరిశీలించాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఒంగోలు ఎయిర్ పోర్ట్ కోసం 657 ఎకరాలు గుర్తించారు. దీనిపై ఫీజిబులిటీ స్టడీ చేయాల్సి ఉంది.

పల్నాడు జిల్లా పరిధిలో నాగార్జునసాగర్ వద్ద 1670 ఎకరాల్లో ఎయిర్ పోర్టు ఏర్పాటు చేయనున్నారు. దీనిలో 500 ఎకరాలు సేకరించాల్సి ఉంది. దీనికి ఫారెస్ట్ క్లియరెన్స్ కావాలి. తాడేపల్లిగూడెం ఎయిర్ పోర్టు 1123 ఎకరాల్లో చేపట్టాలని నిర్ణయించారు. అయితే దీని సమీపంలో అటు రాజమండ్రి, ఇటు గన్నవరం ఎయిర్ పోర్టులున్నాయి. దీంతో ఇక్కడ ఎయిర్ పోర్టు ఫీజిబులిటీని పరిశీస్తున్నారు. ఇకపోతే తుని-అన్నవరం మధ్య 757 ఎకరాల్లో ఎయిర్ పోర్టు తేలవాలని ప్రతిపాదించారు. అయితే ఈ ప్రాంతంలో రైల్వే లైన్, హైవే, వాటర్ బాడీ ఉందని అధికారులు తెలిపారు. అనకాపల్లి జిల్లాలో కొత్త పరిశ్రమలు వస్తున్నాయని, నక్కపల్లిలో స్టీల్ ప్లాంట్, సిటీలు వస్తున్నాయని... ఆ ప్రాంతంలో ఎయిర్ పోర్టు అవసరం ఉందని సీఎం అన్నారు. అనకాపల్లి, కాకినాడ, విశాఖలకు దగ్గరలో ఈ ఎయిర్ పోర్టు వచ్చేలా చూడాలని సీఎం సూచించారు. అదే విధంగా... తాడిపత్రి ప్రాంతంలో ఒక ఎయిర్ పోర్టుకు అవకాశం ఉందని... దాన్ని పరిశీలించాలని సీఎం చంద్రబాబు సూచించారు. అనంతరం గన్నవరం ఎయిర్‌పోర్టు విస్తరణ పనులపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. టెర్మినల్ పనుల్లో నూతన డిజైన్లను అధికారులు సీఎం వద్ద ప్రదర్శించారు. కూచిపూడి నృత్యం, అమరావతి స్థూపాలు థీమ్‌గా ఎయిర్ పోర్టు డిజైన్లు సిద్ధం చేశారు. ఈ పనులను 6 నెలల్లో పూర్తిచేసి జూన్‌నాటికి అందుబాటులోకి తేవాలని సీఎం సూచించారు. అదేవిధంగా భోగాపురం ఎయిర్ పోర్టు పనుల పురోగతిని కూడా అధికారులు వివరించారు. రాష్ట్రంలో ఎయిర్ పోర్టులతోపాటు ఏవియేషన్ యూనివర్శిటీ, ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. రానున్న రోజుల్లో ఎయిర్ పోర్టుల్లో ప్రైవేటు ఫ్లైట్స్ పార్కింగ్ అవసరాలు పెరుగుతాయని... వాటనీ దృష్టిలో పెట్టుకుని నిర్మాణాలు చేపట్టాలని సీఎం సూచించారు.

## పేదలకు మేలు చేసేలా..

# త్వరలోనే 22ఏ భూములపై నిషేధం ఎత్తివేత

- 20 నుండి రీ సర్వే తిరిగి ప్రారంభం
- ఈ సారి పకడ్బందీగా నిర్వహణ
- దొంగ పాసు పుస్తకాల స్కాంలో నిందితులైన ఎమ్మార్వోలపై చర్యలు
- సంక్రాంతి తర్వాత కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ
- ప్రాంతీయ రెవెన్యూ సదస్సులో మంత్రి అనగాని సత్యప్రసాద్



మంగళగిరి (చైతన్యరథం): పేదలకు మేలు చేసేలా 22 ఏ భూములపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తామని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఏ జిల్లాలో ఎన్నెన్ని భూములు 22 ఏ కింద ఉన్నాయో, అవి ఏ కేటగిరీ కింద ఉన్నాయో మూడు రోజుల్లో నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గత ప్రభుత్వంలో భూ యజమానులను ఇబ్బంది పెట్టి వారి భూములు లాక్కునేందుకు అక్రమంగా ఆ భూములను 22 ఏ కిందకు మార్చారని, వాటన్నింటినీ నిషేధ జాబితా నుండి తొలగించాలని ప్రజా ప్రతినిధుల నుండి పెద్ద ఎత్తున వినతులు వస్తున్నట్లు చెప్పారు. శుక్రవారం నాడు జోన్ 2, జోన్ 3కి సంబంధించిన 11 జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, ఆ జిల్లాలకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి రెవెన్యూ అంశాలపై మంత్రి అనగాని సత్యప్రసాద్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో రాష్ట్ర రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్‌పి సిసోడియా, సీసీఎల్ఏ జయలక్ష్మి, అడిషనల్ సీసీఎల్ఏ ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఈ సమీక్ష అనంతరం మంత్రి అనగాని సత్యప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో 22ఏ అనేది ప్రధాన సమస్యగా మారిందని, గత ప్రభుత్వం 22ఏను దుర్వినియోగం చేసిందన్నారు. అక్రమంగా కొందరి భూములను 22ఏలో చేర్చారని తెలిపారు. వీటన్నింటికీ పరిష్కారంగా 22ఏ లో ఉన్న భూములపై నిషేధాన్ని త్వరలోనే తొలగిస్తామని చెప్పారు. గత ప్రభుత్వంలో 22 ఏ జాబితాలో ఉన్న భూములను నిబంధనలకు విరుద్ధంగా నాలుగున్నర లక్షల ఎకరాలను నిషేధం నుండి తప్పించారని, వాటిల్లో ఏడు వేల ఎకరాలను అక్రమంగా రిజిస్టర్ చేశారని చెప్పారు. ఈ రిజిస్ట్రేషన్లన్నిటినీ రద్దు చేస్తామని చెప్పారు. వీటిల్లో అవకతవకలకు పాల్పడిన అధికారులపై చర్యలు కూడా తీసుకుంటామన్నారు. కొందరు ఎమ్మార్వోలు అవినీతికి పాల్పడి దొంగ పాస్ పుస్తకాలు పుట్టించి బ్యాంక్ లోన్ కుంభకోణానికి కారణమయ్యారని, వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

### పకడ్బందీగా రీ సర్వే

ఈనెల 20 తేదీ వరకు రెవెన్యూ సదస్సులు జరుగుతాయని మంత్రి అనగాని చెప్పారు. అప్పటి నుండి 45 రోజుల లోపు ఈ సదస్సుల్లో వచ్చిన వినతులను పరిష్కరిస్తామని తెలిపారు. ఈనెల 20 తేదీ నుండి రీ సర్వేను తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు. గత ప్రభుత్వంలో మాదిరి కాకుండా ఈసారి చాలా పకడ్బందీగా రీ సర్వే నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ప్రతి మండలంలో గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని రీసర్వే చేస్తామని, ఇందులో అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొంటారని చెప్పారు. ఎలాంటి హడావిడి లేకుండా ఎలాంటి తప్పులకు అవకాశం ఇవ్వకుండా రోజుకు 20 ఎకరాలు మాత్రమే ఒక టీమ్ రీ సర్వే చేస్తుందని చెప్పారు. రీ సర్వే జరిపిన గ్రామాల్లో సభలు నిర్వహిస్తే లక్షా 80 వేల ఫిర్యాదులు వచ్చాయని, వాటన్నటినీ కూడా పరిష్కరించి వారికి కొత్త పాస్ పుస్తకాలు ఇస్తామని చెప్పారు. మిగిలిన వారికి సంక్రాంతి పండుగ తర్వాత కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ పాస్ పుస్తకంపై రాజముద్రతోపాటు క్యూఆర్ కోడ్ ఉంటుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

ప్రాంతీయ సదస్సుకు మంత్రులు కొలుసు పార్థసారధి, గొట్టిపాటి రవికుమార్ కూడా హాజరయ్యారు. వీరితో తోపాటు హాజరైన ఎంపీలు, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ 22ఏ జాబితాలో అక్రమంగా ప్రజల భూములను చేర్చారని, వాటిపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. అలాగే ఈనామ్, ఎస్టేట్ భూములను సెటిల్ చేసి పట్టాలు ఇవ్వాలని కోరారు. ఫారెస్ట్, రెవెన్యూ భూముల మధ్య స్పష్టమైన సరిహద్దులను నిర్ణయించాలని కోరారు. పట్టణాల్లో ప్రభుత్వ స్థలాల్లో ఇల్లు కట్టుకున్న సామాన్యులకు త్వరితగతిన రెగ్యులరైజ్ చేయాలని కోరారు. జగన్న కాలనీల్లో అవినీతిని వెలికి తీసి నిజమైన లబ్ధిదారులకు త్వరగా ఇళ్ల పట్టాలను మంజూరు చేయాలని కోరారు.

# ఎక్కడున్నా.. తెలుగుజాతి ఒక్కటే

- ప్రపంచ ప్రథమస్థానంలో తెలుగుజాతిని నిలపాలి
- 2047నాటికి నెరవేర్చాలన్నది నా ఆకాంక్ష..
- ఏపీ అభివృద్ధి ఉద్యమానికి చేతులు కలపండి
- తల్లిని గౌరవించినట్టే భాషనూ గౌరవించాలి
- తెలుగుకు విశేషరూపం ఎన్టీఆర్..
- ఎన్టీఆర్ స్ఫూర్తితోనే పేదరికంలేని సమాజ స్థాపన
- ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల్లో సీఎం చంద్రబాబు





హైదరాబాద్ (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఉద్యమంలో ప్రపంచంలోని తెలుగువారంతా భాగస్వాములు కావాలని, 2047నాటికి ప్రపంచంలో నెంబర్ వన్‌గా తెలుగుజాతి నిలవాలన్నదే తన ఆకాంక్ష అని ఏపీ సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. తెలుగువారికి ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరికంలేని సమాజం సాధిస్తామన్నారు. హైదరాబాద్ హెచ్‌ఐసీసీలో నిర్వహిస్తున్న ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలకు సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ 'ప్రపంచంలోని తెలుగువారందరినీ ఒకే వేదికపై చూడటం సంతోషంగా ఉంది. తెలుగువారి గౌరవాన్ని చాటిచెప్పిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ప్రతి రెండేళ్లకు ఒకసారి నిర్వహిస్తోన్న తెలుగు మహాసభలను ఎన్టీఆర్ చేతుల మీదుగా ప్రారంభించడం మనకు గర్వకారణం. డీవీఎస్ రాజు, ఇందిరాదత్ సహా ప్రముఖులు సభలకు ఎనలేని సేవలందించారు. అనంతపురం నుంచి ఆదిలాబాద్ వరకూ.. శ్రీకాకుళం నుంచి పాలమూరు వరకూ ఎక్కడున్నా తెలుగువారంతా ఒకటే. ఏపీ, తెలంగాణలోనే కాదు... అమెరికా సహా ఏ దేశంలో చూసినా మన తెలుగువారే. బ్రెయిన్ డ్రెయిన్... బ్రెయిన గెయిన్ అవుతుందని నేను 1996లో ముఖ్యమంత్రి అయ్యినప్పుడే చెప్పాను. మన తెలుగు రాష్ట్రాల్లో ఉన్న తెలుగువారికంటే విదేశాల్లో ఉన్న తెలుగువారే భాషా, సంప్రదాయాలను కాపాడుతున్నారు' అని చంద్రబాబు అన్నారు.

## హైదరాబాద్ అభివృద్ధిని నేను ఆనాడే ఊహించా

'1996లో నేను సీఎం అయినప్పుడు ఈ ప్రాంతమంతా రాళ్లు, రప్పలు. ఇది ప్రపంచంలోనే ఐటీ సిటీగా తయారవుతుందని ఆనాడే ఊహించాను. హైదరాబాద్ అభివృద్ధిలో టీడీపీ పాత్ర ఉంది. దేన్నయినా ముందే ఊహించగలగాలి. 96లో నేను ముఖ్యమంత్రి అయినప్పుడు నెలనెలా జీతాలు ఇవ్వలేక మూడునెలలకు ఒకసారి ఇచ్చేవాళ్లం. నేను విజన్ 2020 అన్నప్పుడు అందరూ ఎగతాళి చేశారు. తెలుగు ఏంజిల్స్ అనే స్టార్టప్ పేరుతో అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మిమ్మల్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. మనమంతా సమష్టిగా పనిచేస్తే ఏదైనా సాధించగలం. నాడు టీడీపీ హయాంలో వేసిన పునాది కారణంగా తలసరి ఆదాయంలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది' అని చంద్రబాబు గుర్తు చేశారు.

## ప్రపంచమంతటా తెలుగువారు రాణిస్తున్నారు

'సత్య నాదెళ్ల హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో చదివిన వ్యక్తి. నేడు మైక్రోసాఫ్ట్ అధినేతగా తయారయ్యాడంటే అదీ మన తెలుగువారి శక్తి. దేశానికి దశ, దిశ చూపిన పీవీ మన తెలుగు బిడ్డ. 1996లో నేను ముఖ్యమంత్రి అయ్యేప్పటికే పీవి నరసింహారావు ప్రధానిగా ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ఆయన సంస్కరణలను అందిపుచ్చుకుని ముందుకెళ్లాను. ఐటీకి ప్రాధాన్యత ఇచ్చాను. ఐటీ తిండిపెడుతుందా? సెల్‌ఫోన్‌లు ఉపయోగమా? అని ఎగతాళి చేశారు. యువత టెక్నాలజీని అందిపుచ్చుకుని పారిశ్రామికవేత్తలుగా రాణించారు. ప్రపంచంలో అమెరికాలో ఎక్కువ తలసరి ఆదాయం పొందుతున్నది మన తెలుగువారే. ఏదేశంలోనైనా ఖరీదైన ప్రాంతానికి పోతే అక్కడ మన తెలుగు మాట్లాడేవారు ఉన్నారంటే అతిశయోక్తి కాదు. 2023-24లో 3 లక్షల 30 వేలమంది భారతీయులు అమెరికాలో చదువుకునేందుకు వెళ్లగా అందులో లక్షా 80 వేలమంది తెలుగువారే. అమెరికాలో 12వ భాష తెలుగు. ముమ్ముందు అన్ని దేశాల్లో తెలుగు ప్రాధాన్యత మరింత పెరుగుతుంది. యువత అవకాశాలు కోసం విదేశాలు వెళ్లారు. అయితే ఏ దేశంలోనైనా మనకు ఆమోదం రావాలంటే అక్కడి ప్రజలకు మనం సేవలు అందించాలి. అదే సమయంలో జన్మభూమిని మర్చిపోకూడదు. కర్మభూమికి కూడా సేవలు చేయాలని కోరుతున్నా. నేడు ఏఐ, డీప్ టెక్నాలజీ యుగం నడుస్తోంది. ప్రతి ఇంటికీ ఒక ఐటీ ఉద్యోగి ఉండాలి. ప్రతి ఇంట్లో ఎంటర్‌ప్రెన్యూర్ రావాలి. నేను సింగపూర్ పర్యటనలో ఒక మాట చెప్పాను. మనం పారిశ్రామికవేత్తగా తయారై డబ్బు సంపాదిస్తే వాటిని మళ్లీ ఉపాధి కల్పనకు ఉపయోగించాలని పిలుపునిచ్చాను. ఆనాడు హైదరాబాద్‌లో ఒక మంచి కన్వెన్షన్ సెంటర్ కట్టాలనుకుని దుబాయ్ ప్రభుత్వాన్ని సంప్రదించాను. ఇక్కడ కన్వెన్షన్ సెంటర్ కడితే ఎమ్మార్ ప్రాపర్టీస్‌లో విల్లాస్ కట్టేందుకు అనుమతి ఇస్తానని హామీ ఇచ్చాను. ఒక్క పైసా ఖర్చు పెట్టకుండా నేను ఇలాంటివి తెచ్చాను. ఐటీ అభివృద్ధి కోసం హైటెక్ సిటీ కట్టాను. ప్రపంచమంతా తిరిగి కంపెనీలను తీసుకొచ్చాను. ఏపీ, తెలంగాణలోనే కాదు ప్రపంచంలో ఎక్కడున్నా తెలుగువారందరూ పరస్పరం సహకరించుకోవాలి. పేదరికంలేని సమాజం మన లక్ష్యం కావాలి. భారత్ బయోటెక్ ఎల్లా కృష్ణ ప్రపంచానికే కరోనా వ్యాక్సిన్ తయారుచేశారు. మన ప్రధాని 90 దేశాలకు కోవిడ్ వ్యాక్సిన్ ఇచ్చారంటే అది హైదరాబాద్ నుంచి తయారుకావడం గర్వకారణం. పీపీపీ విధానంలో సంపద సృష్టించవచ్చు. దక్షిణ భారతదేశంలో సంవత్సరాల తరబడి జనాభా పెరుగుదల రేటు క్షీణించడం ఆందోళన కలిగిస్తోంది. ఏపీ జనాభా గ్రోత్ రేట్ 1.5శాతం. దక్షణ కొరియా .5శాతంగా ఉంది. జపాన్, చైనా, ఐరోపావంటి దేశాల్లో జనాభా తగ్గింది. ఇండియానుంచి మనుషులను పంపమని జర్మనీలాంటి దేశాలు కోరుతున్నారు. నీటి భద్రత, కరువు నివారణ కోసం గోదావరి- బనకచర్ల ప్రాజెక్టు చేపట్టాము. టెక్నాలజీ సాయంతో వ్యవసాయం లాభసాటిగా మార్చడంతోపాటు ఖర్చు తగ్గించే విధానాలపై దృష్టి పెట్టాను. ఏపీలో మౌలిక సదుపాయాల కల్పనపైన దృష్టి పెట్టాను. స్వర్ణాంధ్రప్రదేశ్ నినాదాన్ని ప్రజల్లోకి ఉధృతంగా తీసుకెళ్తున్నాము. భవిష్యత్‌లో డీప్ టెక్నాలజీదే హవా. వాట్సప్ గవర్నెన్స్ తీసుకొస్తున్నాం. ఆఫీస్‌కు రాకుండా 150 సర్వీసులు ఇంటి నుంచే అందించే సౌలభ్యం తీసుకొస్తున్నాం' అని వివరించారు.

## తెలుగు భాషాభివృద్ధికి ఎనలేని సేవలు చేసిన మహానుభావులు

ప్రపంచంలోనే తెలుగువారికి గుర్తింపు తెచ్చిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్. తెలుగుకు విశేషరూపం ఎన్టీఆర్. పొట్టి శ్రీరాములు రాష్ట్రం కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలు అర్పించాడు. తెలుగుభాషకు వన్నె తెచ్చిన గిడుగు రామ్మూర్తి, తెలుగు భాషా వికాసానికి రామోజీరావువంటి వారిని ఈ సందర్భంగా స్మరించుకోవాలి. పీవీ నరసింహారావు, వెంకయ్యనాయుడు, కోకా సుబ్బారావు, జస్టిస్ రమణ, నీలం సంజీవరెడ్డి, బాలయోగివంటి తెలుగువారు ఉన్నత పదవుల్లో రాణించారు. కరణం మల్లీశ్వరి, పుల్లెల గోపీచంద్, కోనేరు హంపి, ద్రోణవల్లి హారిక, వీవీఎస్ లక్ష్మణ్, పీవి సింధు, పెండ్యాల హరికృష్ణ, వెంకటపతి రాజు, నితీష్ కుమార్ రెడ్డి వంటి తెలుగువారు ఎందరో క్రీడాకారులు తమ ప్రతిభ చాటారు. చెన్నైనుంచి హైదరాబాద్‌కు సినీ పరిశ్రమను తీసుకొచ్చేందుకు ఎంతో కృషి చేశాము. నేడు తెలుగు సినిమా ప్రపంచస్థాయికి చేరింది. కూచిపూడి భరతనాట్యం, బతుకమ్మ మన సంస్కృతికి అద్దంపడుతున్నాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## పలువురు ప్రముఖులను సన్మానించిన సీఎం చంద్రబాబు

వివిధరంగాల్లో నిష్ణాతులైన తెలుగువారికి బిజినెస్ అవార్డులను సీఎం చంద్రబాబు అందించారు. ఈ సందర్భంగా వరల్డ్ తెలుగు ఫెడరేషన్ సావనీర్, తెలుగు ఏంజిల్స్ పేరుతో స్టార్టప్ లోగోను చంద్రబాబు లాంచ్ చేశారు.








# విజన్ 2047పై అడుగులు ముందుకే

## దత్తపీఠంలో చంద్రబాబు ప్రకటన



విజయవాడ (చైతన్య రథం): విజయవాడ పటమటలోని దత్త పీఠాన్ని సీఎం చంద్రబాబు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి గణపతి సచ్చిదానందస్వామితో చంద్రబాబు సమావేశమయ్యారు. సీఎంకు స్వాగతం పలికిన గణపతి సచ్చిదానంద స్వామి.. తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం రాష్ట్రంలోని 42 ప్రాంతాల్లో చేపట్టబోయే దత్త క్షేత్రనాథ్ యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "స్వామీజీని దర్శించుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నా. సచ్చిదానంద స్వామీజీ ఆశీస్సులు తీసుకున్నా. సమాజహితం కోసమే సచ్చిదానంద పనిచేస్తున్నారు. నా కష్టాలు తొలగాలని పూజలు చేసి నాకు ప్రసాదం అందించారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యం. ఉమ్మడి రాష్ట్రంలో విజన్-2020 ప్రకటిస్తే చాలా మంది తప్పుబట్టారు. కానీ ఆ విజన్ ఫలితాలు ఇవాళ అందరికీ కనిపిస్తున్నాయి. ఇప్పుడు విజన్-2047 గురించి ఆలోచిస్తున్నాం. సంపద రావాలి.. ప్రజలు సంతోషంగా ఉండాలి. ఈ విషయంలో ముందుకు వెళ్లడమే తప్ప వెనకడుగు వేసేది లేదు. ఆధ్యాత్మిక భావన మనలో ఉండాలి. ఎప్పుడూ యథార్థాన్ని చెప్పే పరిస్థితిలో మనం ఉండాలి. భగవంతుడి ఆశీస్సులు కూడా తోడుగా ఉండాలి. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఎదగాలి. పేదరికం పూర్తిగా పోవాలి. ప్రజలు సంతోషంగా ఉండాలని నేను కోరుకుంటున్నా.



ఆ దిశగా కృషి చేస్తాం. ప్రజలు నాపై నమ్మకం పెట్టుకోవాలి. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర వైపు తీసుకెళ్లే బాధ్యత నేను తీసుకుంటాను" అని చంద్రబాబు అన్నారు. గణపతి సచ్చిదానందస్వామి మాట్లాడుతూ.. "కృష్ణానది ఒడ్డున జరిగిన సభను మర్చిపోలేను. చంద్రబాబు కర్మ యోగి.. ఆయన సంకల్పించిన పనులు నిర్విఘ్నంగా జరుగుతాయి. చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండటమే కాకుండా స్వర్ణాంధ్ర సాకారం కావడం తథ్యం. ఆయనకు కనకదుర్గమ్మ ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నా" అని అన్నారు.












చైతన్యరథం

# బడి వద్దకే హైటెక్ పాఠాల బండి

## మంత్రి లోకేష్ ఆలోచనలకు ఇన్ఫోసిస్ కార్యరూపం

- విద్యార్థులకు అధునాతన సాంకేతికతపై అవగాహనకు 'ఏపీ మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్'
- పైలెట్ ప్రాజెక్ట్‌గా తొలుత మంగళగిరిలో, త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అమలు
- స్కూళ్ల వద్దకే వెళ్లి బోధించేలా వాహనాలకు రూపకల్పన
- నమూనా వాహనాన్ని పరిశీలించిన రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేష్
- రూ.5 కోట్లతో వాహనం ఏర్పాటు చేసిన ఇన్ఫోసిస్
- ఏటా రూ.40 లక్షల నిర్వహణ వ్యయం భరించనున్న సంస్థ





అమరావతి (చైతన్యరథం): ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐవోటీ) వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో అంతర్జాతీయంగా వస్తున్న మార్పులపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ప్రఖ్యాత సాఫ్ట్‌వేర్ సంస్థ ఇన్ఫోసిస్ సహకారంతో ఏపీ-మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్‌ను ప్రభుత్వం మంగళగిరిలో ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తెచ్చింది. రాష్ట్రంలోని విద్యార్థులకు భవిష్యత్ సాంకేతికలను వివరించే లక్ష్యంతో ప్రారంభించనున్న ఈ నమూనా వాహనాన్ని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివాసంలో శుక్రవారం పరిశీలించారు. పైలట్ ప్రాజెక్టుగా ఈ వాహనం మంగళగిరిలోని స్కూళ్లకి వెళ్లి పిల్లల్లో అవగాహన కల్పిస్తుంది. ఆ తరువాత రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లోని స్కూళ్లకు ఇటువంటి వాహనాలను పంపిస్తారు. పరివర్తనాత్మక నైపుణ్య అవకాశాలను విద్యార్థుల వద్దకే తీసుకెళ్లేందుకు ఇన్ఫోసిస్ భాగస్వామ్యం కావడం అభినందనీయమని ఈ సందర్భంగా మంత్రి లోకేష్ పేర్కొన్నారు. డిజిటల్ ఇండియా విజన్, ఈఎస్‌జీ ( ఎన్విరాన్ మెంటల్, సోషల్ అండ్ గవర్నెన్స్) విజన్-2030కిలక్ష్యాలకు అనుగుణంగా మారుమూల ప్రాంతాలకు ఉచిత డిజిటల్, నాణ్యమైన లెర్నింగ్ అవకాశాలను అందించడం మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్ లక్ష్యం. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ - ఇన్ఫోసిస్ సంయుక్త సహకారంతో ఏపీ-మేకర్ ల్యాబ్ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని రాష్ట్రంలో అమలుచేస్తారు. ఎలక్ట్రానిక్స్, రోబోటిక్స్, మైక్రో కంట్రోలర్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ రంగాలపై ల్యాబ్ ఆన్ వీల్స్ ద్వారా విద్యార్థులకు బేసిక్ స్కిల్ అందించడమే ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశం. ఏపీ మేకర్ ల్యాబ్‌లో 90 నిమిషాల వ్యవధిలో ఇంటరాక్టివ్ లెర్నింగ్ సెషన్ ఉంటుంది. తర్వాత విద్యార్థుల ఆసక్తిని బట్టి ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డు ప్లాట్‌ఫారమ్ ద్వారా ఉచితంగా వివిధ కోర్సులు నేర్చుకోవడానికి అవకాశం కల్పించి, వరల్డ్ క్లాస్ టెక్నాలజీ సర్టిఫికేషన్ అందజేస్తారు. మొబైల్ ల్యాబ్‌లో ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లు, వర్క్‌స్టేషన్‌లు, ప్రయోగాల కోసం కిట్‌లతో సహా అత్యాధునిక మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంటాయి.

ఇందుకోసం ఇన్ఫోసిస్ సంస్థ రూ.5 కోట్లతో ల్యాబ్‌తో కూడిన బస్సు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి ఏడాది రూ.40 లక్షల నిర్వహణ వ్యయాన్ని భరించడమేగాక విద్యార్థులకు కోర్సు కంటెంట్‌తో పాటు ట్రైనర్ సపోర్టు అందిస్తుంది. ఇందుకోసం ఇన్ఫోసిస్ సంస్థ ఒక్కో విద్యార్థికి సగటున రూ.1,500 ఖర్చుచేస్తుంది.

ఈ కార్యక్రమం కింద ప్రతి మూడు నెలలకు 4,800 మంది విద్యార్థులను చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతిరోజూ 20మంది విద్యా ర్థులతో కూడిన 4 బ్యాచ్‌లకు అవగాహన కల్పించాల న్నది ప్రధాన లక్ష్యమని ఇన్ఫోసిస్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండి జి. గణేష్‌కుమార్, నర్సరావుపేట ఎంపీ లావు కృష్ణదేవరాయలు, ఇన్ఫోసిస్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.




### మహిళల విద్య కోసం పోరాడిన

## ధీశాలి సావిత్రిబాయి

**- మంత్రి లోకేష్ నివాళులు**

అమరావతి (చైతన్యరథం): సంఘ సంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయురాలు, రచయిత్రి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ నివాళులు అర్పించారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన వ్యక్తి సావిత్రిబాయి అని కొనియాడారు.

మనకున్నది ఒకే ఒక శత్రువు, ఆ శత్రువే అజ్ఞానం. విద్యావంతులమై ఆ శత్రువుని తుదముట్టించడమే మన లక్ష్యం.. అని సావిత్రిబాయి పూలే నినదించారు. మహిళల జీవితాల్లో విప్లవాత్మకమైన చైతన్యం తీసుకువచ్చిన ధీశాలి సావిత్రిబాయి. తాను అనుకున్న లక్ష్య సాధన కోసం చివరి శ్వాస వరకు శ్రమించారు. సామాజిక పోరాట యోధురాలు సావిత్రిబాయి స్ఫూర్తిని కొనసాగించడమే ఆమెకు మనం అర్పించే ఘన నివాళి అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# మహిళల విద్యకు సావిత్రిబాయి పూలే ఎనలేని కృషి

**- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

అమరావతి(చైతన్యరథం): బాల్య వివాహాలు, సతీ సహగమనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన సావిత్రి బాయి పూలే... అట్టడుగు వర్గాలు, మహిళల విద్య కోసం చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత కొనియాడారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయతి సందర్భంగా తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి మంత్రి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రిబాయి పూలే మహిళా, బాలికల విద్య కోసం ఎంతో కృషి చేశార న్నారు. దేశంలోనే మొట్టమొదటి బాలికా పాఠశాలను ఆమె నెలకొల్పారన్నారు. విద్యతోనే మహిళలకు



గౌరవం లభిస్తుందని నమ్మినవ్యక్తి అన్నారు. మహిళల విద్య కోసం సావిత్రిబాయి చేసిన సేవలను గుర్తిస్తూ... ఆమె జయంతి నిజాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించు కుంటున్నామన్నారు. సామాజిక సంస్కర్తగా, రచయితగా స్త్రీల హక్కుల కోసం పోరాడిన ధీశాలి అని కొనియాడారు. చివరి క్షణం వరకూ నమ్మిన సిద్ధాంతాల కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధురాలన్నారు. వితంతు వివాహాలు జరిపిన మహోన్నతురాలు సావిత్రబాయి పూలే అని, భర్త జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడుస్తూ సామాజిక సేవలో కొనసాగారని మంత్రి సవిత తెలిపారు. సావిత్రిబాయి పూలే పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమం లో ఏపీ గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, డైరెక్టర్లు శొంఠి శివరామప్రసాద్, శింగం వెంకన్న,వల్లూరి మధుసూదనరావు, టీడీపీ నాయకులు వేములకొండ శ్రీనివాసరావు, మరకా శ్రీనివాస యాదవ్, పేరేపి ఈశ్వరరావు, కత్తుల మణికంఠ, బడుగు తిరుపతిరావు, పిరియా సోమేశ్వరరావు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఇంటర్ విద్యార్థులకు
# డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం



- విజయవాడలో లాంఛనంగా ప్రారంభించనున్న మంత్రి లోకేష్
- రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమంలో పాల్గొననున్న మంత్రులు, ఎమ్మెల్యేలు.
- ప్రైవేటుకు దీటుగా నాణ్యమైన విద్యకు మంత్రి లోకేష్ చర్యలు
- ఇంటర్ విద్యలో పలు సంస్కరణలు

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో గత అయిదేళ్ల అస్తవ్యస్త పాలనలో దెబ్బతిన్న ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేసేందుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నిర్మాణాత్మక చర్యలకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల హాజరుశాతం, ఫలితాల మెరుగుదలకు పలు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న 1,48,419 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. విజయవాడ పాయకాపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం మధ్యాహ్న భోజన పథకాన్ని మంత్రి లోకేష్ లాంఛనంగా ప్రారంభిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొననున్నారు. 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 398.. సమీపంలోని పాఠశాలలకు అనుసంధానమై ఉన్నాయి. అక్కడ భోజనాలను తయారు చేస్తారు. మిగిలిన 77 కళాశాలలకు కేంద్రీకృత వంటశాలలకు అనుసంధానించారు. ఇంటర్మీడియట్ విద్యార్థుల మధ్యాహ్న భోజనం అమలుకు ఈ ఏడాది రూ.27.39 కోట్లు, వచ్చే విద్యాసంవత్సరంలో రూ.85.84 కోట్లు ఖర్చుచేయనున్నారు. ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలను తీర్చిదిద్దేందుకు మంత్రి లోకేష్‌చేపట్టిన చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయి.



### విద్యాశక్తితో సామర్థ్యం పెంపుదలకు చర్యలు

ఈ ఏడాది రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ఏపీ మోడల్ స్కూళ్లు, కస్తూరిబా గాంధీ విద్యాలయాలు, హైస్కూలు ప్లస్ స్కూళ్లలో విద్యనభ్యసిస్తున్న 2లక్షల మందికి పైగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, స్కూల్ బ్యాగులను పంపిణీ చేసింది. బోధనా విధానాన్ని మెరుగుపర్చేందుకు జిల్లా, రీజనల్ స్థాయిలో అకడమిక్ గైడెన్స్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎజిఎంసి)లను ఏర్పాటుచేశారు. చిత్తూరు జిల్లాలోని 25, గుంటూరు జిల్లాలోని 4 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఐఐటి మద్రాసు సహకారంతో విద్యాశక్తి పైలట్ ప్రాజెక్టును అమలు చేస్తున్నారు. దీనిద్వారా మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఇంగ్లీషు సబ్జెక్టుల విద్యార్థుల సామర్థ్యం పెంపుదలకు కృషిచేస్తున్నారు. ఐఐటి మద్రాసులో శిక్షణ పొందిన నిపుణులైన అధ్యాపకులతో ప్రతిరోజూ సాయంత్రం 4నుంచి 5గంటల వరకు జూమ్ మీటింగ్ ద్వారా విద్యార్థులకు ఆయా సబ్జెక్టుల్లో మెళకువలు నేర్పుతున్నారు. క్రమం తప్పకుండా పేరెంట్ - టీచర్స్ సమావేశాలను నిర్వహిస్తూ విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులను తల్లిదండ్రులకు అందజేస్తున్నారు. రోజువారీగా విద్యార్థుల పనితీరు, హెూం వర్క్, గైర్హాజరు వివరాలను వాట్సాప్ గ్రూపుల ద్వారా సమాచారాన్ని తెలియజేస్తున్నారు. మౌలిక వసతులపై కళాశాలల వారీగా స్టార్ రేటింగ్ ఇచ్చి, మెరుగుదలకు చర్యలు చేపట్టారు.

### వచ్చే విద్యాసంవత్సరం నుంచి పాఠ్యాంశాల్లో మార్పులు

పన్నెండేళ్ల తర్వాత తొలిసారిగా విద్యార్థుల్లో సృజనాత్మకతకు ప్రాధాన్యతనిస్తూ వచ్చే ఏడాది నుంచి పాఠ్యాంశాల్లో మార్పులు చేపట్టేందుకు చర్యలు చేపట్టారు. జాతీయ విద్యావిధానం - 2020కి అనుగుణంగా 2025-26 విద్యా సంవత్సరంలో నూతన పాఠ్య ప్రణాళిక అమలుకు రాష్ట్ర-స్థాయి సబ్జెక్ట్ కమిటీ కసరత్తు చేస్తోంది. సైన్స్ సబ్జెక్టులకు ఎన్‌సిఇఆర్‌టి, పోటీ పరీక్షల సిలబస్‌తో సర్దుబాటు చేస్తూ ఇంటర్ 2వ సంవత్సరం సిలబస్ కూడా తగ్గించేలా నూతన పాఠ్యాంశాలు రూపొందిస్తున్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి అసెస్‌మెంట్ ప్రక్రియను మరింత సామర్థ్య ఆధారితంగా మార్చడానికి వీలుగా ఎంసీక్యూలు, చిన్న ప్రశ్నలపై ఎక్కువ దృష్టి ఉంటుంది. వచ్చే విద్యా సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఎంసెట్, నీట్‌పరీక్షల మెటీరియల్, ప్రాక్టికల్ రికార్డులు, పుస్తకాలు, స్టూడెంట్ కిట్లను అందజేస్తారు. ఒకేషనల్ విద్యార్థులకు డ్యూయల్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్ అమలుకు చర్యలు చేపట్టారు. నేషనల్ కౌన్సిల్ ఫర్ ఒకేషనల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (ఎన్‌సీవీఈటీ) సహకారంతో ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టారు. ఒకేషనల్ విద్యార్థులకు ఉపాధి అవకాశాలను పెంచడానికి బోర్డు సర్టిఫికేషన్‌తో పాటు ఎన్‌ఎస్‌క్యూఎఫ్ సర్టిఫికేషన్ కోసం ప్రమాణాలను రూపొందించారు.

### మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత

రాష్ట్రంలో 353 హైస్కూల్ ప్లస్ స్కూళ్లలో నడుస్తున్న కళాశాలల పనితీరును మెరుగుపర్చేందుకు వచ్చే విద్యాసంవత్సరం నుంచి వాటిని ఇంటర్మీడియట్ విద్య పరిధిలోకి తీసుకురానున్నారు. మన బడి - మన భవిష్యత్తు పథకం కింద రాష్ట్రంలో 447 కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.307.76 కోట్ల అంచనాలతో పనులను ప్రతిపాదించగా, ఇందుకోసం ఇప్పటివరకు రూ.169.69 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నిధులతో ప్రభుత్వ కళాశాలల్లో తాగునీటి వసతి, టాయ్‌లెట్ల నిర్మాణం, ఫ్యాన్లు, ట్యూబ్ లైట్ల ఏర్పాటు, ఫర్నీచర్, ప్రధాన మరమ్మతులు, బ్లాక్ బోర్డులు, కాంపౌండ్ వాల్ నిర్మాణం, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ ఏర్పాటు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపుదలకు వెనుకబడిన విద్యార్థులకు మెంటార్ షిప్ ప్రోగ్రామ్‌ను అమలు చేస్తున్నారు. ఇంటర్మీడియట్ విద్యలో నాణ్యత పెంపుదలకు గత ఆరునెలలుగా మంత్రి లోకేష్ చేపట్టిన నిర్మాణాత్మక చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. వచ్చే విద్యాసంవత్సరం నుంచి పూర్తిస్థాయి సంస్కరణల అమలుతో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసించే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి రానుంది.

## స్కేటింగ్ క్రీడాకారిణి జెస్సీరాజ్..
## మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

- మంత్రి లోకేష్ ఆకాంక్ష
- అన్ని విధాల సహకారం అందిస్తామని భరోసా
- మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన మాత్రపు జెస్సీరాజ్ కుటుంబం



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా ప్రధానమంత్రి రాష్ట్రీయ బాలపురస్కార్-2025 అవార్డు అందుకున్న గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన స్కేటింగ్ క్రీడాకారిణి మాత్రపు జెస్సీ రాజ్ కుటుంబంతో కలిసి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను ఉండవల్లిలోని నివాసంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. స్కేటింగ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరచి బాలపురస్కార్ అవార్డు అందుకున్న జెస్సీరాజ్‌ను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.



## రైతన్నలకు అండగా మంత్రి లోకేష్

- కాపులూరు రైతుల సమస్య పరిష్కరించిన వైనం
- సాగరమాల ప్రాజెక్టులో భాగంగా హైవే నిర్మాణ పనులు
- పంట పూర్తి కాకుండానే పొలాల్లోకి పొక్లెయిన్‌తో రావడం పట్ల రైతుల అభ్యంతరం
- ఎక్స్ ద్వారా మంత్రికి విన్నవించుకున్న రైతులు
- వెంటనే స్పందించిన మంత్రి లోకేష్
- ఆయన ఆదేశాలతో పంట పూర్తయ్యేవరకు సమయమిచ్చిన అధికారులు



అమరావతి (చైతన్యరథం): ఆరుగాలం శ్రమించి పంట పండించే రైతన్నలకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అండగా నిలిచారు. తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం కాపులూరు గ్రామ రైతులు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించారు. సాగరమాల ప్రాజెక్టులో భాగంగా కాపులూరులో హైవే నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ప్రాజెక్టు కింద పలువురు రైతుల భూములను అధికారులు సేకరించారు. అయితే తమ పొలాల్లో వరి పంట వేశామని, మరో 20 రోజుల్లో కోతకు వస్తుందని, పంట చేతికి అందేవరకు సమయమివ్వాలని అధికారులకు రైతులు విజ్ఞప్తి చేశారు. పొక్లెయిన్‌తో తమ పొలాల్లోని పంటను ధ్వంసం చేసేందుకు యత్నించడం పట్ల ఆవేదన వ్యక్తం వ్యక్తం చేస్తూ, సమస్యను ఎక్స్ ద్వారా మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. రైతుల సమస్యపై మంత్రి లోకేష్ వెంటనే స్పందించారు. పంటను ధ్వంసం చేయడం ఆమోదయోగ్యం కాదని, పంట పూర్తయ్యే వరకు రైతులకు సమయమివ్వాలని అధికారులను మంత్రి ఆదేశించారు. దీంతో ఫిబ్రవరి 5వ తేదీ వరకు అధికారులు సమయమిచ్చారు. సమస్యను తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే స్పందించి అండగా నిలిచిన మంత్రి నారా లోకేష్‌కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

# బుడమేరు ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం

- రాష్ట్ర మంత్రులు నారాయణ, నిమ్మల రామానాయుడు ఉద్ఘాటన
- వరదలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు
- గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో నగర ప్రజలు నష్టపోయారు
- గత ప్రభుత్వం బుడమేరుకు రూపాయి కూడా ఖర్చు చేయలేదు
- వరద నియంత్రణకు మూడు శాఖలతో కలిసి కార్యాచరణ
- అధికారులతో మంత్రుల సమీక్ష



విజయవాడ (చైతన్యరథం): బుడమేరు ముంపు సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి పీ నారాయణ వెల్లడించారు. బుడమేరు వరద నియంత్రణపై విజయవాడ ఇరిగేషన్ క్యాంప్ ఆఫీస్‌లో మంత్రులు నిమ్మల, నారాయణ శుక్రవారం ఉన్నతాధికారులతో సమీక్ష జరిపారు. ఈ సమీక్షా సమావేశానికి ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్, మున్సిపల్ వ్యవహారాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కన్నబాబు, సీఆర్డీఏ కమిషనర్ కాటమనేని భాస్కర్, విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర, ఇరిగేషన్ ఈఎన్సీ వెంకటేశ్వరావులతోపాటు ఇరిగేషన్, మున్సిపల్ టౌన్ ప్లానింగ్, రెవిన్యూ, సర్వే అధికారులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు సమగ్ర నివేదిక అందించేందుకు ఆయా శాఖల అధికారులతో మంత్రులు సవివరంగా సమీక్షించారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు పునరావృతం కాకుండా ఇరిగేషన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, రెవెన్యూ శాఖలు ఇప్పటికే నాలుగుసార్లు బుడమేరు వరదలపై ముఖ్యమంత్రి సూచనలకు అనుగుణంగా సమీక్షలు జరిపాయి. అదేవిధంగా వరదల సమయంలో బుడమేరు నుంచి వెళ్లే ప్రవాహ వేగాన్ని పెంచడంతోపాటు 40,000 క్యూసెక్కుల నీరు వచ్చినా తట్టుకునే విధంగా భవిష్యత్ ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు.

## యాక్షన్ ప్లాన్ రూపొందిస్తాం: మంత్రి నిమ్మల

సమీక్ష అనంతరం జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ గత ఏడాది బుడమేరు వరద సృష్టించిన అపార నష్టాన్ని అందరం చూశామని, బుడమేరులో ఒక్కరోజే 50,000 క్యూసెక్కుల వరద నీరు రావడంతో పాటు, మూడు చోట్ల గండ్లు పడ్డాయన్నారు. ముఖ్యమంత్రి అపార అనుభవంతో వరదల నుంచి ప్రజలను గట్టెకించగలిగామన్నారు. భవిష్యత్‌లో బుడమేరు వరదల నుంచి ప్రజలను కాపాడేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన ఆదేశాల మేరకు దీనిపై సమగ్ర నివేదిక అందించేలా ఇరిగేషన్, మున్సిపల్, రెవిన్యూ శాఖల అధికారులతో సమీక్ష చేశామన్నారు. బుడమేరు డైవర్షన్ కెనాల్ సామర్థ్యం ప్రస్తుతం ఉన్న 17,500 క్యూసెక్కుల నుంచి 37,500 క్యూసెక్కులకు పెంచేందుకు పెండింగ్ పనులు పూర్తి చేసేలా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేసి ముఖ్యమంత్రికి అందిస్తామన్నారు. వెలగలేరు రెగ్యులేటర్ నుండి కొల్లేరు వరకు ఓల్డ్ ఛానెల్ సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచనలు చేశామన్నారు. 2014-19 కాలంలోనే బుడమేరు డైవర్షన్ ఛానెల్ సామర్థ్యాన్ని 35 వేల క్యూసెక్కులకు పెంచేలా రూ.464 కోట్లతో టెండర్లు పిలిచి, పనులు అప్పగించి 80 శాతం పనులు కూడా పూర్తి చేశామన్నారు. అయితే గత ప్రభుత్వం బుడమేరు విస్తరణకు నిధులు ఉన్నా మిగిలిన 20 శాతం పనులకు సంబంధించి తట్ట మట్టి గానీ, బస్తా సిమెంట్ పని గానీ చేయలేదన్నారు. ఈ పనులను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన పాపం ఫలితమే బుడమేరు ముంపునకు కారణమన్నారు. అందుకు విజయవాడ నగర ప్రజలు మూల్యం చెల్లించాల్సి వచ్చిందన్నారు. 2014-19 కాలంలో చేపట్టిన ఎనికేపాడు యూటీ నుండి కొల్లేరు వరకు వెళ్ళే ఛానల్ విస్తరణ పనులను గత ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. బుడమేరు ఛానెల్‌కు సమాంతరంగా ఓల్డ్ ఛానెల్‌ను కూడా 10 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. కొల్లేరు నుంచి ఎటువంటి అడ్డంకులు లేకుండా నీరు సముద్రానికి వెళ్లేలా ఉప్పుటేరును అభివృద్ధి చేస్తామన్నారు. ఇదే అంశం మీద ఈ నెల 18న మరోసారి సమీక్ష చేస్తామన్నారు.

## గత ప్రభుత్వ తప్పిదాలే కారణం: మంత్రి నారాయణ

మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి నారాయణ మాట్లాడుతూ బుడమేరు వరదల వల్ల విజయవాడ నగరంలోని 34 వార్డుల్లో ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. ముఖ్యంగా 5 లక్షల మంది రోజుల తరబడి నీళ్ళలోనే ఉండటం బాధాకరమన్నారు. ఆ సమయంలో వారికి కనీసం రోజు వారీ అవసరాలకు కూడా నీరు అందని పరిస్థితి ఉందన్నారు. అయినా ముఖ్యమంత్రి చంద్రబాబు అందించిన స్ఫూర్తితో ప్రజలకు రోజుకు 20 నుంచి 30 లక్షల తాగునీటి బాటిళ్ళు పంపిణీ చేశామన్నారు. వాటర్ బాటిళ్ళ పంపిణీని కూడా కొద్దిమంది రాజకీయం చేసారన్నారు. అయితే తాము ప్రజలకు ఏది అవసరమో అదే అందించామన్నారు. గత ప్రభుత్వం బుడమేరు టెండర్లు రద్దు చేయకుండా ఉంటే విజయవాడకు ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. బుడమేరు వరదలకు గత ప్రభుత్వం తప్పిదాలే కారణమన్నారు. భవిష్యత్తులో విజయవాడ నగరానికి వరద సమస్య లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో సమీక్షించామన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా వరద నియంత్రణ చర్యలు చేపట్టడంపై చర్చించామన్నారు. బుడమేరు, కృష్ణానదికి ఒకేసారి వరద వస్తే ఏం చేయాలన్నదానిపై కూడా ప్రధానంగా చర్చించామన్నారు. దీనిపై డిజాస్టర్ మేనేజ్మెంట్ అధికారులతో కూడా చర్చించాల్సి ఉందన్నారు. ఈ నెల జనవరి 18న ఇరిగేషన్, మున్సిపల్, రెవిన్యూ శాఖల అధికారులతో మరోసారి సమావేశమవుతామన్నారు. ఒక పక్క రాష్ట్ర ఖజానా కూడా ఖాళీ అయిన పరిస్థితి ఉందని, అయితే గత ప్రభుత్వం సరైన ఫైనాన్స్ ప్లానింగ్ చేయకపోవడం వల్ల ఇబ్బందులు వస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అపార అనుభవం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇప్పుడిప్పుడే గాడిన పడుతోందన్నారు. బుడమేరు వరద నియంత్రణకు సంబంధించి కేంద్రానికి నివేదించి కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా కోరతామన్నారు.

# నగదు రహిత చికిత్సల్లో హైబ్రిడ్ విధానం

- ఏప్రిల్ 1 నుంచి ఆరోగ్యబీమాతో వైద్యసేవలు
- రాష్ట్రంలో 1.43 కోట్ల కుటుంబాలకు ప్రయోజనం
- రూ.2500 వరకు ప్రీమియం ప్రభుత్వమే చెల్లింపు
- బీమా, ఆయుష్మాన్, ఎన్టీఆర్ వైద్యసేవల కలయిక
- ఇక నుంచి బిల్లులు, పేదలకు వైద్యసేవలు ఆగవు
- గత ప్రభుత్వంలో ఆసుపత్రుల్లో అనేక అక్రమాలు
- వారు పెట్టిన రూ.1350 కోట్ల బకాయిలు చెల్లించాం
- ఆసుపత్రుల్లో ఇక జవాబుదారీతనం పెంచుతాం
- వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్




అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ ఎక్కడికీ పోలేదని..ఎన్టీఆర్ వైద్యసేవ పేరుతో మరింత మెరుగైన వైద్యసేవలు అందించేలా రూపాంతరం చెందినట్లు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. అమరావతిలో శుక్రవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏప్రిల్ 1 నుంచి నగదు రహిత చికిత్సల్లో హైబ్రిడ్ విధానం అమలవుతుందని వెల్లడించారు. దీనివల్ల 1.43 కోట్ల కుటుంబాల్లోని 4.30కోట్లమంది పేదలకు ఉచితంగా రూ.25 లక్షల వరకు వైద్యసాయం అందుతుందని చెప్పారు. హైబ్రిడ్ విధానంలో బీమా, కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్, రాష్ట్రంలోని ఎన్టీఆర్ వైద్యసేవ అనుసంధానమవుతాయని తెలిపారు. ఫలితంగా పేదలకు నాణ్యమైన వేద్యసేవలు అందుతాయని అభయం ఇచ్చారు. హైబ్రిడ్ మోడల్ వల్ల రూ.2.5లక్షల లోపల ఉచిత వైద్యసేవలు ఉండవని,పేదలకు అందించే వైద్య సేవలను ట్రస్ట్ మోడల్ నుంచి ఇన్సూరెన్స్ మోడల్‌లోకి మారుస్తున్నట్లు జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని చెప్పారు. రూ.2.5లక్షల లోపు క్లెయిమ్స్ కోసం బీమా పద్ధతిలోకి మారాలని నిర్ణయించినట్లు చెప్పారు. రాష్ట్రంలోని 61 లక్షల కుంటుంబాలకు ఆయుష్మాన్ భారత్ ద్వారా రూ.5 లక్షల వరకు వైద్యసేవలు అందుతాయి కాబట్టి దానిని అనుసంధానం చేసుకుంటూ రూ.2.5 లక్షల నుంచి రూ.25 లక్షల వైద్య సేవల ఖర్చును ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ భరించేలా నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. దీనికోసం బీమా కంపెనీలు, ఆస్పత్రులతో మాట్లాడినట్లు వివరించారు.

## ఉత్తమ వైద్య విధానాల పరిశీలన తర్వాతే నిర్ణయం

దేశంలో దాదాపు 10 రాష్ట్రాల్లోని ఉత్తమ వైద్య విధానాలను పరిశీలించిన తర్వాతే హైబ్రిడ్ మోడ్‌లో వైద్యసేవలు అందించాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. హైబ్రిడ్ మోడ్ వల్ల వైద్యసేవలు ఎక్కువమంది ఉపయోగించుకుంటున్నారని, ఎక్కువ క్లెయిమ్స్ ఉంటున్నాయని డబ్ల్యూహెచ్‌వో కూడా ఆరు రాష్ట్రాల్లో నిర్వహించిన సర్వే ద్వారా వెల్లడించిందని వివరించారు. ఈ నేపథ్యంలో ఏపీలో కూడా హైబ్రిడ్ మోడ్ తీసుకొచ్చినట్లు తెలిపారు. వైద్యసేవల్లో 90 శాతం క్లెయిమ్స్ రూ.2.5 లక్షల లోపే ఉంటున్నాయని చెప్పి న మంత్రి...రూ.2.5 లక్షల వరకు బీమా సంస్థలు, ఆపై రూ.25 లక్షల వరకు ట్రస్ట్ భరించేలా నిర్ణయించామన్నారు. ఆరోగ్య బీమా పథకం వీలైనంత ఎక్కువ మందికి ప్రయోజనం చేకూరేలా రూపొందిస్తున్నట్లు వివరించారు. 1.43 కోట్ల కుటుంబాలకు ముందుగానే ప్రీమియం చెల్లించి కూటమి ప్రభుత్వం పేదలకు ఆరోగ్య భద్రత కల్పిస్తున్న ట్లు తెలిపారు. ఇప్పటివరకు వైద్యసేవలు అందించిన తర్వాత ఆసుపత్రులకు బిల్లులు చెల్లించే వాళ్లని, ముందుగానే బీమా ప్రీమియం చెల్లించడం వల్ల నెట్‌వర్క్ ఆసుపత్రులకు బిల్లులు పెండింగ్‌లో ఉంటాయన్న భయం కూడా ఉండదన్నారు. ప్రస్తుతం ప్రీ-ఆథరైజేష న్ కోసం 24 గంటలు పడుతోందని, దీనిని 6 గంటలకు కుదించేలా బీమా కంపెనీలతో మాట్లాడినట్లు వెల్లడించారు. ఇన్సూరెన్స్ కంపెనీల ప్యానెల్ డాక్టర్లు కూడా ఉంటారు కాబట్టి క్లెయిమ్‌లకు త్వరగా అప్రూవల్ ఇవ్వడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఒకవేళ ఏదైనా క్లెయిమ్‌ను తిరస్కరిస్తే అప్పీల్‌కు వెళ్లడానికి కూడా అవకాశం ఉందని భరోసా ఇచ్చారు. చెల్లించిన ప్రీమియం మొత్తం కన్నా క్లెయిమ్ మొత్తం తక్కువగా ఉంటే మిగిలిన డబ్బును రాష్ట్ర ప్రభుత్వానికి తిరిగి ఇచ్చేలా నిబంధనలు పెడుతున్నట్లు వెల్లడించారు.

## ఆసుపత్రుల్లో జవాబుదారీతనం పెంచుతాం

గత ప్రభుత్వ హయాంలో ఆసుపత్రుల్లో అనేక రకాల మోసాలు జరిగాయన్న మంత్రి ఈసారి ఆ అవకాశం ఇవ్వకుండా కృత్రిమ మేథ సాయంతో ఆసుపత్రుల్లో జవాబుదారీ తనం పెంచుతామని తెలిపారు. గత ప్రభుత్వంలో అక్రమాలు చేసిన ఆసుపత్రులకు ఐదేళ్లలో రూ.16 కోట్ల పెనాల్టీలు వేసి కనీసం ఒక శాతం రికవరీ కూడా చేయలేదన్నా రు. ప్రస్తుతం రూ.22.70 కోట్ల జరిమానాలు విధించి నోటీసులు జారీ చేశామని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో వైద్యసేవల కోసం ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.18, 500 కోట్లు, ఎన్టీఆర్ వైద్యసేవకు రూ.4 వేల కోట్లు కేటాయించినట్లు చెప్పారు. తమకు చిత్తశుద్ధి లేకపోతే ఈ కేటాయింపులు ఎలా జరుగుతాయని ప్రశ్నించారు. గత ప్రభుత్వం మాటలు కోటలు దాటాయి కానీ, చేతలు గడప కూడా దాటలేదని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం హయాంలో ఆరోగ్య శ్రీ కోసం ఐదేళ్లలో ఖర్చు చేసిన మొత్తం రూ.9942 కోట్లు మాత్రమేనని కాగా సగటున సంవత్సరానికి రూ.1,988 కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు. పైగా ఆరోగ్య శ్రీ కింద రూ.2,225 కోట్ల బకాయిలను వారసత్వంగా వదిలివెళ్లారని...ఆ బకాయిల్లో కూటమి ప్రభుత్వం రూ.1350 కోట్లు చెల్లించినట్లు తెలి పారు. గత ప్రభుత్వ హయాంలో 38 లక్షల కుటుంబాలు ఆరోగ్య శ్రీ కింద లబ్ధిపొందా యని, సగటున ఏడాదికి 7.60 కుటుంబాలు లబ్ధిపొందాయన్న మంత్రి కూటమి హయాంలో జూన్ 6 నుంచి డిసెంబర్ 31 వరకు కేవలం ఆరునెలల్లోనే ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా 7.61 లక్షల కుటుంబాలు లబ్ధిపొందినట్లు చెప్పారు. హైబ్రిడ్ విధానంలోనూ 3,257 రకాల వైద్యచికిత్సలు పేదలకు అందుతాయని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మాణం మొదలైన బోధనాసుపత్రులు అసంపూర్తిగా ఉండటం వల్లే తరగ తుల నిర్వహణ ఇబ్బందికరంగా మారిందని మంత్రి చెప్పారు. చైనాలో కొత్త రకం వైరస్ విజృంభిస్తోందన్న వార్తలపై స్పందిస్తూ అలాంటిది ఏమైనా దేశంలోకి అడుగుపెడితే కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ హెచ్చరికలు జారీ చేస్తుందని చెప్పారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.టి.కృష్ణబాబు, ఎన్టీఆర్ వైద్యసేవ సీఈవో మంజుల పాల్గొన్నారు.

చైతన్యరథం

వెరిఫికేషన్ పూర్తయిన

# టీడీఆర్ బాండ్లను వెంటనే జారీ చేయండి

- అధికారులకు మంత్రి నారాయణ కీలక ఆదేశాలు
- గత ప్రభుత్వంలో అవకతవకలు జరిగిన బాండ్లు మినహా మిగతావాటిని క్లియర్ చేయాలి
- ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలి
- మున్సిపల్ కమిషనర్లు, యూడీఏల అధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్



అమరావతి (చైతన్యరథం): పెండింగ్‌లో ఉన్న టీడీఆర్ బాండ్లను తక్షణమే విడుదల చేయాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల కమిషనర్లు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల అధికారులతో మంత్రి నారాయణ శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మున్సిపల్ శాఖ డైరెక్టర్ కార్యాలయం నుంచి జరిగిన ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ప్రిన్సిపల్ సెక్రటరీ కన్నబాబు, డైరెక్టర్ హరినారాయణన్, పట్టణ ప్రణాళిక విభాగం డైరెక్టర్ విద్యుల్లత హాజరయ్యారు. ఆయా మున్సిపాల్టీలు, యూడీఏల వారీగా పెండింగ్‌లో ఉన్న టీడీఆర్ బాండ్ల గురించి అధికారులతో మంత్రి నారాయణ చర్చించారు.

గత ప్రభుత్వంలో టీడీఆర్ బాండ్ల జారీలో పలు మున్సిపాల్టీల్లో పెద్ద ఎత్తున అవకతకవలు జరిగినట్లు గుర్తించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ కుంభకోణంపై కమిటీలు వేసి దర్యాప్తు చేసింది. అయితే గతంలో జరిగిన అక్రమాల దృష్ట్యా కొన్ని రోజుల పాటు టీడీఆర్ బాండ్ల జారీని ప్రభుత్వం నిలిపివేసింది. ఆ తర్వాత ఆన్ లైన్‌లో బాండ్ల జారీని ప్రారంభించినప్పటికీ కొన్నిచోట్ల ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతూ వస్తుంది. ఈ విషయం మంత్రి నారాయణ దృష్టికి రావడంతో కీలక ఆదేశాలు జారీచేసారు. గత ప్రభుత్వ హయాంలో జారీ చేయాల్సిన టీడీఆర్ బాండ్లు 437 పెండింగ్‌లో ఉన్నాయి. ఈ బాండ్లను వెంటనే ఆన్ లైన్‌లో లబ్ధిదారులకు జారీ చేయాలని మంత్రి ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో అక్రమాలు జరిగిన బాండ్లను మినహాయించి, మిగతావాటిని క్లియర్ చేయాలని సూచించారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకూ టీడీఆర్ బాండ్ల కోసం 654 దరఖాస్తులు వచ్చాయి. వీటిపై ప్రస్తుతం ఆయా మున్సిపాల్టీలు పరిశీలన చేస్తున్నాయి. వాటిని కూడా రెండు మూడు రోజుల్లోగా జారీ చేయాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు. టీడీఆర్ బాండ్ల కోసం ప్రజలెవరూ ఇబ్బంది పడకుండా వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్..

# మారనున్న రూపురేఖలు

- పలు అభివృద్ధి పనులకు శ్రీకారం
- అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, వాటర్, గ్యాస్ పైప్ లైన్ల ఏర్పాటుకు ప్రణాళికలు
- మార్చిలోగా డెవలప్మెంట్ ప్లాన్ పూర్తి చేయాలని మంత్రి లోకేష్ ఆదేశం
- పనుల్లో వేగంతో పాటు నాణ్యతా ముఖ్యమని స్పష్టీకరణ



ఉండవల్లి (చైతన్యరథం): మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ నూతన రూపురేఖలు సంతరించుకోనుంది. కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి పనులు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, వాటర్ పైప్ లైన్, గ్యాస్ పైప్ లైన్ పనులపై అధికారులకు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దిశా నిర్దేశం చేశారు. ఉండవల్లిలోని ఆయన నివాసంలో శుక్రవారం మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్‌ను రాష్ట్రంలో ఉత్తమ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దాలని అధికారులకు మంత్రి లోకేష్ సూచించారు. వచ్చే మార్చి నాటికి అభివృద్ధి పనులపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో కార్పొరేషన్ అభివృద్ధికి ఇచ్చిన హామీ నెరవేర్చే దిశగా అడుగులేస్తున్నట్లు తెలిపారు. కార్పొరేషన్‌లో పార్కులు, శానిటేషన్‌పైనా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇప్పటికే శానిటేషన్ విషయంలో బాగా పనిచేశారని కొనియాడుతూ, ఇదే స్ఫూర్తితో స్వచ్ఛ మంగళగిరిలో భాగంగా పలు పనులు చేపట్టాలని తెలిపారు. అభివృద్ధి పనులు నిర్వహణలో వేగంతో పాటు నాణ్యత కూడా ముఖ్యమన్నారు. నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తేలేదని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ షేక్ అలీమ్ బాషా, అడిషనల్ కమిషనర్ శకుంతల, డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, టౌన్ ప్లానింగ్ డిప్యూటీ కమిషనర్ అశోక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్‌కు రూ.3 లక్షల విరాళం

హైదరాబాద్ (చైతన్య రథం): అమరావతి, అన్నక్యాంటీన్, సీఎంఆర్ఎఫ్‌కు హైదరాబాద్‌కు చెందిన కొడాలి అజయ్ ఘోష్ విరాళం ఇచ్చారు. హైదరాబాద్‌లో ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలకు వచ్చిన సీఎం చంద్రబాబును టీడీపీ సీనియర్ నాయకులు ఎల్‌వీఎస్‌ఆర్కే ప్రసాద్‌తో కలిసి అమరావతి నిర్మాణానికి రూ.లక్ష, అన్నక్యాంటీన్ నిర్వహణకు రూ.లక్ష, సీఎం సహాయ నిధికి రూ.లక్ష చొప్పున విరాళం అందించారు. ఈమేరకు విరాళం చెక్కులను అజయ్ ఘోష్ సీఎంకు అందించారు. అజయ్ ఘోష్‌ను సీఎం చంద్రబాబు అభినందించారు.

తెలుగులోనూ

## ప్రభుత్వ ఉత్తర్వులు

- రాష్ట్ర ప్రభుత్వ కీలక నిర్ణయం

అమరావతి (చైతన్యరథం): ఇకపై ప్రభుత్వ ఉత్తర్వులను తెలుగులోనూ జారీ చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆంగ్లం, తెలుగు.. రెండు భాషల్లోనూ ఉత్తర్వులు ఇవ్వాలని ఈ మేరకు వివిధ శాఖలకు ఆదేశాలు జారీ చేసింది. మొదట ఆంగ్లంలో ఉత్తర్వులు ఇచ్చి అప్‌లోడ్ చేయాలని.. రెండు రోజుల్లోగా తెలుగులోనూ అవే ఉత్తర్వుల జారీకి చర్యలు తీసుకోవాలని వివిధ శాఖలకు సాధారణ పరిపాలన శాఖ సూచించింది. ఉత్తర్వుల అనువాదానికి డైరెక్టర్ ఆఫ్ ట్రాన్స్‌లేషన్ సేవలు వినియోగించుకోవాలని తెలిపింది. ఈ మేరకు జీఏడీ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. పాలనా వ్యవహారాలు, ప్రభుత్వ ఉత్తర్వులు తెలుగులోనే జారీ చేసేందుకు గట్టి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఇటీవల విజయవాడలో నిర్వహించిన ప్రపంచ తెలుగు రచయితల మహాసభ తీర్మానించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల కవులు, రచయితలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గృహ లబ్ధిదారుల ఎంపికలో వెసులబాటుకల్పించండి

- ఆ మూడు నిబంధనలు తొలగించండి
- మంజూరు చేసే యూనిట్ కాస్ట్‌ను పెంచండి
- కేంద్రమంత్రికి మంత్రి కొలుసు పార్థసారథి విజ్ఞప్తి



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలోని నిరుపేదలకు వచ్చే ఐదేళ్లలో శాశ్వత గృహ వసతి కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు కృషిచేస్తున్నారని, ఆ లక్ష్య సాధ నకు అనుగుణంగా లబ్ధిదారుల ఎంపికలో కొన్ని మినహాయింపులు ఇవ్వాలని గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి కేంద్రాన్ని కోరా రు. కేంద్ర గ్రామీణాభివృద్ధి పథకాలను మరింత మెరుగ్గా అమలు పర్చేందుకు అవసరమై న సూచనలు, సలహాలను అన్ని రాష్ట్రాలకు చెందిన సంబంధిత మంత్రులు, ఉన్నతాధికా రుల నుంచి పొందేందుకు కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ఢిల్లీ నుంచి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర సచివాలయం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పార్థసారథి పాల్గొన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ 2.0 పథకం లబ్ధిదారులను గుర్తించే విషయంలో కేంద్రం 10 పారామీటర్లను తెలియజేస్తూ వాటి పరిధిలోకి వచ్చిన వారిని ఆటోమేటిగ్‌గా అనర్హులుగా ప్రకటించడం జరిగిందన్నారు. అయితే వాటిలో మూడు పారామీటర్లు ప్రస్తుత సామాజిక పరిస్థితులకు విరుద్ధంగా ఉన్నాయని, వాటి నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. మూడు నాలు గు చక్రాల వాహనాలు కలిగి ఉన్నవారు, మూడు నాలుగు చక్రాల వ్యవసాయ యంత్ర పరికరాలు కలిగి ఉన్నవారు, రూ.50 వేలు అంతకు పైబడిన క్రెడిట్ లిమిట్ కలిగిన కిసాన్ క్రెడిట్ కార్డులు ఉన్న వారిని గృహ లబ్ధిదారులుగా ఎంపిక చేసేందుకు అనర్హు లుగా ప్రకటించడం జరిగిందన్నారు. అయితే ఎంతోమంది నిరుపేదలకు పలు ఆర్థిక సంస్థలు అందజేసే రుణ సహాయంతో ఆటోలు, టాక్సీలను పొంది వాటినే జీవనాధా రంగా కొనసాగిస్తున్నారని వివరించారు. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలను అందజేయడం జరు గుతుందని, నేటి రోజుల్లో ప్రతి కూలీ ఎంతో కష్టపడి రోజుకు రూ.600 నుంచి రూ. 1,000 వరకూ కూలి సొమ్మును సంపాదించుకుంటున్న నేపథ్యంలో రూ.50 వేల క్రెడిట్ లిమిట్ కారణంగా అనర్హులుగా ప్రకటించడం సరికాదని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ మూడు పాయింట్లపై మినహాయింపు కోరారు.

### యూనిట్ కాస్ట్‌ను పెంచండి

ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ 2.0 పథకం కింద 2014లో ప్రకటించి న యూనిట్ కాస్ట్ రూ.1.20 లక్షలనే ఇప్పటికీ కొనసాగించడం జరుగుతుందని, ప్రస్తుత పరిస్థితుల్లో ఈ నిర్ణీత యూనిట్ కాస్ట్‌తో గృహ నిర్మాణాలు ఎంతో కష్టమని, ప్రస్తుత ధరలకు అనుగుణంగా ఈ యూనిట్ కాస్ట్‌ను పెంచాలని కోరారు. రాష్ట్రంలో దాదాపు 25 లక్షల మందికి లబ్ధి చేకూర్చే విధంగా 11 వేల లే అవుట్లను నిర్మించడం జరుగుతుందని, ఆ లే అవుట్లలో రోడ్లు, తాగునీరు తదితర మౌలికవసతుల కల్పనకు అదనంగా నిధులను కేంద్రం మంజూరు చేయాలని కోరారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ 2.0 పథకం కింద 2024-25 నుంచి 2028-29 మధ్యకాలంలో దాదాపు 2 కోట్లకు పైబడి గృహాలను రాష్ట్రంలో నిర్మించేందుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిందని, అందుకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించే కార్యక్రమాన్ని రాష్ట్రంలో ఇప్పటికే ప్రారంభించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామం నుంచి అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు ఇంజనీరింగ్ సహాయకులుగా ఇప్పటికే 14,298 మంది సర్వేయర్లను మ్యాపింగ్ చేయడం జరిగిందని, 13,101 మంది సర్వే యర్ల ఈకేవైసీ సర్వేను కూడా పూర్తిచేయడం జరిగిందని తెలిపారు. ప్రధానమం త్రి ఆవాస్ యోజన గ్రామీణ్ 1.0 పథకం కింద 2.46 లక్షల గృహాలు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ పథకం కింద 21 లక్షల గృహాలను రాష్ట్రానికి మంజూరు చేయడం జరిగిందని, వాటిలో చాలావరకూ పూర్తి చేయడం జరిగిందని వివరించా రు. గృహ నిర్మాణ కార్యాలయం నుంచి జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ బత్తుల తాతబాబు, గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ పి.రాజబాబు, సీఈ పద్మనాభయ్య, ఎస్ఈ జయరామాచారి పాల్గొన్నారు.

# 8న ప్రధాని విశాఖ పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఆదేశం
- ఆయా జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్ష



అమరావతి(చైతన్యరథం): ప్రధాని నరేంద్రమోదీ ఈనెల 8వ తేదీన విశాఖపట్నం పర్యటన విజయవంతానికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పేర్కొన్నారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై శు క్రవారం రాష్ట్ర సచివాలయం నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత శాఖల అధికా రులతో సమీక్షించారు. ప్రధాని పర్యటనను విజయవంతం చేసేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఏర్పాట్లకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై ఇప్పటికే సాధారణ పరిపాలన శాఖ ద్వారా ఉత్తర్వులు జారీ చేశామని వివరించారు. అందుకనుగుణంగా ఆయా శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లలో ఏ చిన్న పొరపాటుకు ఆస్కారం లేని రీతిలో కట్టుదిట్టమైన పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని విశాఖపట్నం జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ సహా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రధాని పర్యటనకు సంబంధించి ఇంకా మినిట్ టు మినిట్ కార్యక్రమం ఖరారు కావాల్సి ఉందని ఈ లోగా వివిధ శాఖల పరంగా చేయాల్సిన ఏర్పాట్లను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని స్పష్టం చేశారు. ఈనెల 8న సాయంత్రం ప్రధాన మంత్రి విశాఖపట్నం చేరుకుని సంపత్ వినాయక గుడి నుంచి ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసే సభావేదిక వరకూ రోడ్డు షో నిర్వహించనున్నారని పేర్కొన్నారు. పెద్ద ఎత్తున ప్రజలు, ప్రజా ప్రతినిధులు రానున్నందున వారి వాహనాల పార్కింగ్‌కు అవసర మైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

సాయంత్రం వేళలో ప్రధాని పర్యటన ఉండను న్న నేపథ్యంలో రోడ్డు షో, సభా వేదిక, వివిధ పార్కింగ్ స్థలాల్లో తగిన విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని విద్యుత్, మున్సిపల్ శాఖల అధికారులను ఆదేశించారు. అదే విధంగా సభా వేదిక, పార్కింగ్ ప్రాంతాల్లో తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, ఇతర సౌకర్యాలను కల్పించాలని సూచించారు. ప్రధాని పర్యటనకు విశాఖపట్నం సహా పరిసర అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం తదితర జిల్లాల నుంచి ప్రజలను బస్సులు, ఇతర వాహనాల్లో తరలించనున్నందున వారిని సురక్షితంగా తీసుకువచ్చి తిరిగి వారి గమ్య స్థానాలకు చేర్చేందుకు వీలుగా తగిన ఏర్పాట్లు చేయాలని ఆయా జిల్లాల కలెక్టర్లను ఆదే శించారు. సమావేశానికి వచ్చే వారికి తాగునీరు, అల్పాహారం, భోజన వసతి వంటి ఏర్పాట్లలో ఎటువంటి విమర్శలకు తావివ్వకుండా తగిన ఏర్పాట్లు చేయాలని విశాఖ జిల్లా కలెక్టర్ సహా పరిసర జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. వాహనాల ట్రాఫిక్, పార్కింగ్ వంటి అంశాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ శాఖ తగు చర్యలు తీసుకోవాలని డీజీపీ, విశాఖ పోలీస్ కమిషనర్లను ఆదేశించారు. అంతకు ముందు ఈ సమా వేశంలో జీఏడీ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్‌కుమార్ ప్రధానమంత్రి పర్యటనకు సంబం ధించి విశాఖపట్నం జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్ సహా వివిధ శాఖల అధికారులు తీసుకో వాల్సిన చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివిరించారు.సాధారణ పరిపాలన శాఖ ద్వారా ఇందుకు సంబంధించి ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.

విశాఖపట్నం జిల్లా కలెక్టర్ హరేందిరప్రసాద్ వర్చువల్‌గా పాల్గొని మాట్లాడుతూ ప్రధాని పర్యటనకు విశాఖనగరంలో లక్షా 20 వేల మందిని, విశాఖ గ్రామీణ ప్రాంత మండలాల నుంచి 10 వేల మందిని, అనకాపల్లి జిల్లా నుంచి 40 వేల మందిని తీసుకువచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్టు వివరించారు. విశాఖ పోలీస్ కమిషనర్ ఎస్.బాగ్చి మాట్లాడుతూ నగరంలో 22 ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశానికి డీజీపీ ద్వారకా తిరుమలరావు, సీఎం కార్యదర్శి ప్రద్యుమ్న, టీఆర్‌అండ్‌బీ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్‌దండే, అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల కలె క్టర్లు విజయకృష్ణన్, బిఆర్ అంబేద్కర్, స్వప్నిల్ దినకర్, ఎస్పీలు, పీహెచ్‌డీ రామకృష్ణ, హరినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

విశాఖ పర్యటనలో భాగంగా రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేయనున్నారు. అదేవిధంగా అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం పూడిమడ కలో ఎన్‌టీపీసీ ఇంటిగ్రేటెడ్ గ్రీన్ హైడ్రోజన్ హబ్‌కు వర్చువల్‌గా శంకుస్థాపన చేస్తారు. ఈ ప్రాజెక్టు కింద ఆ కంపెనీ రూ.65,370 కోట్ల పెట్టుబడులను మూడు దశల్లో పెట్టనుంది. కృష్ణపట్నం ఇండస్ట్రీయల్ హబ్‌ను కూడా ప్రధాన మంత్రి వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. రూ.1518 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టును తొలి దశలో 2,500 ఎకరాల్లో ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 50 వేల మం దికి ఉద్యోగ అవకాశాలు కలుగనున్నాయి. అదేవిధంగా నక్కపల్లిలో 2001.8 ఎకరాల విస్తీర్ణంలో రూ.1876.66 కోట్లతో ఏర్పాటు చేసే బల్క్ డ్రగ్ పార్కుకు వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నారు. ఈ పార్కులో రూ.11,542 కోట్ల మేర పెట్టుబడులు రావడం ద్వారా 54 వేల మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి.

# నదుల అనుసంధానంతో నవశకానికి నాంది!

## అపరభగీరథుడు చంద్రబాబు బృహత్తర ప్రణాళిక - సాకారమైతే రాష్ట్రం సస్యశ్యామలమే!

మన వ్యవసాయిక దేశం దశాబ్దాలుగా కలలు కంటున్న నదుల అనుసంధానం కలను నిజం చేసిన అపర భగీరథుడు చంద్రబాబు. కృష్ణా-గోదావరి పవిత్ర సంగమం, పట్టిసీమతో మొదలైన ఆ పయనం ఇప్పుడు గోదావరి-పెన్నా మహా సంగమ సంకల్పమై మరో మలుపు తిరుగుతున్నది. పట్టిసీమ ఎత్తి పోతల ద్వారా నదుల అనుసంధానానికి నాంది పలికిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ చరిత్రకెక్కింది. కరువు రక్కసి నుండి రైతులను కాపాడే రక్షణ కవచం నదుల అనుసంధానం. విలువైన గోదావరి నదీ జలాలు సముద్రం పాలవుతున్న పరిస్థితుల్లో నదుల అనుసంధానం ద్వారా కృష్ణాకు గోదావరి జలాలు మళ్లించి వృథా జలాలను సద్వినియోగం చేసేందుకు మరోసారి సీఎం చంద్రబాబు భగీరథ ప్రయత్నం చేస్తున్నారు. వర్షాధారంపై ఆధారపడి కాలం వెళ్లదీస్తున్న రాష్ట్ర రైతాంగానికి, వ్యవసాయానికి ఎంతో స్వాంతన ప్రసాదించగల నిర్ణాయక చొరవ ఇది. ఏటా వ్యవసాయ రంగాన్ని, అన్నదాతలను అనావృష్టి అతలాకుతలం చేస్తున్న దురవస్థ నుండి దూరం చేయాలంటే, ఆంధ్రప్రదేశ్‌ను అభ్యుదయ పథంలో నడిపించాలి అంటే నదుల అనుసంధానం తప్ప మరో మార్గం లేదని గుర్తించిన చంద్రబాబు అందుకు అనుగుణంగా బృహత్తర ప్రణాళికతో ముందడుగు వేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లో తొలిదశలో గోదావరి-కృష్ణానదుల అనుసంధానం విజయవంతం చేసి చూపించి ఇప్పుడు రెండో దశలో గోదావరి-పెన్నా నదులను అనుసంధానం చేసి మరో అద్భుతం సృష్టించబోతున్నారు. గోదావరి-పెన్నా అనుసందానం ద్వారా రాష్ట్ర రైతాంగం భవిత, ఆర్థిక రంగం పచ్చ తోరణమై విలసిల్లనున్నది. వానలు గతి తప్పుతున్నాయి. సాగునీటి అవసరాలు నానాటికి పెరుగుతున్నాయి. ఎగువ రాష్ట్రాలు ప్రాజెక్టుల నిర్మాణం కారణంగా కృష్ణా నది దిగువకు నికరజల ధారలు తగ్గిపోతున్నాయి. మరోవైపు గోదావరి నదిలో యేటా వేల టిఎంసీలు నీరు వృథాగా సముద్రంలో కలుస్తున్నాయి. ఈ అంశాలన్నింటినీ పరిగణలోకి తీసుకున్న సీఎం చంద్రబాబు గోదావరి-పెన్నా అనుసంధానం ద్వారా నవ్యాంధ్రకు జలహారం అలంకరించాలని కొత్త ప్రాజెక్టుకు రూపకల్పన చేసారు. గోదావరి వరదల సమయంలో వచ్చే నీటిని ఉమ్మడి కర్నూలు జిల్లాలోని బనకచర్లకు తరలించి, అటు పోలవరం, ఇటు కొత్త ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో ప్రతి ఎకరాకూ సాగునీరు అందించి రాష్ట్రాన్ని కరువు రక్కసి నుండి కాపాడాలని నిర్ణయించారు. గోదావరి వరదల సమయంలో ఏటా సగటున 2 నుంచి 3 వేల టీఎంసీల నీరు వృథాగా సముద్రంలో కలుస్తోన్న పరిస్థితుల్లో 280 టీఎంసీలను తరలించడం ద్వారా కృష్ణా డెల్టాకు, రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాలు సహా ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు సాగునీరు అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని సీఎం చంద్రబాబు కొత్త ప్రాజెక్టుకు రూప కల్పన చేశారు. ఈ భారీ ప్రాజెక్టు ద్వారా విస్తృత స్థాయిలో రాష్ట్ర రైతాంగానికి, ప్రజలు, పరిశ్రమలకు మేలు జరగనుంది.ఈ ప్రాజెక్టు పూర్తయితే 80 లక్షల మందికి తాగునీరు, 7.5 లక్షల ఎకరాల కొత ఆయకట్టుక్కు సాగునీరు అందుతుందని, 22.5 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించవచ్చునని, పరిశ్రమలకు దాదాపు 20టీఎంసీల నీటిని వినియోగించవచ్చని అంచనా.

రూ.80,112 కోట్ల అంచనా వ్యయంతో కూడిన ఈ ప్రాజెక్టును మూడు దశల్లో చేపట్టనున్నారు. మొదటి దశలో రూ.13,511 కోట్లతో 187 కిలోమీటర్ల మేర పోలవరం నుంచి ప్రకాశం బ్యారేజీలోకి ఎత్తిపోస్తారు. దీని కోసం కుడికాలువను 38,000 క్యూసెక్కుల స్థాయికి విస్తరించాల్సి ఉంటుంది. మార్గమధ్యంలో ఒక లిఫ్ట్‌ను ఏర్పాటు చేసి పది సొరంగాల ద్వారా రెండో దశలో రూ.28,560 కోట్ల అంచనా వ్యయంతో బొల్లాపల్లి రిజర్వాయరులోకి 150 టీఎంసీలు ఎత్తిపోస్తారు. ఇందుకోసం కాలువను 24 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో విస్తరించి ఆరు లిఫ్టుల ద్వారా 84 కిలోమీటర్ల మేర జలాలు తరలిస్తారు. మూడో దశలో రూ.38,014 కోట్లతో బొల్లాపల్లి నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్‌కు రోజుకు రెండు టీఎంసీల చొప్పున 300 టీఎంసీలు ఎత్తిపోసి మూడు లిఫ్టులతో 108.4 కిలోమీటర్ల మేర నీటిని తరలిస్తారు. ఈ ప్రాజెక్టు ద్వారా నాగార్జున సాగర్ కుడికాలువ కింద సాగయ్యే పంటలకు కూడా సమృద్ధిగా నీటిని అందజేయవచ్చు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో కరువు ప్రాంతంగా ఉన్న వెలుగొండ ప్రాజెక్టు నీటి అవసరాలను కూడా ఈ ప్రాజెక్టు తీరుస్తుంది. గోదావరి వరద సమయంలో 280 టీఎంసీల నీటిని రాయల సీమకు తరలించవచ్చు. పోలవరం ప్రాజెక్టు ఎగువ నుంచి రోజుకు మూడు టీఎంసీల నీటిని తరలించి, ఇందులో ఒక టీఎంసీ కృష్ణా డెల్టాకు ఇవ్వాలని ప్రణాళిక. ఈ నీటిని తరలించడం కోసం పోలవరం కుడి కాలువ 17 వేల క్యూసెక్కుల సామర్థ్యం నుంచి 28-30 వేల క్యూసెక్కులకు పెంచాలని నిర్ణయించారు. సముద్రంలోకి వృథాగా పోయే నీటిని మాత్రమే తీసుకోవడం ద్వారా గోదావరి డెల్టాకు ఈ కొత్త ప్రాజెక్టు వల్ల నీటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటారు.

గోదావరి-పెన్నా అనుసంధాన ప్రక్రియను చంద్రబాబు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి తీసుకెళ్లి ఆర్థిక సాయం చేయాలని కోరారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే పెద్ద గేమ్ ఛేంజర్ అవుతుందని ఆయన భావిస్తున్నారు. ప్రాథమిక అంచనాల ప్రకారం రూ.70 నుంచి రూ.80 వేల కోట్లు ఖర్చు ప్రాజెక్టుకు అవుతుంది. 54 వేల ఎకరాల భూసేకరణ చేయాలి. 4 వేల మెగావాట్ల విద్యుత్ అవసరం అవుతుంది. పెద్ద మొత్తంలో అటవీ భూములు కూడా సేకరించాల్సి ఉంటుంది. ఇవన్నీ జరగాలంటే భారీ వ్యయమవుతుందని కేంద్రానికి తెలిపినట్లు సమాచారం. సాధ్యమైనంత త్వరగా ఈ ప్రాజెక్టుకు అనుమతులు పొంది టెండర్ల ప్రక్రియ పూర్తిచేసి మూడేళ్ళలో ప్రాజెక్టును పూర్తి చెయ్యాలని జలవనరులశాఖ అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్ర ప్రజల అవసరాల దృష్ట్యా ప్రాజెక్టుకు సంబం ధించి అన్ని పనులు వేగంగా జరగాలని అధికారులకు చెప్పారు. రాష్ట్రంలో వ్యవసాయమే జీవనాధారంగా 60 శాతం పైగా ఉన్న గ్రామీణుల ఆర్థిక పరిస్థితిని మెరుగు పరిచే బృహత్తర లక్ష్యంతో అనుసంధానానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. రాష్ట్రాన్ని కరువు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్ది ప్రతి ఎకరానికి నీటి భరోసా, రైతుకు ఆర్థిక భద్రత కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆ లక్ష్య సాధన కోసం సంక్లిష్టమైన ఆర్థిక ఇబ్బందుల్లోనూ ఈ ప్రాజెక్టును చేపట్టారు.

- నీరుకొండ ప్రసాద్

చైతన్యరథం

# కబ్జాకోరుల నుంచి కాపాడండి...

- భూఆక్రమణలపై ప్రజావినతుల్లో ఫిర్యాదులు
- గత ప్రభుత్వంలో అన్యాయాలపై వినతుల వెల్లువ
- రూ.20 లక్షల సరుకు తీసుకెళ్లి డబ్బు ఎగ్గొట్టారు
- తెనాలికి చెందిన బండారు రవికుమార్ నిర్వాకం
- అడిగితే చంపుతానని బెదిరిస్తున్నాడని బాధితుడి ఆవేదన
- అర్జీలు స్వీకరించిన ప్రభుత్వ విప్ యార్లగడ్డ, నేతలు



మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం వివిధ సమస్యలపై తరలివచ్చిన అర్జీదారుల నుంచి ప్రజా వినతుల కార్యక్రమంలో మంత్రి ఫరూక్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, స్టేట్ ఆర్గానిక్ సర్టిఫికేషన్ చైర్మన్ శావల దేవదత్, వ్యవసాయ కమిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివారెడ్డిలు అర్జీలు స్వీకరించారు. సమస్యలపై నేరుగా అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేశారు.

– వారసత్వంగా తాతల నుంచి వచ్చిన తమ భూమిని ముప్పాళ్ల అరుంధతి అనే మహిళ ఆక్రమించుకుని తమపైనే దౌర్జన్యం చేస్తున్నారని పల్నాడు జిల్లా అచ్చంపేట మండలం చల్లగరిగ గ్రామానికి చెందిన గంగసాని అప్పిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు విచారించి తమ భూమిని కబ్జా నుంచి విడిపించాలని వేడుకున్నాడు.

– గుంటూరు జిల్లా పట్టాభిపురం మండలం రవీంద్రనగర్‌కు చెందిన పమిడిముక్క ల నాగభూషణం సమస్యను వివరిస్తూ పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం నెమలి పురిలో ఉన్న తమ భూమిని ఆక్రమణదారులు కబ్జా చేశారని వివరించాడు. అధికారులు తమ భూమిని సర్వే చేసి కబ్జా నుంచి భూమిని విడిపించాలని వేడుకున్నారు.

– తన భర్త మరణించడంతో తాను మరొక గ్రామానికి వెళ్లగా తమ భూమిని ఎస్సీ లు కబ్జా చేశారని నంద్యాల జిల్లా గడివేముల మండలానికి చెందిన ఎస్.అబేదాజా ఫిర్యా దు చేశారు. కబ్జా నుంచి భూమిని విడిపించి న్యాయం చేయాలని కోరింది.

– బద్వేలు మున్సిపాలిటీ గుంతపల్లెలో రాఘవరెడ్డి కవిత దగ్గర తాము 2021లో ఫ్లాట్ కొనగా దానినే ఆమె 2022లో మరొకరికి అమ్మి డబుల్ రిజిస్ట్రేషన్ చేసిందని అనంతపురం టౌన్‌కు చెందిన మాగిశెట్టి పద్మావతి ఫిర్యాదు చేసింది. దానిపై ఆమెను ప్రశ్నిస్తే తాము కట్టిన డబ్బులు తిరిగి చెల్లిస్తామని చెప్పి డబ్బులు ఇవ్వకుండా తమను మోసం చేసిందని వివరించారు. ఆమెపై చర్యలు తీసుకుని డబుల్ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని వేడుకుంది.

– వైసీపీ మాజీ సర్పంచ్ గుణశేఖర్‌రెడ్డి తన స్థలాన్ని కబ్జా చేసి తనను ఇబ్బంది పెడుతున్నాడని తిరుపతి జిల్లా తిరుపతి మండలం పెరుమాళ్ల గ్రామానికి చెందిన విజ యభాస్కర్‌రెడ్డి ఫిర్యాదు చేశాడు. తమ స్థలాన్ని కబ్జా నుంచి విడిపించాలని కోరారు.

– తెనాలికి చెందిన బండారు రవికుమార్ అనే వ్యక్తి తనకు కోళ్ల ఫారాలు ఉన్నాయ ని చెప్పి తన వద్దకు వచ్చి రూ.20 లక్షల విలువైన 2 లారీల తెల్లజొన్నలు, 2 లారీల మొక్కజొన్నలు కొనుక్కు వెళ్లి డబ్బులు అడుగుతుంటే చంపుతానని బెదిరిస్తున్నాడని నరస రావుపేటకు చెందిన ఐనంపూడి వెంకట శ్రీధర్ ఫిర్యాదు చేశాడు. అతనిపై చర్యలు తీసు కుని రావాల్సిన డబ్బులు ఇప్పించాలని వినతిపత్రం ఇచ్చాడు.

– గత టీడీపీ ప్రభుత్వంలో తనకు వస్తున్న పెన్షన్‌ను వైసీపీ ప్రభుత్వం వచ్చాక తొలగించారని గుంటూరు జిల్లా మేడికొండూరుకు చెందిన చెరుకూరి ఉమామహేశ్వర రావు ఆవేదన వ్యక్తం చేశాడు. దయచేసి తొలగించిన పింఛన్‌ను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు.

– ఏపీ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థలో పనిచేస్తున్న రెగ్యులర్, అవుట్ సోర్సిం గ్ సిబ్బందికి గత ప్రభుత్వం ఆపిన జీతంతో పాటు పెండింగ్‌లో ఉన్న మొత్తం జీతం ఇచ్చి తమ సమస్యను పరిష్కరించాలని పలువురు సిబ్బంది వినతిపత్రం ఇచ్చారు.







## ఉద్యోగుల మంచి కోరుకునే ప్రభుత్వం మాది

**- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

అమరావతి (చైతన్యరథం): ఉద్యోగుల సంక్షేమంతో పాటు వాళ్ల మంచి కోరుకునే ప్రభుత్వం తమదని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్ సవిత స్పష్టం చేశారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఏపీ బీసీ, ఓబీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్‌ను శుక్రవారంమంత్రి ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, ఉద్యోగుల సంక్షేమానికి సీఎం చంద్రబాబునాయుడు పెద్దపీటవేస్తుంటారన్నారు. 2014లో రాష్ట్రం విడిపోయి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంతో క్లిష్టంగా ఉన్నా ఉద్యోగులకు సీఎం చంద్రబాబు 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చారన్నారు. హైదరాబాద్ నుంచి వచ్చిన ఉద్యోగులకు వసతి సౌకర్యాలు కల్పించారన్నారు. తరవాత వచ్చిన జగన్ ఉద్యోగులను అన్ని విధాలా అన్యాయం చేశారన్నారు. ఉద్యోగులు దాచుకున్న జీపీఎఫ్ ఖాతాల్లోని నిధులను సైతం పక్కదారి పట్టించారన్నారు. జీతాలు సైతం ఒకటో తేదీన ఇవ్వకుండా ఉద్యోగులను తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురిచేశారన్నారు. ఇదేమిటని ప్రశ్నించిన ఉద్యోగులను తప్పుడు కేసులతో వేధింపులకు గురిచేశారన్నారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది.. మీ మంచి కోరుకునే ప్రభుత్వ మాదని మంత్రి తెలిపారు. చంద్రబాబు సీఎం అయిన తరువాత ఒకటో తేదీనే జీతాలు, పెన్షన్లు చెల్లిస్తున్నారన్నారు. ఉద్యోగులు తన వద్ద ప్రస్తావించిన తీసుకొచ్చిన సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి సవిత హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సవితను ఏపీ బీసీ, ఓబీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ బీసీ, ఓబీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్వీఆర్ విఠల్, ఆ సంఘ ప్రతినిధులు పామర్తి ఏసురాజు, ప్రసాద్, శ్రీనివాసరావు, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



## మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం..

### కర్ణాటకలో ఏపీ మంత్రివర్గ ఉపసంఘం

**- సీఎం సిద్ధరామయ్యతో భేటీ**

**- బస్సులో ప్రయాణించి వివరాల సేకరణ**



బెంగళూరు: మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంపై ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం శుక్రవారం కర్ణాటక రాజధాని బెంగళూరులో పర్యటించింది. ఏపీలో తాము అధికారంలోకి వస్తే మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే సౌకర్యం కల్పిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చే దిశగా ఈ అంశంపై అధ్యయనానికి సీఎం చంద్రబాబు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశారు. కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణ పథకం అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, అధ్యయనం నిమిత్తం ఏపీ మంత్రివర్గ ఉపసంఘం కర్ణాటక పర్యటనకు వెళ్లింది. మంత్రివర్గ ఉపసంఘం సభ్యులైన ఏపీ రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, హోంమంత్రి అనిత, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే.. కర్ణాటక సీఎం సిద్దరామయ్యతో భేటీ అయి పలు అంశాలపై చర్చించారు. అంతకు ముందు కర్ణాటక మంత్రి రామలింగారెడ్డిని, ఆ రాష్ట్ర అధికారులను కలిశారు. వారితో సమావేశమై మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అమలుపై చర్చించారు. కర్ణాటక పర్యటన సందర్భంగా ఏపీ మంత్రులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. ఉచిత ప్రయాణంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పథకం అమలు చేయడం వల్ల అక్కడి మహిళా ప్రయాణికులకు కలుగుతున్న సౌకర్యం, లబ్ధి గురించి కర్ణాటక బస్సుల్లో ప్రయాణం చేస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే సమగ్ర నివేదికను సీఎం చంద్రబాబుకు సమర్పించనున్నారు.



# నవరత్నాల పేరుతో ప్రజలను మోసగించలేదా?

- జగన్‌రెడ్డి ఆరు నెలల్లో ఎన్ని అమలు చేశారు?
- హామీలపై వైసీపీ నేతలు బహిరంగ చర్చకు సిద్ధమా?
- అడ్డగోలుగా దోచుకుని రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు
- ఆర్థిక వ్యవస్థను దిగజార్చి నీతులు వల్లిస్తున్నారా...
- పథకాల గురించి మాట్లాడే నైతిక హక్కు మీకు లేదు
- సూపర్‌సిక్స్ అమలుపై దిగజారుడు మాటలు వద్దు
- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ధ్వజం



మంగళగిరి(చైతన్యరథం): సంక్షేమ పథకాల గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీ నేతలకు, జగన్‌రెడ్డికి లేదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు శుక్రవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీ నేతలు సూపర్ సిక్స్ అమలు గురించి అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. మీ పాలనలో నవరత్నాల్లో ఆరు నెలల్లో ఎన్ని అమలు చేశారో బహిరంగంగా చర్చకు సిద్ధమా? అని ప్రశ్నించారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొదటి నెలలో రాజన్న బడిబాట అని ప్రకటన మాత్రమే చేసింది నిజం కాదా? అని ప్రశ్నించారు. అగస్టు నెలలో వైఎస్సార్ రైతు దినోత్సవం ప్రకటన మాత్రమే విడుదల చేశారు..అదే నెలలో వైఎస్సార్ పెన్షన్ కానుక అంటూ ప్రకటన మా త్రమే విడుదల చేశారు..ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఉన్నాయని మండిపడ్డారు. పెన్షన్ల పెంపునకు మీకు ఆరు నెలలు సమయం పట్టింది. పతనం అంచునా ఉన్న ఆర్థిక వ్యవస్థను దిగజార్చిన పరిస్థితి నిజం కాదా? రోడ్ల మరమ్మతులు చేయకుండా కూడా చేయకుండా ప్రజల ప్రాణాలు తీసింది వైసీపీ ప్రభుత్వం కాదా? అని మండిపడ్డారు. అభివృద్ధి చేయకుండా రాష్ట్రాన్ని విధ్వంసం చేసి ఇప్పుడు నీతులు వల్లించడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. 1950 తరువాత ఏపీలో అభివృద్ధే చేయని ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది వైసీపీ ప్రభుత్వం మాత్రమేనన్నారు.

### దేశం మొత్తం రాష్ట్రం వైపు చూస్తోంది

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దేశ మొత్తం ఏపీ వైపు చూస్తుం ది. సీఎం చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వాన్ని చూసి పెట్టుబడులు పెట్టేందుకు పెద్ద పెద్ద సంస్థలు క్యూ కడుతున్నాయి.మంత్రి నారా లోకేష్ సైతం యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నారు.మీ ప్రభుత్వం హయాంలో కనీసం ఒక్క ఐటీ కంపెనీని కూడా తీసుకువచ్చిన పాపానపోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరు వాత పెన్షన్లను రూ.4000 చేశాం. దీపం-2 పథకాన్ని ప్రారంభించి రాష్ట్రంలోని 86 లక్షల మందికి ఉచిత గ్యాస్ సిలిండర్లను అందజేశాం. 203అన్న క్యాంటీన్లను ప్రారం భించాం. అలాగే రైతుల నుంచి 26 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 48 గంట ల్లోనే రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమ చేస్తున్నాం.ఈవిధంగా వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎప్పుడైనా జరిగిందా? పాలనను గాలికి వదిలేసి.. వ్యవస్థలను నిర్వీర్యం చేసి..రోడ్లను అతలాకుతలం చేసి.. పరిశ్రమలను పారిపోయేలా చేసింది వైసీపీ ప్రభుత్వం కాదా? అని ప్రశ్నించారు.

### జగన్‌రెడ్డి పాలనలో ఆర్థిక విధ్వంసం

వైసీపీకి ప్రజల్లో వ్యతిరేకత ఉందని చెప్పటానికి 2024 ఎన్నికలే నిదర్శనం. ప్రజలు ఇతర దేశాల నుంచి వచ్చి మరి ఓటు వేసి వైసీపీని కేవలం 11 సీట్లకే పరిమితం చేశారు. ప్రజా తీర్పును గౌరవించకుండా అసెంబ్లీలో ప్రతిపక్ష హొదా కోరడం ఎంతవర కు న్యాయం? జగన్‌రెడ్డి నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ప్రజలు ఇచ్చిన అర్జీలను తన సొంత నిధులతో పరిష్కరం చూపగలరా? శాసనసభకు రాని జగన్‌రెడ్డి అర్జీలు తీసుకో వడం వల్ల ఏమిటి ఉపయోగం? నలుగురు వైసీపీ ఎంపీలను ప్రజలు గెలిపించారు.. కానీ, అక్కడ మీకు ప్రతిపక్ష హొదా ఏదైనా ఉందా? 11 మందిని గెలిపిస్తే అసెంబ్లీకి రావడానికి ఎందుకు భయపడుతున్నారు? 45 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్న సీఎం చంద్రబాబుకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఇలా ఎప్పుడు చూడలేదంటే.. మీ పాలన వైఖరికి అద్దం పడుతుంది. మన మాతృ భాషను కించపరిచే విధంగా రోత పత్రికలో రాసుకోవడం బాధాకరం. వర్క్ ఫ్రం హొం.. వర్క్ ఫ్రం ఫామ్ హౌస్‌లకు కాలం చెల్లింది. రాష్ట్ర ప్రజలను అవమానించకుండా అసెంబ్లీకి పులివెందుల ఎమ్మెల్యే రావా లని మీడియా ముఖంగా కోరుతున్నా. జగన్‌రెడ్డికి కనీసం ప్రతిపక్ష హొదా కూడా రాదని సీఎం చంద్రబాబుకు నేనుఎప్పుడో చెప్పాను. జగన్‌రెడ్డి పాలన ఆర్థిక విధ్వం సానికి పాల్పడింది. కేవలం ఆర్థికవ్యవస్థను మాత్రమే కాకుండా అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసేశారు. నేడు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి అభివృద్ధి చేస్తుంటే చూడలేకపోతున్నారా? అని ప్రశ్నించారు.

# సజ్జల దోచుకున్నదంతా కక్కించి తీరుతాం

- వేల కోట్లకు ఎలా అధిపతి అయ్యాడో చెప్పాలి?
- వేలాది ఎకరాలు కబ్జా చేసింది వాస్తవం కాదా?
- రాష్ట్ర ఖజానాను, ప్రకృతి సంపదను దోచేశారు
- వైసీపీ నేతలు 13.59 లక్షల ఎకరాలు ఆక్రమించారు
- తప్పులను అంగీకరించి భూములను అప్పగించాలి
- లేదంటే కబ్జాకోరుల కోరలు తీసే బాధ్యత ప్రభుత్వానిదే
- వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి

మంగళగిరి(చైతన్యరథం): సజ్జల దోచుకున్న ప్రైవేటు ఆస్తులు, ప్రభుత్వ సొమ్ము కూటమి ప్రభుత్వం కోరలు తీసి కక్కిస్తుందని వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్, తెలుగు రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ పాపాలు నేడు ప్రజలకు శాపాలయ్యాయని, జగన్ పాలనలో వ్యవస్థలు నాశనమయ్యాయని మండిపడ్డారు. జగన్ అండ్ కో ప్రభుత్వ ఖజానాను, ప్రకృతి సంపదను అడ్డంగా దోచేచి అనేక పాపాలు చేశారని ధ్వజమె త్తా రు. రోజుకో భారతం బయటపడుతోంది. తేనెలొలుకు మాటలతో అటవీ భూముల ను తెగ దోచేసిన వ్యక్తి సజ్జల..సామాన్య జర్నలిస్టుగా వేల కోట్లకు అధిపతి ఎలా అయ్యాడో చెప్పగలరా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 13 లక్షల ఎకరాల భూమి వైసీపీ నాయకులు కబ్జా చేశారు. కడప, అన్నమయ్య జిల్లాల్లో సజ్జల వేలాది ఎకరాల భూమి కబ్జా చేసింది వాస్తవం కాదా? మీడియా ముందు కబుర్లు చెప్పడం కాదు.. కోట్లకు పడగెత్తిన ఆయన ఎలా ఎదిగాడో తోటి జర్నలిస్టులకు ఆయనపై వచ్చిన ఆరోపణలకు సమాధానం చెప్పాలని హితవుపలికారు. సీకే దిన్నెలో సర్వే నెంబర్ 1629లో 52 ఎకరాలు సజ్జల, అతని సోదరులు ఆక్రమించ లేదా? అని ప్రశ్నించా రు. ప్రభుత్వ సంపదను రక్షించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు.



### 13.59 లక్షల ఎకరాలు కబ్జా చేశారు

జగన్ రెడ్డి పాలనలో గత ఐదేళ్ల రాష్ట్రం అంతా భూ భక్షకుల కబంధ హస్తాల లో ఊపిరాడక అల్లాడిపోయింది. జగన్‌రెడ్డి అండ్ కో భూ కబ్జాలతో ఆంధ్రప్రదేశ్‌ను అస్తవ్యస్తం చేశారు. గత ఐదేళ్ల పాలనలో గ్రామ సర్వీసు ఇనామ్ ల్యాండ్ 1,38,848 ఎకరాలు, చుక్కల భూములు 1,94, 232 ఎకరాలు, షరతుల గల పట్టా భూములు 33,441 ఎకరాలు కలిసి మొత్తం 13,59,806 ఎకరాలు గత వైసీపీ ప్రభుత్వం కబ్జా చేసింది. అందులో 4.21 లక్షల ఎకరాలు అన్యాక్రాంతమయ్యాయి... అంటే దాదాపు 45 శాతం భూములు కబ్జాకు గురయ్యాయంటే రాష్ట్రాన్ని ఏ విధంగా దోచుకున్నారో ఆలోచిస్తే మతిపోతుంది. వినాశకాలే విపరీత బుద్ధి అన్నట్టు ...పోకాలం దాపురించి నప్పుడు చేసిన పాపాలే వెంటాడి సమూలంగా ప్రక్షాళన చేస్తాయన్నది అక్షర సత్యం.. అది సజ్జల రామకృష్ణారెడ్డి విషయంలో జగమెరిగిన సత్యం.

### కడప నుంచి నెల్లూరు వరకు రాష్ట్రమంతా కబ్జాలే

కడప నగర శివారులోని సీకేదిన్నె రెవెన్యూ పొలంలో చిత్తూరు- కర్నూలు జాతీ య రహదారిని ఆనుకుని ఉన్న భూములు, రాయచోటిలో గువ్వల చెరువు నుంచి ఘాట్ రోడ్డు వరకు భూములను సజ్జల ఆక్రమించారు. అంతేకాదు కడప వైసీపీ నేతలకు ఫామ్ హౌ౦లు ఉన్నాయి.. అక్కడే జగన్ బందిపోటు ముఠా అంతా రేవ్ పార్టీలను నిర్వహిస్తుంటారు. సీకే దిన్నె రెవెన్యూ పొలంలో సర్వే నం.1629లో ఉన్న 11,129 ఎకరాల్లో 52 ఎకరాలు సజ్జల, అతని సోదరులు ఆక్రమించారు. అంతేకాదు.. ఇక్కడ సజ్జల ఎస్టేట్‌కు సంబంధించి మొత్తం 206 ఎకరాల భూమి ఉంటే ఇందులో పట్టా భూమి 146.75 ఎకరాలు, ప్రభుత్వ భూమి 10.2 ఎకరాలు, డీకేటీ 5.14 ఎకరాలు, చుక్కలు భూమి 2.02 ఉంది. అటవీ భూమి 52 ఎకరాలను ఆక్రమించేశాడు. కబ్జా చేసిన అటవీ ప్రాంతంలో మామిడి, నేరేడే, టేకు ఇతర పం టలు సాగు చేస్తూ ఆక్రమసంపాదనకు తెరతీశాడు. ఆ కబ్జా చేసిన ప్రాంతాలకు కుటుంబసభ్యులే తప్ప బయట వ్యక్తులను అనుమతించడం అసాధ్యం.. అంటే ఏ విధంగా అటవీ సంపదలను కొల్లగొడుతున్నారో అర్థం చేసుకోవచ్చు.

సజ్జల అండ తోనే కోట్ల విలువైన అటవీ భూములను కొట్టేస్తున్నా రెవెన్యూ యంత్రాంగం కళ్లు మూసుకోని చోద్యం చూస్తుంది. 1993లో ప్రభుత్వం రాజానాయక్ భార్య బుక్కాదేవి పేరిట 34 సెంట్లు, బుక్కే ముత్యాలమ్మ పేరిట 1.30 ఎకరాలను ఇస్తే వాటి రాజా నాయక్ నుంచి బలవంతంగా లాక్కుని సజ్జల తన ఎస్టేట్‌లో కలిపేసుకున్నాడు. రాజానాయక్ కుటుంబసభ్యులు ప్రశ్నిస్తే ఏమి చేస్తావో చేసుకో అంటూ బెదిరించి దౌర్జన్యానికి పాల్పడ్డాడు. నెల్లూరు సెజ్ సమీపంలో 40 ఎకరాల స్థల దుర్వినియోగంలో సజ్జల భార్గవరెడ్డి, సెల్కాన్ సీఎండీ వై.గురు అసహజంగా పాల్గొన్నారని ఆరోప ణలు ఉన్నాయి. కుప్పం సమీపంలో గ్రానైట్ తవ్వకాల్లో సజ్జల రామకృష్ణారెడ్డి పాల్గొ న్నారని ఆరోపణలు కూడా ఉన్నాయి. సజ్జల జర్నలిజాన్ని అడ్డం పెట్టుకుని జగన్ రాజ్యంలో పాగా వేశాడు. రాష్ట్రంలో అవినీతికి తెరలేపారు. దీనికి శిక్ష పడక తప్పదు. సజ్జల ముక్కు నేలకు రాసి, తప్పును అంగీకరించి కొట్టేసిన భూములను తక్షణం అప్ప గించాలి. లేకుంటే ప్రజల పక్షాన ఉన్న ఈ కూటమి ప్రభుత్వం కబ్జాకోరులను వదల దు. కోరలు తీసి ప్రభుత్వ సంపదను, ప్రైవేటు వ్యక్తుల ఆస్తులను సంరక్షించే బాధ్యత కూటమి ప్రభుత్వం కచ్చితంగా తీసుకుంటుంది. శిక్ష అనుభవించడానికి సజ్జల సిద్ధంగా ఉండాలి. దోచుకున్నది ప్రజానీకానికి, ప్రభుత్వానికి స్వాధీనం చేయాలని కోరారు.







# పర్యాటక అభివృద్ధిలో తొలి అడుగు

- తాటిపూడి రిజర్వాయరులో సాహస జలవిన్యాసాలు ప్రారంభం
- పూర్తిస్థాయి భద్రతా ప్రమాణాలతో బోటింగ్‌కు ఏర్పాట్లు
- పిపిపి విధానంలో పర్యాటక అభివృద్ధికి చర్యలు : మంత్రి కొండపల్లి శ్రీనివాస్
- రిజర్వాయరు నిర్మాణంలో గొర్రిపాటి బుచ్చి అప్పారావు విశేష కృషి

విజయనగరం (చైతన్యరథం): జిల్లా పర్యాటక అభివృద్ధిలో తొలి అడుగు పడిందని రాష్ట్ర సెర్ప్, చిన్నపరిశ్రమలు, ఎన్.ఆర్.ఐ. వ్యవహారాల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గంట్యాడ మండలంలోని తాటిపూడి రిజర్వాయరులో పర్యాటక అభివృద్ధిలో భాగంగా సాహస జలక్రీడలను మంత్రి శుక్రవారం ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్య(పిపిపి) విధానంలో పర్యాటక అభివృద్ధిని ప్రోత్సహించాలని నిర్ణయించిందని, దీనిలో భాగంగా ఎన్.ఆర్.ఐ. సంస్థ వాటర్ స్పోర్ట్స్ సింపుల్ ఇండియా ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్టును ప్రారంభించామన్నారు. అడ్వెంచర్ వాటర్ స్పోర్ట్స్ లో భాగంగా రిజర్వాయరులో తొలి దశలో వాటర్ ట్యాక్సీలు, స్పీడ్ బోట్లు ఏర్పాటు చేశారని, రెండో దశలో జలక్రీడలను ఏర్పాటు చేయనున్నారని, మూడో దశలో హౌస్‌బోట్లు, ఫ్లోటింగ్ కాటేజ్ లు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. సుమారు రూ.5 కోట్ల వ్యయంతో యీ సంస్థ ఇక్కడ బోటింగ్ ఏర్పాట్లు చేస్తోందన్నారు. ఈ ప్రాంతానికి చెందిన యువతకే తగిన శిక్షణ ఇచ్చి బోట్ల ద్వారా ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతోందన్నారు. అమెరికాలో వుండే స్థాయిలో పూర్తిస్థాయి భద్రత ప్రమాణాలను పాటించి బోటింగ్ నిర్వహించనున్నట్లు చెప్పారు. రానున్న రోజుల్లో పర్యాటకుల కోసం రాత్రి వేళల్లో లైటింగ్ ఏర్పాట్లు, మరుగుదొడ్లు వంటి వసతులను కల్పించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. విశాఖ మీదుగా అరకు ప్రయాణించే పర్యాటకులకు బోటు రైడింగ్ ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందన్నారు.

రిజర్వాయరు అవతల వున్న దిగువ కొండపర్త గ్రామ గిరిజనుల కోసం అటవీశాఖ ఆధ్వర్యంలో బోటు సౌకర్యాన్ని కూడా త్వరలోనే పునరుద్ధరించేందుకు చర్యలు చేపడతామని మంత్రి వెల్లడించారు.

ప్రాజెక్టుకు గొర్రిపాటి బుచ్చి అప్పారావు పేరుతో ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిన రోజే పర్యాటక అభివృద్ధికి నాంది పలకడం ఎంతో ఆనందదాయకమని మంత్రి చెప్పారు. తాటిపూడి ప్రాజెక్టు యీ ప్రాంతానికి రావడంలో స్వర్గీయ బుచ్చి అప్పారావు కృషి ఎంతో వుందన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో ప్రభుత్వానికి గ్యాప్ ఫండింగ్ వచ్చినపుడు సామాజికంగా నిధుల సమీకరణ చేపట్టడం ద్వారా ఆ లోటును పూడ్చి ప్రాజెక్టును సుసాధ్యం చేయడంలో తోడ్పాటు అందించారని చెప్పారు.

విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతి మాట్లాడుతూ పర్యాటక అభివృద్ధిని ప్రోత్సహించడంతోపాటు స్థానికులకు ఉద్యోగవకాశాలు కల్పించేలా ప్రాజెక్టును రూపొందించడం యీ ప్రాంతానికి ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు.

తూర్పుకాపు కార్పొరేషన్ చైర్ పర్సన్ పాలవలస యశస్విని మాట్లాడుతూ భద్రాచలం ప్రాంతాన్ని మరిపించే రీతిలో ఇక్కడ రిజర్వాయరులో పర్యాటకులకు వసతులు కల్పించడంపై హర్షం వ్యక్తంచేశారు. జిల్లాలో ఇటువంటి రిజర్వాయరు వున్నందుకు గర్వపడుతున్నట్టు చెప్పారు.

అడ్వెంచర్ వాటర్ స్పోర్ట్స్‌లో భాగంగా పర్యాటకుల భద్రతకు అన్ని చర్యలు చేపట్టామని నిర్వాహక సంస్థ వాటర్ స్పోర్ట్స్ సింపుల్ కార్యనిర్వహణ అధికారి జి.పాపారావు చెప్పారు. అమెరికాలో వాటర్ స్పోర్ట్స్ నిర్వహణలో వున్న అనుభవంతో తెలంగాణ, ఒడిశా, ఏపిలో తమ సంస్థ ఈ రంగంలో పలు ప్రాజెక్టులు నిర్వహిస్తోందన్నారు. పర్యాటకుల భద్రత కోసం లైఫ్ బ్యాగ్స్, లైఫ్ జాకెట్స్ తదితర భద్రత చర్యలన్నీ చేపడుతున్నట్టు చెప్పారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వాటర్ స్పోర్ట్స్ పేర్కొన్న ప్రమాణాల మేరకు ఆ సంస్థ నుంచి లైసెన్స్ పొందిన వారినే నియమించామన్నారు. రెండు సీట్లు గల బోట్లు రెండు, నాలుగు సీట్లు గల పెడల్ బోటు ఒకటి, ఐదు సీట్ల బోటు ఒకటి, 10 సీట్లు గల బోటు ఒకటి, 16 సీట్ల వాటర్ ట్యాక్సీ ఒకటి ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

పర్యాటకుల కోసం ప్రతి రోజు ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు బోట్లలో పర్యటించే అవకాశం వుంటుందని చెప్పారు. బోటును బట్టి రూ.100, రూ.150, రూ.200గా టికెట్ ధరలను నిర్ణయించామన్నారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి కొండలరావు, ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ జగన్నాథం, జలవనరుల శాఖ ఇ.ఇ. వెంకటరమణ, జలవనరుల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయి శాస్త్రవేత్తలుగా ఎదగాలి

- ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ఆకాంక్ష



పార్వతీపురం (చైతన్యరథం): విద్యార్థులు తలచుకుంటే ఎన్నో అద్భుతాలు సృష్టించగలరని, అటువంటి వాటికి నాంది పలికి అంతర్జాతీయ శాస్త్రవేత్తలుగా జిల్లా విద్యార్థులు ఎదగాలని పార్వతీపురం లెమ్మెల్యే బోనెల విజయచంద్ర అభిలషించారు. శుక్రవారం పట్టణంలోని డీవివిఎం స్కూల్ ఆవరణలో జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక శాస్త్ర ప్రదర్శన విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు ముఖ్యఅతిథిగా పాల్గొని సెల్ ఫోన్ ద్వారా జ్యోతి ప్రజ్వలన చేసి, సర్ సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాలంకరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సదరన్ ఇండియా సైన్స్ ఫెస్ట్‌లో పాల్గొనడం ఆనందంగా ఉందని, ఇటువంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. విద్యార్థుల్లో ఉండే ప్రతిభ, నైపుణ్యాలను వెలికితీసేందుకు విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయని అన్నారు. విద్యార్థులను ఇంజినీర్లుగా, వైద్యులుగా, శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను కోరారు. ప్రపంచంలోని ప్రతీది సైన్స్ పైనే ఆధారపడి ఉందని, అరచేతిలో ప్రపంచవ్యాప్త సమాచారం మన ముందున్న సంగతిని ప్రతి ఒక్కరూ గుర్తెరగాలని తెలిపారు. జిల్లాలో ఇంకా మూఢనమ్మకాలు ఉన్నాయని, వాటిని విడనాడి విజ్ఞానాన్ని నమ్ముకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మన ఇంజినీర్లు, వైద్యులు ప్రపంచ దశా దిశనే మారుస్తున్నారని, ఆ దిశగా జిల్లా విద్యార్థులు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. రాబోయే తరాలు వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్రాకు దోహదపడాలని అన్నారు. దేశానికి జిల్లా విద్యార్థులు అంబాసిడర్లుగాను, సైంటిస్టులు గాను ఎదిగి మార్స్‌నే జయించాలని కోరారు. పదవ తరగతి ఉత్తీర్ణతలో జిల్లాను గత రెండేళ్లుగా రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపారని, అలాగే ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోగలిగితే శాస్త్రవేత్తల్లో కూడా మన జిల్లా ప్రథమ స్థానంలో నిలపడం సాధ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటువంటి విద్యా వైజ్ఞానిక శాస్త్ర ప్రదర్శనలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా కొత్తదనం తెలుసుకొని, మీలోని ప్రతిభా పాటవాలను వెలికితీయాలని అన్నారు. ప్రతిభ ఏ ఒక్కరి సొత్తు కాదని, మీలో ఉన్న ప్రతిభకు మీరే కారకులన్న సంగతిని ప్రతి విద్యార్థి గుర్తుంచుకోవాలని తెలిపారు. మీరు చేసే అద్భుతాలే ప్రపంచస్థాయిలో గుర్తింపునిస్తాయని తెలిపారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా నిర్వహించిన వివిధ పోటీల్లో పార్వతీపురం మన్యం జిల్లా పేరు మారుమోగిందని, ఇటువంటి ప్రదర్శనల ద్వారా మరింత ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. జిల్లాలో ఇటువంటి ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులకు సూచించిన ఆయన అనంతరం ఆవరణలో ఏర్పాటుచేసిన 15 మండలాలకు చెందిన 45 విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలను తిలకించి, వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయాధికారి ఆర్.తేజేశ్వరరావు, ఉప విద్యాశాఖాధికారులు డి.రాజ్‌కుమార్, పి.కృష్ణమూర్తి, డీసీసీబి సెక్రటరీ పి.సి.శ్రీనివాసరావు, సహాయ సంచాలకులు ఎం.రమాజ్యోతి, పి.దామోదరరావు, టిడిపి నాయకులు గొట్టపు వెంకటనాయుడు, బర్నాల సీతారాం, బడే గౌరు నాయుడు, కోలా మధు, గణేష్,బాషా, డీవివిఎం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందరావు, ఇతర పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# ఇక ఇంటర్ విద్యార్థులకూ డొక్కా సీతమ్మ భోజన పథకం

- జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ స్పష్టీకరణ

పాడేరు (చైతన్యరథం): అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రమైన పాడేరులోని కిడారి క్యాంపు కార్యాలయంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకాన్ని కూటమి ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించే సందర్భంగా శుక్రవారం రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ విలేకరులతో మాట్లాడారు. కొత్తగా కూటమి ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న బడి భోజనం ప్రారంభించడం చాలా గొప్ప విషయమని ప్రశంసించారు. ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగం పడుతుందని అన్నారు. విద్యార్థుల ఆకలి తీర్చడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రాంతాల వారీగా ఆహారపు అలవాట్లను గౌరవిస్తూ ఆయా ప్రాంతాల విద్యార్థులకు ఆహారం అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. ఎందరో ఆకలి తీర్చిన డొక్కా సీతమ్మ పేరు ఈ పథకానికి పెట్టడం ప్రాధాన్యం సంతరించుకుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 44,114 పాఠశాలల ద్వారా 33,81,031 మంది విద్యార్థులకు మధ్యాహ్న బడి భోజనం అందుస్తున్నామని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తెలిపారు.

### ట్రైకార్ చైర్మన్ శ్రీనివాసరావును కలిసిన జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరుకు శుక్రవారం విచ్చేసిన రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బోరాగం శ్రీనివాసరావు రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ జీసీసీ కాఫీ రైతులకు ట్రైకర్ ద్వారా పాల్పింగ్ మిషన్ పంపిణి చేసేలా చూడాలని కోరారు. అలాగే రైతులకు డ్రైయింగ్ ప్లాట్ ఫామ్ పంపిణి చేయాలనీ, ట్రైకర్ ద్వారా రైతులకు లబ్ధి చేకూరేలా చూడాలని కిడారి శ్రావణ్ కుమార్ కోరారు. దీనిపై ట్రైకర్ చైర్మన్ స్పందిస్తూ రైతులకు అందించే విధంగా చూస్తానని అన్నారు.







## అగ్నికుల క్షత్రియులకు నష్టపరిహారం పంపిణీ

### - పాల్గొన్న మంత్రులు

తాళ్ళరేవు (చైతన్యరథం): మండలం పరిధిలోని కోరంగి గ్రామంలో ఓఎన్జీసీ అగ్నికుల క్షత్రియ నష్టపరిహారం పంపిణీ కార్యక్రమం ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు అధ్యక్షతన జరిగింది. పండగ తరహాలో ఓఎన్జిసి అగ్నికుల క్షత్రియ నష్టపరిహారం పంపిణీ ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఇన్చార్జ్ మంత్రి అచ్చన్నాయుడు, కొల్లు రవీంద్ర, ఐదు నియోజకవర్గాల మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.







## కలిసి పని చేద్దాం

### ◆మీడియాతో ఎమ్మెల్యే శిరీష

రంపచోడవరం, (చైతన్యరథం): డివిజన్ పరిధిలోని ఏడు మండలాల మీడియా మిత్రుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ దంపతులు పాల్గొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ముందుగా రంపచోడవరం డివిజన్ ఏడు మండలాల ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీష, విజయభాస్కర్ మాట్లాడుతూ మీడియా మిత్రులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ దంపతులు నూతన సంవత్సర క్యాలెండర్‌లను, స్వీట్లను సమావేశానికి వచ్చిన మీడియా మిత్రులకు స్వహస్తాలతో అందించారు. ముఖ్యంగా మీడియా మిత్రులందరూ మన ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వామ్యం అయి అందరం కూడా ఒక కుటుంబంలా కలిసిమెలిసి ఉండాలని మీడియా మిత్రులను ఉద్దేశించి ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ దంపతులు మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంపచోడవరం డివిజన్ పరిధిలో ఏడు మండలాల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.





కోనసీమ అంబేద్కర్ జిల్లా గన్నవరం నియోజకవర్గంలోని పి గన్నవరం హైస్కూల్‌లో జూనియర్ కాలేజీ అదనపు తరగతి గదులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, నియోజకవర్గం టీడీపీ కన్వీనర్ నామన రాంబాబు, కూటమి నాయకులు

## అలరించిన రంగవల్లులు

### ◆ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

### ◆ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

రాజమహేంద్రవరం(చైతన్యరథం):ప్రజలంతా సుఖ సంతోషాలతో గడపాలన్నదే కూటమి ప్రభుత్వ సంకల్పమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక 2వ డివిజన్‌లో సంక్రాంతి సందర్భంగా రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు ఉల్లాసంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన సదరు డివిజన్‌లో మహిళలు వేసిన ముగ్గులను చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా మహిళలు, యువతులను ఉత్సాహ పరచాలనే ఉద్దేశంతో ప్రతి ఏడాది తాము ఈ ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలకు ఈ నెల 11వ తేదీన పుష్కరాల రేవు వద్ద నిర్వహించే సంక్రాంతి సంబరాల్లో బహుమతులు అందచేస్తామన్నారు. అనంతరం పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.









## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

చాగల్లు, (చైతన్యరథం): పశ్చిమ గోదావరి జిల్లా చాగల్లు మండలంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరయిన పది మంది లబ్ధిదారులకు రూ. 5,95,655/- ల చెక్కులను కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు. లబ్ధిదారుల్లో

1. అన్నమరెడ్డి చౌదరి రావు, చంద్రవరం రూ. 93,226/-, 2. కొండేపాటి సరోజిని, కలవపల్లి రూ. 1,25,000/-, 3. కంటిపూడి అమ్మిరాజు, మల్లవరం రూ. 44,665/-4. కొత్తూరి చక్రి, కుంకుడుమిల్లి రూ. 45,800/-5. షేక్ వల్లింభి, మార్కొండపాడు రూ. 38,153/-6. అతుకూరి సత్యనారాయణ, నందిగంపాడు రూ. 66,800/-7. తాళ్లూరి శివరామ కృష్ణ, నెలటూరు, రూ.



25,082/-8. మానేపల్లి సాయి కుమార్, నెలటూరు, 99,508/-9. తద్రు అరుణ్ కుమార్, ముప్పవరం, 25,735/-10. దాపర్తి సుబ్బలక్ష్మి, ముప్పవరం రూ. 31,687/- ఉన్నారు.





# సీఎం చంద్రబాబు సంకల్పం బలమైనది

◆దేవుడి సహకారం మెండుగా ఉంది

◆ఎంపీ కేశినేని శివనాథ్

◆సీఎంకు ఘనంగా స్వాగతం

విజయవాడ(చైతన్యరథం): తూర్పు నియోజకవర్గం పటమటలోని గణపతి సచ్చిదానంద ఆశ్రమంలో దత్త క్షేత్ర నాద యాత్ర - 2025, పరివార నివాస సముదాయ భవన ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుహాజరయ్యారు. దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, కలెక్టర్ లక్ష్మిశ, వీఎంసీ కమీషనర్ ధ్యానచంద్రతో కలిసి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ స్వాగతం పలికారు. అనంతరం సీఎం చంద్రబాబు నాయుడుతో కలిసి మరకత రాజరాజేశ్వరి దేవిని దర్శించుకున్నారు.

ఈ సమావేశం అనంతరం ఎంపి కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు సంకల్పానికి ప్రజల అండదండలతో పాటు ఆ భగవంతుడి ఆశీస్సులు ఉన్నాయన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో స్వర్ణాంధ్ర -2047 విజన్ సాకారానికి కూడా ఆ భగవంతుడి ఆశీస్సులు వుంటాయని ఎంపి కేశినేని శివనాథ్ అభిప్రాయపడ్డారు.



# యువతకు ఉద్యోగ భద్రత కల్పించాలి

◆చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత సూచన

మచిలీపట్నం, (చైతన్యరథం): కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మచిలీపట్నంలో నిర్వహించిన యువ కెరటాలు కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖా మంత్రి ఎస్ సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర యువతకు ఉద్యోగ భద్రత కల్పించడమే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంలో భాగంగా ప్రతి ఇంటి నుంచి ఒకరిని వ్యాపారవేత్తగా తీర్చిదిద్దడమే సీఎం చంద్రబాబు సంకల్పమన్నారు. ఎంఎస్ఎంఈలు, కార్పొరేషన్ల ద్వారా యువతకు ఆర్థిక చేయూతనిచ్చి యూనిట్లు ఏర్పాటు చేయబోతున్నామన్నారు. యువతకు అండగా నిలుస్తున్న కొల్లు ఫౌండేషన్‌కు అభినందనలు తెలిపారు. సావిత్రిబాయి పూలేకు ఘన నివాళులర్పించారు.





# న్యాయం కోసం జగన్‌తో పోరాడాం

◆ విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే ఉమామహేశ్వరరావు స్పష్టీకరణ

విజయవాడ, (చైతన్యరథం): విజయవాడ 27వ డివిజన్ సాంబమూర్తి రోడ్ దుర్గాపురంనూతనంగా నిర్మించిన రజక కళ్యాణ మండపాన్ని ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వర రావు ప్రారంభించారు. ముందుగా పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం రిబ్బన్ కట్ చేసిన బొండా ఉమామహేశ్వర రావు మీడియాతో మాట్లాడారు. 2014 నుండి 2019 వరకు తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఈ ప్రాంతంలోనే రజక కళ్యాణ మండప నిర్మాణం జరిగిందన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం స్వార్థపూరిత ఆలోచనతో ఈ కళ్యాణ మండపాన్ని మార్చిన కూడా తాము ప్రతిపక్షంలో ఉండగానే అనేక విధాలుగా పోరాటాలు చేసి , తమ మీద కేసులు పెట్టించుకున్న అంశాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 2024లో తిరిగి అధికారంలోకి రాగానే ఈ రజక కళ్యాణ మండపాన్ని ప్రారంభించడం చాలా ఆనందదాయకంగా ఉందని సంతోషాన్ని వ్యక్తం చేశారు, ఆనాడు 2014 నుండి 2019 వరకు రజకులకు తాను గాని ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనేక రకాలైన అవకాశాలు కల్పించిన పరిస్థితిని ఈ సందర్భంగా వివరించారు. ఈ రజక కళ్యాణ మండపాన్ని పై ఫ్లోర్ కూడా ఏర్పాటు చేసి, ఒక ఫ్లోర్లో భోజనాలు, మరొక ఫ్లోర్లో వేడుకలు నిర్వహించే విధంగా దీనిని తీర్చిదిద్దుతానన్నారు. దీనికి ఆర్థిక సౌలలంజన కల్పించడమే తన లక్ష్యమె కాకుండా చేతివృత్తులను ప్రోత్సహిస్తామని, బ్యాంకు రుణాలు ఇప్పించడం విధంగా చర్యలు తీసుకుంటామని భవిష్యత్తులో రజకులు నియోజకవర్గం లో ఉన్నటువంటి వారందరికీ కూడా తాను అండదండగా ఉంటానని ఈ సందర్భంగా తెలియజేశారు.

టిడిపి రాష్ట్ర కార్యదర్శి డివిజన్ ఇంచార్జ్ నవనీతం సాంబశివరావు, డివిజన్ అధ్యక్షులు కొండపల్లి రూప్ కుమార్, బేవర వెంకట్రావు, కాకినాడ రామారావు, వల్లూరి మధుసూదనరావు, భవిరి సింహాచలం, మంటాడ శివ, మల్లంపల్లి సురేష్ బాబు, మాచర్ల గోపి, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు...



# సమస్యలు పరిష్కరించండి

◆సీసీఎల్ఏకు ఎమ్మెల్యే కొలికపూడి వినతి

తిరువూరు, (చైతన్యరథం): తన నియోజకవర్గంలోని రెవిన్యూ సమస్యలు పరిష్కరించాలని తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు సీసీఎల్ఏ కమిషనర్‌ను కోరారు. శుక్రవారం మంగళగిరి సీసీఎల్ఏ కార్యాలయములో జరిగిన రెవెన్యూ రివ్యూ మీటింగులో కొలికపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం రెవెన్యూ మినిస్టర్ అనగాని సత్యప్రసాద్‌ను కలిశారు. తిరువూరు నియోజకవర్గంలో వున్న రెవెన్యూ భూమి సమస్యలు, రెడ్ మార్క్ పెట్టిన భూముల గురించి వివరిస్తూ వినతి పత్రం అందించి సత్వరమే పరిష్కారం కల్పించాలని కోరారు. అనంతరం అదే సమావేశానికి వచ్చిన డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు.

# సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం

◆ ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య నివాళి

జగ్గయ్యపేట, (చైతన్యరథం): సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరామ్‌తాతయ్య పట్టణంలో కమల సెంటర్ వద్ద సావిత్రిబాయి పూలే విగ్రహానికి స్థానిక నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ భారతదేశంలోని తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీ బాయి పూలే అని అన్నారు. సమాజంలో అసమానతల మీద అలుపెరగని పోరాటం చేసి భారతదేశం సామాజిక వ్యవస్థలో అణగారిన వర్గాలకు విద్య నిషేధించబడిన కాలంలో విద్య యొక్క ప్రాముఖ్యతను గుర్తించి తన భర్త మహాత్మా జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడిచి నిమ్న జాతుల విద్యార్థులకు చదువు నేర్పిన మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, కౌన్సిలర్స్ కన్నెబోయిన రామలక్ష్మి, పేరం సైదేశ్వర రావు, సంగెపు బుజ్జిబాబు,గొట్టే నాగరాజు,ఇర్రి నరసింహారావు, సామినేని మనోహర్, నకిరకంటి వెంకట్, దువ్వల రామకృష్ణ మరియు నాయకులు మల్లెల కొండ, వేదులపూరి సైదా, గెల్లా వైకుంఠేశ్వరరావు, కర్ల జోజి, కోటగిరి సుధాకర్, పునుగుపాటి పుల్లారావు, ఇనుపనూర్తి రాజు, పున్న ఉపేంద్ర, తాండవ కృష్ణ, కొర్రకూటి రాఘవ, మొగిలి శ్రీనివాసరావు, కర్నాటి రమేష్, దగ్గుపాటి శ్రీను, తూమాటి కృష్ణ, ముత్యాల శేషు తదితరులు పాల్గొన్నారు.







# నందిగామ ప్రభుత్వాసుపత్రిని అభివృద్ధి చేయాలి

◆ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు

ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య విజ్ఞప్తి

నందిగామ (చైతన్యరథం): నందిగామ మున్సిపాలిటీలోని ప్రభుత్వాసుపత్రిని అభివృద్ధి చేయాలని ఆరోగ్య కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖ ఎన్టీఆర్ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య విజ్ఞప్తి చేశారు. వెలగపూడి సచివాలయంలో శుక్రవారం ఆమె మంత్రిని కలసి ప్రభుత్వాసుపత్రి అభివృద్ధిపై చర్చించారు. ప్రస్తుతమున్న డివిఆర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (ప్రభుత్వ ఆసుపత్రి) ప్రదేశంలో వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణం చేపట్టాలని కోరారు.

# సింగరాయకొండ ఇనాం సమస్య పరిష్కరిస్తా

◆నూకసానికి మంత్రి అనగాని హామీ

◆సీసీఎల్‌ఏలో రెవిన్యూ సమీక్ష



మంగళగిరి, (చైతన్యరథం): ఏపీఐఐసీ కార్యాలయంలో గౌరవ రెవెన్యూ శాఖామాత్యులు అనగాని సత్యప్రసాద్ అధ్యక్షతన రెవెన్యూ సదస్సు శుక్రవారం జరిగింది. ఈ సదస్సులో ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ సింగరాయకొండ ప్రజలు ఇనామ్ ల్యాండ్ పేరుతో ఎదుర్కొంటున్న సమస్యలను సదస్సు దృష్టికి తీసుకెళ్ళారు. సుమారు 50 సంవత్సరాల క్రితమే భూములు కొనుక్కొని, ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న వారిని ఇబ్బంది పెట్టడం తగదన్నారు. వారి స్థలాల్లో , అవి దేవాదాయ శాఖకు సంబంధించిన పేరుతో సదరు భూములు రిజిస్ట్రేషన్ కాకుండా అనేక అడ్డంకులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ విషయమై గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు దృష్టికి 2016లో తీసుకెళ్ళామన్నారు. స్పందించిన ముఖ్యమంత్రి 2019 ఫిబ్రవరి 24న ఇనాం భూముల సమస్య పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేశారన్నారు. ఇనాం చట్టాన్ని సవరిస్తూ ఒక ఆర్డినెన్స్ జారీ చేశారన్నారు. అయితే తిరిగి టీడీపీ అధికారంలోకి రాకపోవడం వల్ల సింగరాయకొండ ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. దీనిపై పవన్ పత్యేక దృష్టి పెట్టాలన్నారు. కష్టపడి చెమటోడ్చి, రూపాయి రూపాయి కూడా పెట్టుకుని, అవసరమైన చోట అప్పులు తెచ్చుకొని, వేల రూపాయలు పెట్టి 50 సంవత్సరాల క్రితమే కొనుగోలు చేసిన భూములకు రిజిస్ట్రేషన్ సౌకర్యం లేకుండా, ఇబ్బందులు పడుతున్న సింగరాయకొండ ప్రజలను మానవతా దృక్పథంతో ఆదుకోవాలని కోరారు. అవసరమైతే తిరిగి, చట్ట సవరణ చేసి, సింగరాయకొండ ప్రజలను ఇనాం భూముల సమస్యను పరిష్కరించాలని కోరారు. స్పందించిన మంత్రి అనగాని సత్య ప్రసాద్ స్పందిస్తూ , తక్షణం సింగరాయకొండ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, రెవిన్యూ సదస్సులో హామీ ఇచ్చారు. ఎవరు కూడా తన దృష్టికి తీసుకురాకపోయినప్పటికీ, సమస్యను అర్థం చేసుకున్న సింగరాయకొండ మండల వాసి, నిత్యం ప్రజల సమస్య మీద అలుపెరుగని పోరాటం చేసే బలహీనవర్గాల నాయకుడు డాక్టర్ నూకసాని బాలాజీ ఈ సమస్యపై మాట్లాడటం నిజంగా సింగరాయకొండ ప్రజల అదృష్టం. వారిని సంప్రదించినా సంప్రదించకపోయినా, తనంతట తానుగా సింగరాయకొండ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను రెవెన్యూ సదస్సు దృష్టికి తీసుకువచ్చి దానికి పరిష్కారం కోసం కృషి చేయడం పట్ల సింగరాయకొండ మండల ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.




# అట్టహాసంగా నారాయణ స్పోర్ట్స్ మీట్ ప్రారంభం

◆దేశం గర్వించదగ్గ క్రీడాకారులుగా ఎదగాలి

◆విద్యార్థులకు చదువుతోపాటు మానసిక ఉల్లాసం అవసరం

◆ సూపరింటెండెంట్ డాక్టర్ బసిరెడ్డి హరి ప్రసాద్ రెడ్డి

నెల్లూరు సిటీ (చైతన్యరథం): నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు జరగనున్న నారాయణ స్పోర్ట్స్ మీట్ 2025 శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమైంది. నారాయణ మెడికల్ కళాశాల గ్రౌండ్స్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిలుగా నారాయణ మెడికల్ కళాశాల సూపరిండెంట్ డాక్టర్ బసిరెడ్డి హరిప్రసాద్ రెడ్డి, నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఏజీఎం రవి వర్మ, ఆర్ ఓ ఆదిశేషయ్య తదితరులు హాజరై జ్యోతి ప్రజ్వలనతో స్పోర్ట్స్ మీట్ ను లాంచనంగా ప్రారంభించారు, ముందుగా విద్యార్థుల హర్షద్వానాల మధ్య జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు, జండా వందనం మార్చ్ ఫాస్ట్ వంటి కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. సందర్భంగా డాక్టర్ బసిరెడ్డి హరి ప్రసాద్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు విద్యార్థుల మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరమన్నారు

వారిలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు వారి పిల్లలను ఆ దిశగా ప్రోత్సహించాలని సూచించారు. ప్రత్యేకించి నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ దేశానికి మంచి మేధావులను అందించడంతోపాటు క్రీడాకారులు కూడా అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఏజీఎం రవి వర్మ మాట్లాడుతూ మూడు రోజులపాటు జరిగే ఈ స్పోర్ట్స్ మీట్లో జిల్లాలోని తమ పాఠశాలలకు చెందిన అనేక మంది విద్యార్థులు తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించనున్నారు. నెల్లూరు బుచ్చిరెడ్డిపాలెం కోవూరు తదితర ప్రాంతాలలో ఆరు పాఠశాలల నుండి 1200 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగిందన్నారు. ఆర్ఐ ఆదిశేషయ్య మాట్లాడుతూ నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ప్రోత్సాహంతో స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు,చివరి రోజు ముఖ్య అతిథుల చేతుల మీదుగా వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్స్, పిఈ టీలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సావిత్రి బాయి పూలే ఆశయాలు సాధించాలి

◆ నివాళులర్పించిన టీడీపీ నేతలు




గిద్దలూరు (చైతన్యరథం):భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే గారి జయంతి సందర్భంగా పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీ ముత్తుముల అశోక్‌రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని అన్నారు. స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని వివరించారు. స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన నాయకి, గొప్ప రచయిత్రి, స్త్రీ పురుషులు కులమతాలకతీతంగా విద్యనభ్యసించడం సహజమైన హక్కుగా ఉంటుందని చాటి చెప్పారన్నారు. అందుకే అందరూ చదవాలని, అందరూ సమానంగా బ్రతకాలని అనునిత్యం తపించిన సామాజిక విప్లవ మాతృమూర్తి స్వర్గీయ సావిత్రిబాయి పూలే అని ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, కౌన్సిలర్లు బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్,దేమా శ్రీరాములు, లొక్కు రమేష్, షేక్ పెద్దవలి, గర్రె సుబ్బారావు, షేక్ శేక్షావలి, గడ్డం భాస్కర్ రెడ్డి, మరియు ఓబిలిబోయిన వెంకటయ్య, గోపాల్ రెడ్డి, బైలడుగు బాలయ్య, కర్నాటి రామసుబ్బారెడ్డి, చంద్రశేఖర్, దూదేకుల దస్తగిరి, బొర్రా రాఘవేంద్ర యాదవ్, వేములపాటి చంటి, షేక్ పెద్దభాష, బద్రి భాష, సయ్యద్ రసూల్, గుర్రం దానియేలు, పానుగంటి ఇజ్రాయిల్, వేములపాటి చంటి, గిద్దలూరు మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

# ఇదీ.. బొజ్జల దాతృత్వం

◆విద్యార్థి పాదాభివందనం


శ్రీకాళహస(చైతన్యరథం): శ్రీకాళహస్తిలోని ఆర్‌పిబిఎస్ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన జిల్లా మెగా సైన్స్ ప్రదర్శనలో ఆర్పీబీఎస్ జడ్పీ బాయ్స్ హై స్కూల్‌లో ఏడవ తరగతి చదువుతున్న ప్రత్యేక ప్రతిభావంతుడైన చరణ్ విద్యార్థి శివుని ధ్యానం చేస్తూ అత్యంత అద్భుతంగా నృత్యం చేశాడు, నృత్యాన్ని తిలకించిన స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ ఆ చిన్నారి నృత్యాన్ని చూసి ఆనందం వ్యక్తం చేశారు, అద్భుతంగా నృత్యం చేశాడంటూ ఆ విద్యార్థిని అతనికి ప్రశంసా పత్రంతో పాటు సైన్స్ ఎగ్జిబిషన్ చెందిన చిత్రపటాన్ని బహూకరించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న చరణ్ అనే విద్యార్థి తను ఓ ప్రత్యేక ప్రతిభావంతుడైన, అతను మనోధైర్యంతో నేడు శివుని ప్రార్థిస్తూ అతను చేసిన నృత్యం తనను ఆకట్టుకుందని, ఇంతటి ప్రతివఉన్న చరణ్ కు అతనికి కావాల్సిన ఆర్థిక సహాయంతో పాటు, అతని విద్యాభ్యాసానికి కావలసిన పూర్తి ఖర్చు తనే భరిస్తానని ఆ విద్యార్థిని ఆ చిన్నారి విద్యార్థిని ఆశీర్వదించారు. బొజ్జల బృందమ్మ అతనికి విద్యాభ్యాసానికి కావాల్సిన పూర్తి సహాయం చేస్తానని తెలియజేయడంతో ఆ విద్యార్థి ఆనందంతో కన్నీరు కారుస్తూ ఆమెకు పాదాభివందనం చేశాడు. తనను తన ప్రతిభను గుర్తించినందుకు ఆమెకు అతను కృతజ్ఞతలు తెలియజేశాడు.



# ఆరోగ్య శాఖకు అవినీతి జబ్బు

◆పేదోడికి దూరమైన ప్రభుత్వ వైద్యం

◆నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల



నెల్లూరు, (చైతన్యరథం): గత వైసీపీ పాలనలో ఆరోగ్య శాఖ, అనారోగ్య శాఖగా మారిందని ప్రభుత్వ వైద్యం, పేదోడికి దూరం అయిందని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కోవూరు లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం మారి ఏడు నెలల అయినా, ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది పనితీరులో పెద్దగా మార్పు రాలేదన్నారు. కొంత మంది వైద్యులు బాగా పనిచేస్తున్నప్పటికీ, ఎక్కువ మంది సరిగా పనిచేయడం లేదన్నారు. ఉదయం 9 గంటలకు వచ్చి థంబ్ వేసి కొద్ది సేపు ఉండి వెళ్లిపోతున్నారు. మరలా సాయంత్రం 4 గంటలకు వచ్చి థంబ్ వేస్తున్నారన్నారు. కొన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో జనన మరణ ధృవీకరణ పత్రాలకు పేదల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌ను ప్రక్షాళన చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి, కలెక్టర్లు ప్రభుత్వ హాస్పిటల్స్‌ను ఆకస్మికంగా తనిఖీ చేస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయన్నారు. 2014 నుండి 2019 వరకూ అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హయంలో నారా చంద్రబాబు నాయుడు చొరవతో రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్స్‌ను పెద్దఎత్తున అభివృద్ధి చేశారన్నారు. పేదలకు ప్రభుత్వ హాస్పిటల్స్‌లో మెరుగైన వైద్యం అందించారన్నారు. 2019 నుండి 2024 మధ్యలో వైసీపీ పాలనలో ఆరోగ్య శాఖ, అనారోగ్య శాఖగా మారిందన్నారు. ప్రభుత్వ వైద్యం పేదోడికి దూరం అయిందన్నారు.

గత ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రంలో వైద్య వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారి 7 నెలలు అయినా ఇంకా వైద్యుల పనితీరులో మార్పు రాలేదన్నారు. ప్రభుత్వ వైద్య సేవల్లో ఉన్న లోపాలను అధిగమించి, పేదలకు మంచి వైద్యం అందించాలని కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నప్పటికీ, కొంత మంది వైద్యుల పనితీరు వల్ల అది సాధ్యం కావడం లేదన్నారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌పై రోగుల్లో విశ్వాసం పెరగలన్నా, అక్కడ జరుగుతున్న లోపాలను అధిగమించాలన్నా కలెక్టర్లు, డీఎంహెచ్‌ఓలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తున్నప్పటికీ కొంత మంది వైద్యులు వ్యవహార శైలి వల్ల రోగులు తమకు ఆర్థిక స్తోమత లేకపోయినా ప్రైవేటు ఆసుపత్రులకు వెళుతున్నారన్నారు. ప్రభుత్వ హాస్పిటల్స్ ను ప్రక్షాళన చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యమంత్రి, ఆరోగ్య శాఖ మంత్రి ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రభుత్వ వైద్యం పేదోడికి దగ్గరయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

# వ్యవసాయ రంగం వైపు కూడా యువత నడవాలి

◆విద్యా వైజ్ఞానిక సదస్సులో ఎమ్మెల్యే పరిటాల సునీత

◆ఆరుగురు విజేతలకు రూ.లక్ష ప్రకటించిన ఎమ్మెల్యే

◆రాప్తాడు మోడల్ స్కూల్ అభివృద్ధికి ఎంపీ అంబికా రూ.5 లక్షల నిధులు



రాప్తాడు (చైతన్యరథం): చదువంటే కేవలం ఇంజనీరింగ్, మెడిసిన్ మాత్రమే కాదని.. ఇంకా చాలా రంగాల్లో రాణించే అవకాశం ఉందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గ కేంద్రం సమీపంలోని మోడల్ పాఠశాలలో రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ, పరిశోధన శిక్షణా సంస్థ, సమగ్రశిక్ష వారు నిర్వహించిన అనంతపురం జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, ఎమ్మెల్సీ మంగమ్మ, డీఈఓ, డిప్యూటీ డీఈఓ, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో నిర్వహించిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శన విజేతలుగా నిలిచిన మండలానికి ముగ్గురు చొప్పున ఇక్కడ ప్రదర్శనలు నిర్వహించారు. వీరిలో 6మంది విజేతలకు ప్రకటించారు. ఈ 6మందిలో ఇద్దరు రాష్ట్ర స్థాయికి వెళ్లే అవకాశం ఉంటుంది. విద్యార్థులు ఏర్పాటు చేసిన నమూనాలను ఎమ్మెల్యే సునీత అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 6మంది విజేతలను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్టు తెలిపారు. ఏదైనా పోటీల్లో పాల్గొంటే మన శక్తి మేర కష్టపడి మన ప్రతిభ చూపాలని అన్నారు. జయాపజయాలు వస్తుంటాయి పోతుంటాయని.. కానీ పట్టుదల, శ్రమను మాత్రం విస్మరించవద్దన్నారు. ఒకప్పుడు తాను అనుకోని పరిస్థితుల్లో రాజకీయాల్లోకి వచ్చానని.. ఆరోజు భర్తను కోల్పోయి, పిల్లలు కూడా ఇబ్బందులు పడుతూ కఠినమైన పరిస్థితుల్ని చూశానన్నారు. అప్పుడు కష్టాలు తట్టుకున్నాను కాబట్టే ఈ రోజు నిలబడ్డానన్నారు. మరోవైపు విద్యార్థులు చదువుతో పాటు ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంచుకోవాలని సూచించారు.

ఏదో కష్టపడి చదివితే సాఫ్ట్‌వేర్ ఇంజనీరో, డాక్టరో కావచ్చున్న అభిప్రాయం చాలా మందిలో ఉందన్నారు. చదువంటే అవి రెండే కాదని.. ఇంకా చాలా రంగాల్లో రాణించే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా వ్యవసాయం గురించి మనం తినే తిండి గింజలు ఎలా వస్తాయో కూడా యువతకు తెలియకుండా పోతోందన్నారు. అందుకే వ్యవసాయం రంగం గురించి ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. వ్యవసాయంలో రాణిస్తే.. ఉన్నత ఉద్యోగాల కంటే ఎక్కువ సంపాదించవచ్చన్నారు.

విద్యా వైజ్ఞానిక సదస్సులో గెలుపొందిన 6మంది విద్యార్థులకు పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ తరుపున లక్ష రూపాయలు అందిస్తున్నట్టు ఎమ్మెల్యే సునీత తెలిపారు. మోడల్ స్కూల్లో నెలకొన్న సమస్యల్ని ఉపాధ్యాయులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. కాంపౌండ్ వాల్, సీసీ రోడ్డు, కారిడార్లో కొత్తగా బండలు వేయించడం, ఆట స్థలం చదును చేయించడం, హాస్టల్ రూములు, టాయిలెట్స్ రిపేరు వంటివి ఉన్నాయన్నారు. పాఠశాలకు అవసరమైన నిధులు కేటాయించాలని జిల్లా కలెక్టర్‌తోపాటు ఎంపీ అంబికాను కోరగా.. ఆయన వెంటనే ఎంపీ ల్యాడ్స్ నుంచి 5లక్షలు రూపాయలు ప్రకటించారు. ఎంపీకి ఎమ్మెల్యే సునీత ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.



## మడకశిర నుంచి శ్రీశైలానికి రెండు కొత్త బస్సులు

◆ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

మడకశిర (చైతన్యరథం): ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు అన్నారు. స్థానిక వైయస్సార్ కూడలిలో మడకశిర డిపోకు కేటాయించిన రెండు బస్సులను శుక్రవారం ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాట్లాడుతూ ఇకనుండి రెండు నూతన బస్సులను శ్రీశైలానికి నడుపుతారన్నారు. మడకశిర నుంచి శ్రీశైలానికి వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం బస్సులను కేటాయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్‌కు ఘనంగా వీడ్కోలు



కడప (చైతన్యరథం): కేంద్ర శాస్త్ర సాంకేతిక, భౌగోళిక శాస్త్ర మంత్రి జితేంద్ర సింగ్ జిల్లాలో పర్యటన ముగించుకొని శుక్రవారం ఉదయం రేణిగుంట విమానాశ్రయానికి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి ఘనంగా వీడ్కోలు పలికారు. జిల్లా కలెక్టర్‌తో పాటు కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి, కడప ఆర్డీవో జాన్ ఇర్వీన్, మున్సిపల్ కమిషనర్ మనోజ్‌రెడ్డి, మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ ఇమ్రాన్, ఇన్‌ఛార్జి సీపీవో హాజరతయ్య, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులురెడ్డి పలువురు నేతలు వీడ్కోలు పలికారు.

## మహిళాలోకానికి ఆదర్శం సావిత్రిబాయి పూలే

◆కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి నివాళి

కడప (చైతన్యరథం): మహిళలందరికీ ఆదర్శం సావిత్రి భాయి పూలే అని కడప ఎమ్మెల్యే ఆర్ మాధవీరెడ్డి అన్నారు . శుక్రవారం నగరంలోని ఓల్డ్ రిమ్స్ వద్ద గల బీసీ భవన్ లో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే 193వ జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళాభ్యున్నతి కోసం పాటుపడిన గొప్ప సంఘ సంస్కర్త, కవియిత్రి సావిత్రి భాయి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, జిల్లా అధ్యక్షుడు రెడ్డెప్పగారి శ్రీనివాస రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## స్త్రీ విద్యపై గళమెత్తిన సావిత్రిబాయి పూలే

◆అనంతపురం టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ స్పష్టీకరణ

అనంతపురం (చైతన్యరథం): మొట్టమొదటిసారిగా స్త్రీ విద్యపై గళమెత్తిన ఉద్యమకారిణి, ఆదర్శ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో సావిత్రిభాయి జయంతి వేడుకలు నిర్వహించి, ఘనంగా ఆమెకు పార్టీ నాయకులు నివాళులర్పించారు. అనంతరం వెంకటశివుడు యాదవ్ మాట్లాడుతూ, కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి, అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమించిన సావిత్రిబాయి స్ఫూర్తి మనకు ముఖ్యంగా ఈ తరానికి ఆదర్శం అని అన్నారు. ఆనాటి కట్టుబాట్లను కాదని 1848లోనే సావిత్రిబాయి పూలే పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించడం అసామాన్య విషయం అని వెంకటశివుడు యాదవ్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, ఏపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, శింగనమల ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవ రెడ్డి, ఏపీ క్రిస్టియన్ అధ్యక్షులు ఈటే స్వామిదాస్, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు, జిల్లా పార్టీ కమిటీ సభ్యులు సరిపూటి రమణ, కృష్ణకుమార్, నారాయణస్వామి యాదవ్, పార్టీ నాయకులు కురుమ నారాయణస్వామి, డాక్టర్ లక్ష్మీప్రసాద్, గోనుగుంట్ల శ్రీనివాసలు, సిరిసలా రాంబాబు, పవన్‌కుమార్, గొర్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ యువనేత రితీష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

◆విద్యార్థులకు స్వీట్లు, పండ్లు పంపిణీ

◆వెయ్యి మందికి అన్నదానం



బద్వేల్ (చైతన్యరథం): బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తనయుడు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త రితీష్‌రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అట్లూరు మండల ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య మాట్లాడుతూ రితీష్‌రెడ్డి దివంగత మంత్రి వీరారెడ్డి ఆశయాలకు వారసుడిగా, తాతకు తగ్గ మనవడిగా బద్వేల్ నియోజకవర్గం ప్రజలతో కీర్తింపబడుతున్నారని అన్నారు. రాష్ట్రంలోనే అతి పెద్ద దళిత కాలనీ కుంభగిరి ఎస్ వెంకటాపురం కాలనీ పార్టీ కార్యాలయంలో బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ప్రజా నాయకుడు, అట్లూరు మండలం ప్రముఖ క్రియాశీల నాయకులు శ్రీనివాసులు రెడ్డి, యువ నాయకుడు రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు వారి సహకారంతో బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త రితీష్ రెడ్డిపుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాల్లోకి అడుగుపెట్టిన పుష్కర కాలంలోనే నియోజకవర్గ సమన్వయకర్త స్థాయికి ఎదిగి యువ నాయకుడు రితీష్ రెడ్డి క్రమశిక్షణ మనందరికీ ఆదర్శనీయమని తెలిపారు. కరోనా మహమ్మారి ప్రజల ప్రాణాలను హరిస్తున్న సమయంలో వీరు అందించిన సేవలు మూడో కంటికి కూడా తెలియదని చెప్పారు. బిజివేముల వీరారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు విద్యను, పేదలకు ఆహారం పంపిణీ ఏర్పాట్లు సేవాగుణం సొంతమన్నారు. అనంతరం 20 కేజీల భారీ కేక్ కట్ చేసి కూటమి నేతలు ఒకరికొకరు తినిపించుకుని రితీష్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సుమారు 1000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కుంభగిరి, ఎస్ వెంకటాపురం దళిత కాలనీల , కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలలో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు పండ్లు, స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వరికుంట సర్పంచ్ రమణ, కూటమి నాయకులు లక్కిరెడ్డి నారాయణరెడ్డి, రఘురాం రెడ్డి, పోతిరెడ్డికృష్ణారెడ్డి, బోవిల్ల అప్పి రెడ్డి గారి నరసింహారెడ్డి , యువ నాయకుడు గురు ప్రసాద్ రెడ్డి, మద్దిక పుల్లారెడ్డి, కోడి కొత్తల శివ, మరో యువ నాయకుడు కోటపాటి పెంచలయ్య, చండువాయి పరశురాముడు, పాల చించిరెడ్డి, నవీన్ రెడ్డి, మల్లెం కొండయ్య, వేణు, మట్లీ ఈశ్వర్ రెడ్డి, పోతపి నరసింహ, కాసల టైలర్ ఐవారయ్య, ఎల్లయ్య తదితర నేతలు పాల్గొన్నారు.

# ఢిల్లీలో పేదలకు నాలుగు కోట్ల ఇళ్లు నిర్మించాం

◆నాకేమీ అద్దాల మేడ లేదు..

◆అరవింద్ కేజ్రీవాల్‌పై నరేంద్ర మోదీ చురకలు

న్యూఢిల్లీ: నేనూ అద్దాల మేడ కట్టుకోగలను.. కానీ దేశంలో ఎక్కడా నాకు సొంత ఇల్లు లేదు.. పేదలకు నాలుగు కోట్ల ఇళ్లు నిర్మించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఇళ్ల విషయమై ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిశిత విమర్శలు చేశారు. దేశ రాజధానిలోని 4 కోట్ల మంది ప్రజలకు నివాస గృహాలు కల్పించడం ద్వారా సొంతింటి కలను తాము సాకారం చేశామని, తన కోసం ఒక్క ఇల్లు కూడా కట్టుకోలేదని, తాను కూడా 'శీష్ మహల్' కట్టగలనని ప్రధాని అన్నారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో కేజ్రీవాల్ నివసించిన విలాసవంతమైన భవనం 'శీష్ మహల్' కొద్దికాలంగా వార్తల్లో ప్రముఖంగా ఉంది.



అశోక్ విహార్ రామ్‌లీలా మైదానంలో శుక్రవారం జరిగిన సమావేశంలో నరేంద్ర మోదీ మాట్లాడుతూ, భారతదేశం ఈరోజు రాజకీయ, ఆర్థిక సుస్థిరతకు ఒక నిదర్శనంగా నిలిచిందని, 2025లోనూ ప్రపంచ దేశాల్లో భారతదేశ స్థానం మరింత బలపడనుందని చెప్పారు. ప్రపంచంలోనే అతిపెద్ద మ్యాన్యుఫ్యాక్చరింగ్ కేంద్రాల్లో ఒకటిగా ఈ ఏడాది భారతదేశం నిలువనుందని అన్నారు. ఈరోజు ఢిల్లీకి గుర్తుండిపోయే రోజని, గృహ, మౌలిక వసతుల, విద్యారంగాల్లో గుణాత్మక మార్పులు తెచ్చే ప్రాజెక్టులతో నగర అభివృద్ధి వేగవంతమవుతుందని తెలిపారు.

"ఈ రోజు ఇక్కడకు వచ్చినప్పుడు ఎన్నో పాత జ్ఞాపకాలు గుర్తొస్తున్నాయి. ఇందిరాగాంధీ నియంతృత్వానికి వ్యతిరేకంగా యావద్దేశం పోరాడుతున్నప్పుడు నాలాంటి ఎందరో అజ్ఞాతంలో ఉండి ఉద్యమించారు. ఇదే అశోక్ విహార్‌లో జీవనం సాగించాను" అని మోదీ తెలిపారు. దీనికి ముందు రూ.4500 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలను మోదీ ప్రారంభించి, శంకుస్థాపన చేశారు. అశోక్ విహార్‌లోని స్వాభిమాన్ అపార్ట్‌మెంట్‌లో ఇన్-సిటు స్లమ్ రిహాబిలేషన్ ప్రాజెక్టు కింద మురికివాడల కోసం నిర్మించిన కొత్త ఫ్లాట్లను ప్రధాని సందర్శించారు.



# వందే భారత్ స్లీపర్ సూపర్!

◆గంటకు 180 కిలోమీటర్ల వేగం

న్యూఢిల్లీ: దేశంలో మొట్టమొదటిసారిగా వందే భారత్ స్లీపర్ రైళ్లను పట్టాలు ఎక్కించేందుకు రైల్వే శాఖ ముమ్మర కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగానే రైలు వేగాన్ని క్రమక్రమంగా పెంచేందుకు పలు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షల్లో రైలు గరిష్ఠంగా గంటకు 180 కిలోమీటర్ల వేగాన్ని అందుకున్నట్లు తెలిసింది. ఈమేరకు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఓ వీడియోను షేర్ చేశారు.

వందే భారత్ స్లీపర్ రైలు గంటకు 180 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లింది. అంత వేగంలోనూ రైల్లో సీటు వద్ద ఉన్న ట్రేపై పెట్టిన గ్లాసులో చుక్క నీరు కూడా కింద పడకపోవడం విశేషం. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సూచనల మేరకు రాజస్థాన్‌లోని కోటా రైల్వే డివిజన్‌లో ఈ పరీక్షలు నిర్వహించారు.

తొలుత జనవరి 1న రైలును 130 కిలోమీటర్ల వేగంతో నడిపారు. ఆ తర్వాత వేగాన్ని 140, 150, 160కి పెంచారు. తాజాగా గురువారం ఈ వేగాన్ని గంటకు 180 కిలోమీటర్లకు పెంచారు. రాజస్థాన్‌లోని కోటా నుంచి లబాన్ స్టేషన్ల మధ్య 180 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లింది. ఆ సమయంలో సాధారణ ప్రయాణికులను సమం చేసేంత బరువును రైల్లో ఉంచారు. విభిన్నమైన ట్రాక్ పరిస్థితుల్లో దీన్ని పరీక్షించారు. వచ్చే నెలలోనూ ఈ ట్రయల్స్ కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు.

మరికొన్ని నెల్లలో వందే భారత్ స్లీపర్ రైళ్లను పట్టాలెక్కించే అవకాశాలున్నాయి. ఈ స్లీపర్ రైలులో మొత్తం 16 బోగీలు ఉంటాయని, అందులో 10 థర్డ్ ఏసీకి, 4 సెకండ్ ఏసీకి, ఒక బోగీ ఫస్ట్ ఏసీకి కేటాయించారని అధికార వర్గాలు పేర్కొన్నాయి. వందే భారత్ స్లీపర్ రైలులో సీటింగ్‌తో పాటు లగేజీ కోసం రెండు బోగీలు అందుబాటులో ఉంటాయి.

# మహా కుంభమేళాకు ఐఎండీ ప్రత్యేక వెబ్‌పేజీ!

న్యూఢిల్లీ: ఈనెల 13వ తేదీ నుంచి ప్రారంభమయ్యే మహా కుంభమేళాకు ఉత్తరప్రదేశ్‌లోని గంగ, యమున, సరస్వతి నదుల సంగమ ప్రదేశం ప్రయాగ్‌రాజ్ ముస్తాబవుతోంది. మహా కుంభమేళాకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ నేపథ్యంలో భారత వాతావరణ శాఖ తాజాగా కీలక ప్రకటన చేసింది. కుంభమేళా కోసం ప్రత్యేక వెబ్‌పేజీ రూపొందించినట్లు తెలిపింది.

అందులో ప్రతి 15 నిమిషాలకోసారి వాతావరణ పరిస్థితిని తెలుసుకోవచ్చని ఐఎండీ డైరెక్టర్ మనీశ్ రణాల్కర్ తెలిపారు. అంతేకాకుండా రోజుకు రెండుసార్లు వాతావరణ సూచనలను జారీ చేస్తామని వెల్లడించారు. 'రాబోయే మహా కుంభమేళాను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక వెబ్‌పేజీని ప్రారంభించాం. అందులో ప్రతి 15 నిమిషాలకోసారి వాతావరణ పరిస్థితిని తెలుసుకోవచ్చు. అంతేకాకుండా రోజుకు రెండుసార్లు వాతావరణ సూచనలు ఈ వెబ్‌పేజీలో అందుబాటులో ఉంటాయి' అని మనీశ్ రణాల్కర్ తెలిపారు.

ఇదిలావుండగా మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ సిద్ధమవుతోంది. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకూ 45



రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కుంభమేళాలో 45 కోట్లమంది భక్తులు పాల్గొని గంగాస్నానం ఆచరించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో యూపీ ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తోంది. దీనిలో పాల్గొనే భక్తుల సౌకర్యం కోసం 1,60,000 టెంట్లు, 1,50,000 మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తున్నారు. 15వేల మంది పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తారు. 1,250 కిలోమీటర్ల పైప్‌లైన్ సిద్ధం చేస్తున్నారు. 67 వేల ఎల్ఈడీ లైట్లు, 2 వేల సోలార్ లైట్లు, 3 లక్షల మొక్కలు ఏర్పాటవుతున్నాయి. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత కెమెరాలు, ఆర్ఎఫ్ఐడీ రిస్ట్‌బ్యాండ్స్, యాప్ ట్రాకింగ్‌లతో భక్తులను లెక్కిస్తారు.





# మరో ఇద్దరు కొత్త గవర్నర్ల ప్రమాణస్వీకారం

◆ఒడిశా, మణిపూర్ గవర్నర్లుగా కంభంపాటి హరిబాబు, అజయ్‌కుమార్ భల్లా ప్రమాణస్వీకారం

భువనేశ్వర్ : ఒడిశా గవర్నర్‌గా కంభంపాటి హరిబాబు శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. ఆయన చేత ఒడిశా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి చక్రధారి శరణ్ సింగ్ ప్రమాణం చేయించారు. ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లోని రాజ్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మోహన్ చరణ్, మాజీ సీఎం నవీన్ పట్నాయక్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, బీజేపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

కాగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కంభంపాటి హరిబాబు 2021 జులైలో తొలిసారి మిజోరం గవర్నర్‌గా నియమితులైన విషయం తెలిసిందే. ఒడిశా గవర్నర్ రఘుబర్‌దాస్ రాజీనామాతో.. ఆయన స్థానంలో కంభంపాటి హరిబాబును నియమిస్తూ గతేడాది డిసెంబర్‌లో కేంద్రం ప్రకటించింది.

మణిపూర్ గవర్నర్‌గా అజయ్‌కుమార్ భల్లా ప్రమాణస్వీకారం

న్యూఢిల్లీ: కేంద్ర హోంశాఖ మాజీ కార్యదర్శి అజయ్ కుమార్ భల్లా శుక్రవారం మణిపూర్ గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లోని దర్బార్ హాల్‌లో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం జరిగింది. 1984 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన భల్లాది.. అస్సాం – మేఘాలయా క్యాడర్. ఆగస్టు 2024 వరకు అయిదేళ్లపాటు ఆయన కేంద్ర హోంశాఖ కార్యదర్శిగా చేశారు. వాస్తవానికి భల్లాది పంజాబ్‌లోని జలంధర్. అయితే మణిపూర్ గవర్నర్‌గా ఆయన్ను నియమించడం ఆసక్తిగా మారింది. 2023 మే నుంచి మణిపూర్ వర్గ హింసతో రగిలిపోతున్న విషయం తెలిసిందే. మణిపూర్ గవర్నర్‌గా భల్లాను నియమిస్తూ డిసెంబర్ 24వ తేదీన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అధికారిక నోటిఫికేషన్ జారీ చేశారు. ఇదిలావుండగా గురువారం ఇంఫాల్‌లో భల్లాకు అరుదైన గౌరవం దక్కింది. మణిపూర్ డీజీపీ రాజీవ్ సింగ్ నేతృత్వంలోని బృందం ఆయనకు ఘన స్వాగతం పలికింది.

# ప్రాణాలు తీసిన పబ్‌జీ వ్యసనం!

◆పట్టాలపై దూసుకెళ్లిన రైలు

◆బీహార్‌లో ముగ్గురు యువకుల దుర్మరణం

పాట్నా : రైలు పట్టాలపై కూర్చొని ముగ్గురు యువకులు పబ్‌జీ గేమ్ ఆడుతుండగా.. వారిని రైలు ఢీకొట్టింది. దీంతో ముగ్గురు యువకులు అక్కడికక్కడే ప్రాణాలు మృతి చెందారు. ఈ విషాద ఘటన బీహార్‌లోని వెస్ట్ చంపారన్ జిల్లాలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. యువకుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. అయితే ముగ్గురు కూడా చెవుల్లో ఇయర్ ఫోన్స్ పెట్టుకుని.. పబ్‌జీ గేమ్‌లో మునిగిపోవడంతో.. రైలును గమనించలేకపోయారని పోలీసులు తెలిపారు. దీంతో రైలు వారిని ఢీకొట్టిందన్నారు. మృతులను ఫురాన్ ఆలం, సమీర్ ఆలం, హబీబుల్లా అన్సారీగా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



◆ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ ఎన్‌కౌంటర్

# ముగ్గురు మావోయిస్టుల మృతి

రాయ్‌పూర్: తాజాగా ఛత్తీస్‌గఢ్‌లోని గరియాబంద్ జిల్లాలో శుక్రవారం ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. మరికొంత మంది గాయపడినట్లు సమాచారం. అయితే భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు ఇంకా కొనసాగుతోన్నట్లు తెలుస్తోంది. అయితే సంఘటన స్థలంలో భద్రతా దళాలు కొన్ని ఆయుధాలను స్వాధీనం చేసుకుంది. ఈ ఎన్‌కౌంటర్‌ను గరియాబంద్ జిల్లా ఎస్పీ ఎస్.పి.నిఖిల్ రఖేచా ధ్రువీకరించారు.

మరోవైపు మావోయిస్టుల కోసం భద్రతా దళాలు కూంబింగ్ నిర్వహిస్తున్నట్లు సమాచారం. గరియాబంద్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సమావేశమైనట్లు భద్రతా బలగాలకు సమాచారం అందగా గాలింపు చర్యలు చేపట్టారు. ఈ విషయాన్ని మావోయిస్టులు పసిగట్టారు. దాంతో భద్రతా బలగాలపై కాల్పులకు దిగారు. ఆ వెంటనే భద్రతా బలగాలు సైతం ఎదురు కాల్పులకు దిగాయి. ఈ నేపథ్యంలో కొన్ని గంటల పాటు ఈ ఎన్‌కౌంటర్ కొనసాగింది. అయితే ఈ కాల్పుల్లో మరణించిన మావోయిస్టులను గుర్తించాల్సి ఉందని పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు.

# ఆపరేషన్ మెనీవేస్..

## మినీ భూకంపాన్ని తలపించిన ఇజ్రాయెల్ దాడి

సిరియాలోని ఓ భూగర్భ ఆయుధ తయారీ కేంద్రంపై ఇజ్రాయెల్ కమాండోలు మెరుపుదాడి చేశారు. కేవలం మూడు గంటల్లోనే మొత్తాన్ని పూర్తి చేశారు. అక్కడి పేలుడు పదార్థాలను ధ్వంసం చేస్తే.. ఏకంగా మినీ భూకంపమే వచ్చింది. తాజాగా ఇజ్రాయెల్‌కు చెందిన ఐడీఎఫ్ అందులోని కీలక ఘట్టాల వీడియోను పోస్టు చేసి దాడిని కళ్లకు కట్టినట్లు చూపింది. దీనికి పెట్టిన కోడ్‌నేమ్ ఆపరేషన్ మెనీవేస్'..! 120 మంది మెరికల్లాంటి కమాండోలు ఇందులో పాల్గొన్నారు.



2017కు ముందు దక్షిణ సిరియాలోని జమ్రాయ వద్ద ది సైంటిఫిక్ స్టడీస్ అండ్ రీసెర్చి సెంటర్ పేరిట ఓ ఆయుధ కర్మాగారం ఉండేది. ఇది ఇరాన్ కనుసన్నల్లో నడిచేది. ఇక్కడ వివిధ రకాల రాకెట్ ఇంజిన్లను తయారుచేసేవారు. 2017లో ఇజ్రాయెల్ వాయు సేన దాడి చేసి దాన్ని ధ్వంసం చేసింది. దీంతో ఆయుధ కర్మాగారాన్ని మస్యాఫ్ ప్రాంతంలోకి తరలించాలని ఇరాన్ నిర్ణయించింది. ఇక్కడ కొండల్లో దాదాపు 70నుంచి 130 మీటర్ల మేరకు భూమిని తవ్వి 2021లో ఇందులో క్షిపణుల ఉత్పత్తి మొదలు పెట్టింది. డమాస్కస్ తర్వాత ఈ ప్రదేశంలోనే అత్యధిక స్థాయిలో ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు మోహరించి ఉన్నాయి.

గుర్రపునాడా ఆకారంలో మూడు ప్రవేశద్వారాలతో దీనిని నిర్మించారు. ఒక దానినుంచి ముడి పదార్థాలు, రెండో దానినుంచి పూర్తయిన క్షిపణులు, మూడో దానినుంచి లాజిస్టిక్స్ ఆఫీసులు ఉన్నాయి. మొత్తం 16 గదుల్లో తయారీ కేంద్రాలు ఉన్నాయి. వీటిల్లో రాకెట్ ఫ్యూయల్ మిక్సర్లు, మిసైల్ బాడీ తయారీ యూనిట్లు, పెయింట్ రూమ్ వంటివి ఏర్పాటుచేశారు. ఈ ఫెసిలిటీలో 300 కిలోమీటర్ల రేంజిలో దాడి చేసే 100 నుంచి 300 క్షిపణులను ఏటా తయారు చేయగల సామర్థ్యం దీనికి ఉంది. ఇక్కడి ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు, ఇతర కారణాలరీత్యా హిజ్బుల్లాకు ఆయుధ సరఫరా సమయంలో కాన్వాయ్లపై ఇజ్రాయెల్ దాడి చేయలేదని భావించింది.

### ఇజ్రాయెల్ ఇలా ప్లానింగ్..

ఐడీఎఫ్ బృందాలు కూడా మస్యాఫ్ క్షిపణి తయారీ కేంద్రాన్ని గుర్తించాయి. నిఘా సమాచార సేకరణ మొదలు పెట్టాయి. కానీ, ఏళ్లతరబడి అవకాశం కోసం ఓపిగ్గా ఎదురుచూశాయి. అక్టోబర్ 2023లో హిజ్బుల్లా, హమాస్, ఇరాన్ అనుకూల సాయుధ దళాలు దాదాపు ఏకకాలంలో ఇజ్రాయెల్‌పై దాడులు మొదలుపెట్టాయి. దీంతో ఈ ఆయుధ కర్మాగారాన్ని ధ్వంసం చేయాలని ఇజ్రాయెల్ నిర్ణయించింది.

### షల్డాగ్ కమాండోలు.. యూనిట్ 669 మెడిక్‌లు..

ఈ ఆపరేషన్ కోసం అత్యున్నత దళమైన షల్డాగ్‌ను ఇజ్రాయెల్ ఎంపిక చేసింది. ఇక సెర్చ్ అండ్ రెస్క్యూలో నిష్ణాతులైన యూనిట్ 669ను దీనికి సాయంగా సిద్ధం చేసింది. దాదాపు రెండు నెలలపాటు వీరికి వివిధ రకాల ప్లాన్లపై కఠిన శిక్షణ ఇచ్చింది. వాతావరణ పరిస్థితుల ఆధారంగా ఆపరేషన్ డేట్‌ను 2024 సెప్టెంబర్ 8గా ఎంపిక చేసింది. అదే సమయానికి ఇంటెలిజెన్స్ ఆధారంగా మిసైల్ తయారీ కేంద్రం మ్యాపును సిద్ధం చేయడంతోపాటు.. సిరియా ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థల సామర్థ్యాలపై ఓ అంచనాకొచ్చింది.


### ఎయిర్డిఫెన్స్‌ల కళ్లుగప్పారిలా..

షల్డాగ్ యూనిట్‌కు చెందిన 100మంది కమాండోలు.. 20మంది యూనిట్ 669లు, సీహెచ్-53 యాసుర్ హెవిలిఫ్ హెలికాప్టర్లపై లక్ష్యం దిశగా బయల్దేరారు. వీరికి అండగా.. ఏహెచ్-64 అటాక్ హెలికాప్టర్లు, 21 ఫైటర్ జెట్లు, 14 నిఘా విమానాలు వెళ్లాయి. వీరంతా సిరియా గగనతల రక్షణ వ్యవస్థల కళ్లుగప్పేందుకు మధ్యదరా సముద్రం మీదుగా ప్రయాణించారు. అక్కడినుంచి సిరియా గగనతలంపైకి వారు చేరుకొన్నారు.

గగనతల రక్షణవ్యవస్థల కన్నుగప్పేందుకు చాలా తక్కువ ఎత్తులో హెలికాప్టర్లు ప్రయాణించాయి. కమాండోల హెలికాప్టర్లపై నుంచి సిరియా దళాల దృష్టి మళ్లించేందుకు వేర్వేరు లక్ష్యాలపై హెలికాప్టర్లు దాడులు చేశాయి. దీంతో మస్యాఫ్ పైనుంచి వాటి దృష్టిమళ్లింది. కమాండోల హెలికాప్టర్ సరిగ్గా మిసైల్ తయారీ కేంద్రం వద్ద ల్యాండ్ అయింది. షల్డాగ్ యూనిట్ కమాండోలు దానిని చుట్టుముట్టగా.. యూనిట్ 669 దళాలు హెలికాప్టర్లలో వేచిఉన్నాయి. ఎవరైనా గాయపడినా.. అత్యవసర పరిస్థితుల్లో తరలించేందుకు ఏర్పాట్లు చేశాయి. మరికొందరు ఓ డ్రోన్‌ను గాల్లోకి ఎగరవేసి చుట్టుపక్కల కదలికలను గమనిస్తున్నారు. ఇబ్బంది లేదు అని గుర్తించగానే.. క్షిపణి తయారీ కేంద్రంలోకి వారు చొరబడ్డారు. ఎక్కడికక్కడ అత్యంతకట్టుదిట్టంగా నిర్మించిన ఆ కేంద్రంలో.. లిఫ్ట్ ఉన్నట్టు కమాండోలు గుర్తించారు. వాటిసాయంతో దాదాపు 660 పౌండ్ల పేలుడు పదార్థాలను అందులో అమర్చారు. ముఖ్యంగా యంత్రాలు, మిక్సర్లు పూర్తిగా దెబ్బతినేలా ప్లాన్ చేశారు. అనంతరం కమాండో బృందం సురక్షితంగా బయటకు వచ్చేసి దానిని పేల్చేసింది. దీంతో ఒక టన్ను పేలుడు పదార్థాలు పేలినంత శక్తి విడుదలైంది. ఆ ప్రాంతంలో భూమి ఒక్కసారిగా కంపించింది. మొత్తం మూడు గంటల్లోనే ఈ ఆపరేషన్ మొత్తం పూర్తి చేశారు. ఈ ఆపరేషన్ కోసం జరిగిన కాల్పుల్లో మొత్తం 30మంది సిరియా గార్డులు, సైనికులు మృతి చెందారు.

# చైనాను వణికిస్తోన్న హెచ్‌ఎంపీవీ

**కొత్త వైరస్ లక్షణాలతో ఆస్పత్రుల ముందు క్యూలు**



చైనాలో మరో వైరస్ వ్యాప్తి చెందుతోందని, ప్రజలు పెద్ద ఎత్తున ఆసుపత్రుల ఎదుట క్యూ కట్టారంటూ వస్తోన్న వార్తలు మరోసారి ప్రపంచాన్ని వణికిస్తున్నాయి. 2001లోనే గుర్తించిన హ్యూమన్ మెటానిమో వైరస్.. ప్రస్తుతం డ్రాగన్ దేశంలో వెలుగు చూస్తోన్న కేసులకు ఓ కారణం. చైనా ఉత్తర ప్రాంతంలో దీని ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. ఆసియా దేశాలు కూడా దీనిపై దృష్టిసారించాయి. ఇంతకీ దీని లక్షణాలు ఏంటి..? నివారణ ఎలా?

హెచ్‌ఎంపీవీ వైరస్ లక్షణాలు కూడా ఫ్లూ, ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల మాదిరిగానే ఉంటాయని వైద్య నిపుణులు వెల్లడించారు. దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడగా అనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియాకు దారితీయవచ్చు. వ్యాధి లక్షణాలు బయటకు కనిపించడానికి మూడునుంచి ఆరు రోజులు పడుతుంది. అమెరికాకు చెందిన సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం.. చిన్నారులు, వృద్ధులు, బలహీనమైన రోగనిరోధక శక్తి కలిగిన వ్యక్తులు దీనిబారిన పడే అవకాశాలు ఎక్కువ.

### వ్యాప్తి ఇలా..

దగ్గు, తుమ్ము వల్ల వెలువడే తుంపర్లు. వైరస్ బారిన పడిన వ్యక్తులతో సన్నిహితంగా మెలగడం, కరచాలనం, తాకడం వంటి చర్యలు. వైరస్ వ్యాపించిన ప్రాంతాలను తాకిన తర్వాత నోరు, ముక్కు, కళ్లను తాకితే.

### నివారణ ఇలా..

చిన్నపాటి ముందుజాగ్రత్త చర్యలతో ఈ వైరస్ దరిచేరకుండా చూసుకోవచ్చు. సబ్బుతో 20 సెకండ్ల పాటు తరచూ చేతులు శుభ్రం చేసుకోవాలి. శుభ్రం చేసుకొని చేతులతో ముఖాన్ని తాకకుండా చూసుకోవాలి. వైరస్ బారినపడిన వ్యక్తులకు దూరం పాటించాలి. తరచూ తాకాల్సి వచ్చే పరిసరాలను శుభ్రం చేసుకోవాలి. వైరస్ బారినపడినవారు దగ్గు, తుమ్ము వచ్చేప్పుడు నోరు, ముక్కును కవర్ చేసుకోవాలి. ఆ తర్వాత చేతులు శుభ్రం చేసుకోవాలి. ఆ వ్యక్తులు తమ వస్తువులను ఇతరులతో పంచుకోకుండా చూసుకోవాలి. లక్షణాలు కనిపిస్తున్నప్పుడు నలుగురిలోకి వెళ్లడం కంటే ఇంట్లో రెస్ట్ తీసుకుంటే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. దానివల్ల వ్యాప్తికి అడ్డుకట్ట వేయవచ్చని చెప్తున్నారు.

# ప్రజాస్వామ్యం కుప్పకూలింది

**దక్షిణ కొరియాను వెక్కిరించిన ఉత్తర కొరియా**

దక్షిణ కొరియాలో నెలకొన్న రాజకీయ సంక్షోభాన్ని ఉత్తరకొరియా న్యూస్ ఏజెన్సీ ఎద్దేవా చేసింది. ఈమేరకు ప్యాంగాంగ్‌లోని కేసీఎన్ఏ (కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ) కథనం వెలువరించింది. చాలా అరుదుగా మాత్రమే దక్షిణ కొరియా విషయాలపై ఈ పత్రిక స్పందిస్తుంది. "డిసెంబర్ 3న మార్షల్ లా తర్వాత కీలుబొమ్మ దేశమైన దక్షిణ కొరియాలో అసాధారణంగా అభిశంసనలు చోటు చేసుకొంటున్నాయి. ఇప్పటికే అధ్యక్షుడిపై అరెస్టు వారెంట్ జారీ అయింది. అక్కడ సామాజిక, రాజకీయ గందరగోళం నెలకొంది" అని పేర్కొంది.

దక్షిణ కొరియాలో ప్రభుత్వరంగ సంస్థలు, వ్యవస్థలను ఉత్తరకొరియా తరచూ అమెరికా చేతిలో కీలుబొమ్మలుగా అభివర్ణిస్తుంది. అయితే.. డిసెంబర్ 3న మార్షల్‌లా ప్రకటనపై మాత్రం ఆ దేశ పత్రికలు ఏమీ స్పందించలేదు. కిమ్ పాలనలో రాజకీయ సుస్థిరతను హైలైట్ చేసేందుకు ఈ కథనాలు, వ్యాఖ్యానాలు ప్రచురిస్తున్నట్లు దక్షిణ కొరియా సంస్థ యోన్ హాప్ పేర్కొంది.

ప్రస్తుతం ఇరు కొరియా దేశాల మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. గతేడాది వరుసగా పాంగ్యాంగ్ క్షిపణి పరీక్షలు చేయడంతో పరిస్థితి దిగజారింది. దీంతోపాటు సియోల్‌పై వేల సంఖ్యలో చెత్త బెలూన్లను ప్రయోగించడంతో అక్కడి విమానయాన సంస్థలు తీవ్రంగా ఇబ్బంది పడ్డాయి. కొన్ని సందర్భాల్లో విమాన సర్వీసులను గంటలకొద్ది నిలిపివేయాల్సిన పరిస్థితి నెలకొంది.

# వాళ్లందరివీ వాలుజడలే..

వాలుజడ.. ఈ పదం అమ్మాయిలకు ఎంత ఇష్టమో. పొడవాటి జుట్టు ఆడవారికి ప్రత్యేక ఆకర్షణ. దీనిపై కవుల కలంనుంచి జాలువారిన పాటలెన్నో. ఆ గీతాల్లో వర్ణనకు అచ్చంగా సరిపోతారు రెడ్ యావో మహిళలు. వారి లాంగ్ హెయిర్ దృశ్యాలు మరోసారి నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. ఇంతకీ వీరి పొడుగు జడ వెనక కథేంటంటే..?

చైనాలోని గాంగ్జీ జువాంగుకు చెందిన హాంగ్లూ గ్రామంలో రెడ్ యావో జాతికిచెందిన మహిళల గురించి మాట్లాడాల్సి వస్తే.. వారి పొడవైన కురులే గుర్తొస్తాయి. ఆ ప్రత్యేకత వల్లే 'లాంగ్ హెయిర్' విలేజ్‌గా పాపులర్ అయిన ఆ గ్రామానికి ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులు వస్తుంటారు. ఆ పొడవాటి జడలే వారికి దీర్ఘాయుష్షు, శ్రేయస్సును అందిస్తాయని వారు విశ్వసిస్తుంటారు.

వయసు మీదపడినా నెరవని పొడవైన జుట్టు కోసం వారు వాడేది అత్యంత సహజమైన టెక్నిక్ మాత్రమే. వారు వాడే నేచురల్ షాంపూలో పులియబెట్టిన రైస్ వాటర్ కీలకం. బియ్యం కడిగిన నీరు తీసుకొని, గది ఉష్ణోగ్రత వద్ద పులిసే వరకు ఒకరోజు ఉంచుతారు. దానిలో కొన్ని మూలికలు జతచేసి ఉడికించి చల్లారబెడతారు. తర్వాత ఆ మిశ్రమాన్ని కుదుళ్ల వద్ద ఉంచి చివరి వరకు చేరేలా ఒక చెక్క దువ్వెనతో దువ్వుతారు. ఇలా పొడవాటి జుట్టు కోసం ఎంతో శ్రద్ధ చూపుతారు.

అయితే అంత ప్రేమగా పెంచిన కురులను వారి జీవితకాలంలో ఒకసారి కత్తిరిస్తారు. అంటే వారు పెళ్లికి సిద్ధమైనట్టేనని అర్థమట. ఆ కత్తిరించిన జుట్టునేమీ వారు పడేయరు. ఆ యువతికి పెళ్లయ్యేవరకు ఆమె కుటుంబం దానిని జాగ్రత్తగా భద్రపరుస్తుంది. ఇక వారు జుట్టు ముడేసుకునే తీరును బట్టి వారి వైవాహిక స్థితి తెలిసిపోతుందట. పెళ్లి కాని అమ్మాయిలు తలపై బ్లాక్ స్కార్ఫ్ ధరిస్తుంటారు. వెంట్రుకలు తల చుట్టూ చుట్టుకుంటే.. ఆమెకు పిల్లలు లేరని అర్థమట. అలా చుట్టుకున్న జుట్టుతోపాటు, భద్రపరిచిన వెంట్రుకలను ఒక బన్ రూపంలో తలపై ధరిస్తే పెళ్లి చేసుకొని, పిల్లలకు జన్మనిచ్చినట్టు అట.

వీరు ఈ జుట్టును ఎంతో పవిత్రమైన అంశంగా చూస్తారు. బ్లాక్ స్కార్ఫ్ ధరించని, కొప్పుపెట్టని జుట్టును బయటి మగవారు చూడటంపై ఆంక్షలున్నాయి. ఎప్పుడు ఎరుపురంగు దుస్తుల్లో కనిపించే ఈ మహిళలకు 80 ఏళ్ల వరకు తెల్ల జుట్టు రావడం అరుదట. ఈ పొడవాటి వెంట్రుకల విషయంలో వీరిపై గిన్నిస్ రికార్డు కూడా ఉంది మరి. 250 మంది మహిళలు కలిసి ఒక గొలుసులా ఏర్పడి ఒకరి జుట్టును మరొకరు దువ్వుతూ దీనిని సాధించేసుకున్నారు.



# మరోసారి చేతులెత్తేసిన బ్యాటర్లు



- ఐదో టెస్ట్‌లో 185 పరుగులకే ఆలౌట్
- తొలిరోజు ఆట ముగిసేసరికి ఆస్ట్రేలియా 9/1



బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో చివరిదైన ఐదో టెస్ట్ శుక్రవారం సిడ్నీలో ప్రారంభం కాగా ఈ మ్యాచ్‌లోనూ భారత బ్యాటర్లు తడబాటుకు గురయ్యారు. మొదటి ఇన్నింగ్స్‌లో 72.2 ఓవర్లలో 185 పరుగులకే ఇండియా ఆలౌటైంది. రిషభ్ పంత్ 40, రవీంద్ర జడేజా 26, జస్‌ప్రీత్ బుమ్రా 22, శుభ్‌మన్ గిల్ 20, విరాట్ కోహ్లి 17, వాషింగ్టన్ సుందర్ 14, యశస్వి జైస్వాల్ 10 పరుగులు సాధించారు. నితీష్ డకౌట్ కాగా.. కేఎల్ రాహుల్ (4) విఫలమయ్యాడు. ఆసీస్ బౌలర్లలో స్కాట్ బోలాండ్ 4, మిచెల్ స్టార్క్ 3, కమిన్స్ 2, నాథన్ లైయన్ ఒక వికెట్ తీశారు. భారత్ స్వల్ప స్కోరుకే ఆలౌటైనప్పటికీ.. ఆసీస్‌కు కూడా కంగారు పెట్టేలా కనిపిస్తోంది. మరో బంతి పడితే ఆట ముగుస్తుందనగా.. బుమ్రా అద్భుతమైన డెలివరీకి ఉస్మాన్ ఖవాజా (2) పెవిలియన్‌కు చేరాడు. స్లిప్‌లో కేఎల్ రాహుల్ సూపర్ క్యాచ్ పట్టాడు. తొలి రోజు ఆట ముగిసేసమయానికి ఆసీస్ మొదటి ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టానికి 9 పరుగులు చేసింది.

మరోసారి అదే బలహీనత..

ఆస్ట్రేలియాతో వరుసగా ఐదో టెస్టు మ్యాచ్ ఆడుతున్నప్పటికీ.. భారత బ్యాటర్లు ఏమాత్రం మారలేదు. తమ బలహీనతలను బయటపెట్టుకొని విఫలమవుతూనే ఉన్నారు. ఆరంభంలో ఆచితూచి ఆడిన ఓపెనర్లు యశస్వి, కేఎల్ రాహుల్ ఏకాగ్రతను కోల్పోయి, కట్టుదిట్టంగా బంతులు వేస్తున్న స్టార్క్, బోలాండ్ లకు వికెట్లను సమర్పించారు. సీనియర్ బ్యాటర్ రోహిత్ శర్మ లేకపోవడంతో మరింత బాధ్యతగా ఆడాల్సిన విరాట్ కోహ్లి క్రీజ్లో నిలబడినా.. తన బలహీనతను బయటపెట్టాడు. డకౌట్‌గా వెనుదిరగాల్సిన సమయంలో అదృష్టం కలిసొచ్చింది. కానీ, దానిని సద్వినియోగం చేసుకోవడంలో విఫలమయ్యాడు. మరోసారి ఆఫ్‌సైడ్ బంతిని వెంటాడి ఔటయ్యాడు. లంచ్ బ్రేక్ కు ముందు గిల్ అనవసరమైన షాట్‌తో నాథన్‌కు దొరికిపోయాడు. భారత ఇన్నింగ్స్‌లో టాప్ స్కోరర్ అయిన పంత్ హాఫ్ సెంచరీ సాధిస్తాడని అభిమానులు భావించారు. కానీ అతడి కోసమే పక్కాగా ప్లాన్ చేసినట్లు వేసిన షార్ట్ పిచ్ బంతిని షాట్ ఆడేందుకు ప్రయత్నించి ఔటయ్యాడు. ఆ తర్వాత జడేజా, నితీష్ వరుస బంతుల్లో పెవిలియన్‌కు చేరారు. గత మ్యాచ్‌లో సెంచరీ కొట్టిన నితీష్ (0) ఆఫ్ సైడ్ బంతిని కదిలించి ఔటయ్యాడు.

### చివర్లో బ్యాట్ ఝుళిపించిన బుమ్రా

పెర్త్ టెస్టు మాదిరిగా 150 పరుగులకే భారత్ ఆలౌట్ అవుతుందేమో అని ఒక దశలో అనిపించింది. అయితే, కెప్టెన్ జస్‌ప్రీత్ బుమ్రా దూకుడుగా ఆడి మూడు ఫోర్లు, ఒక సిక్స్ కొట్టి స్కోరు బోర్డును ముందుకుతీసుకెళ్లాడు. ప్రసిధ్ (3)తో కలిసి తొమ్మిదో వికెట్‌కు 20 పరుగులు, సిరాజ్ (3 నాటౌట్)తో కలిసి పదో వికెట్‌కు విలువైన 17 పరుగులు జోడించాడు. ఆఖరికి భారీ షాటుకు యత్నించి బుమ్రా చివరి వికెట్‌గా పెవిలియను చేరాడు.

### బుమ్రాతో కొన్‌స్టాస్ వాగ్వాదం.. తరువాతి బంతికే వికెట్

భారత్ బ్యాటింగ్ చేస్తున్నంతసేపు ఏదో ఒకటి మాట్లాడుతూనే ఉన్న కొన్‌స్టాస్ .. అదే దూకుడుతో బ్యాటింగ్‌ను ప్రారంభించాడు. బుమ్రా వేసిన మొదటి బంతినే బౌండరీగా మలిచాడు. బుమ్రా బౌలింగ్ వేస్తున్న సమయంలో ఉస్మాన్ ఖవాజా స్ట్రైకింగ్ చేస్తూ మధ్యలో కొంచెం సేపు ఆగి బ్యాటింగ్‌కు సిద్ధమయ్యాడు. ఏమైందంటూ ప్రశ్నించిన బుమ్రా మళ్లీ తన బౌలింగ్ స్థానానికి వెళుతుండగా కొన్‌స్టాస్ సమాధానం ఇచ్చాడు. దీంతో బుమ్రా.. నువ్వెందుకు మాట్లాడుతున్నావని అడిగాడు. కొన్‌స్టాస్ కూడా ఏమాత్రం తగ్గకుండా నోటికి పనిజెప్పాడు. గొడవ పెద్దది అవుతుందేమోనని అంపైర్, ఖవాజా ముందుకొచ్చారు. వారు సర్ది చెప్పడంతో వివాదం ముగిసింది. ఆ మరుసటి బంతికే ఖవాజా స్లిప్‌లో క్యాచ్ ఇవ్వడంతో భారత ఆటగాళ్లు సంబరాలు చేసుకుంటూ కొన్‌స్టాస్ వైపు వచ్చారు. అతడు మాత్రం వీరిని చూడనట్లుగా డగౌట్ వైపు నడుచుకుంటూ ముందుకు వెళ్లిపోయాడు.

### మ్యాచ్‌లో కొన్ని విశేషాలు

సిడ్నీ మైదానం వేదికగా తొలి ఇన్నింగ్స్‌లో గత 30 ఏళ్ల కాలంలో 200 కంటే తక్కువ పరుగులు నమోదు కావడం ఇది నాలుగోసారి. అందులో మూడు భారత్ చేసినవే కావడం గమనార్హం.

విదేశీ గడ్డపై తొలి ఇన్నింగ్స్‌లో 80 ఓవర్లలోపే ఆలౌట్ కావడం భారత్‌కు ఇది ఏడోసారి.

భారత స్టార్ పేసర్, కెప్టెన్ బుమ్రా బౌలింగ్ లోనే ఉస్మాన్ ఖవాజా గత 8 ఇన్నింగ్స్ ల్లో ఆరుసార్లు ఔట్ కావటం విశేషం

# వన్‌డే జట్టు కెప్టెన్‌గా హార్దిక్?

- క్రీడా వర్గాల సమాచారం..!

భారత క్రికెట్‌లో భారీ మార్పులు తప్పవనే వార్తలు వస్తున్నాయి. టీమిండియా వన్‌డే ఫార్మాట్ కెప్టెన్‌గా రోహిత్‌ను తప్పిస్తారని తెలుస్తోంది. ఇప్పటికే రెగ్యులర్ సారథి రోహిత్ శర్మ లేకుండానే ఆస్ట్రేలియాతో అత్యంత కీలకమైన ఐదో టెస్టును భారత్ ఆడుతోంది. రోహిత్ టెస్ట్ మ్యాచ్‌లకు వీడ్కోలు చెబుతారనే వార్తలు వస్తున్నాయి. తాజాగా మరో కథనం క్రికెట్ అభిమానుల్లో కొత్త చర్చకు దారితీసింది. టీమ్ ఇండియా వన్డే ఫార్మాట్ కెప్టెన్గా హార్దిక్ పాండ్యను బీసీసీఐ ఎంపిక చేయబోతోందని క్రీడా వర్గాలు చెబుతున్నాయి. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ కు పాండ్యను కెప్టెన్‌గా చేసి.. ఆ తర్వాత పూర్తిస్థాయి సారథిగా కొనసాగిస్తారని తెలుస్తోంది. అదే జరిగితే.. పాకిస్థాన్ ఆతిథ్యంలో ఫిబ్రవరిలో జరగబోయే చాంపియన్స్ ట్రోఫీలో రోహిత్‌కు బదులు పాండ్య నాయకత్వంలో టీమ్ ఇండియా ఆడాల్సి ఉంటుంది. అప్పుడు రోహిత్



జట్టులో ఆటగాడిగా ఉంటాడా, టెస్టులతోపాటు వన్డేలకూ గుడ్‌బై చెబుతాడా.. అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

ఇప్పటికే విరాట్ కోహ్లితో కలిసి రోహిత్.. టీ20లకు వీడ్కోలు చెప్పిన సంగతి తెలిసిందే. ఒకవేళ బీసీసీఐ. సిడ్నీ టెస్టు పూర్తయ్యేలోపే హార్దిక్‌ను వన్‌డే జట్టు కెప్టెన్‌గా ప్రకటిస్తే.. రోహిత్ టెస్టులతోపాటు వన్డేలకూ రిటైర్మెంట్ ప్రకటించినా ఆశ్చర్యపోనక్కర్లేదు. మరోవైపు కోహ్లి పరిస్థితి ఇందుకు భిన్నంగా ఏమీ లేదు. ఇప్పటికే అన్ని ఫార్మాట్లలో కెప్టెన్సీలను వదిలేసిన విరాట్ బ్యాటర్‌గానే కొనసాగుతున్నాడు. ఆసీస్ పర్యటనలో తన స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోతున్నాడు. అయితే, ఛాంపియన్స్ ట్రోఫీలోనూ ఆడి ఆ తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాలనే ఆలోచనలో కోహ్లి ఉన్నట్లు సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ మాత్రం జట్టుకే ప్రాధాన్యం ఇస్తాడు. ఫామ్ లేకపోతే ఎంత స్టార్ ఆటగాడినైనా సరే పక్కన పెట్టేందుకు వెనుకాడనని ఇప్పటికే రోహిత్ విషయంతో తేలిపోయింది.

### మూడు ఫార్మాట్లు.. ముగ్గురు కెప్టెన్లు!

భారత టీ20 జట్టు సారథిగా సూర్యకుమార్ యాదవ్ ఉన్నాడు. అతడి నాయకత్వంలోనే వచ్చే ఏడాది పొట్టి కప్ బరిలోనూ దిగే అవకాశం ఉంది. ఇక టెస్టులకు రోహిత్ గుడ్‌బై చెబితే.. ఇప్పుడు తాత్కాలిక కెప్టెన్‌గా ఉన్న జస్‌ప్రీత్ బుమ్రాను పూర్తిస్థాయి నాయకుడిగా మేనేజ్‌మెంట్ కొనసాగించే అవకాశం ఉంది. వన్డేలకు హార్దిక్‌ను కెప్టెన్‌గా ప్రకటిస్తే.. అప్పుడు మూడు విభిన్న ఫార్మాట్లకు వేర్వేరు సారథులు ఉన్నట్లు అవుతుంది. భారత క్రికెట్లో గతంలో ఎప్పుడూ ఇలా జరగలేదు. పరిమిత ఓవర్ల క్రికెట్ (వన్డేలు, టీ20లు)కు ఒకరు, టెస్టులకు మరొకరు కెప్టెన్సీ చేసిన దాఖలాలు మాత్రమే ఉన్నాయి..

# సిడ్నీ టెస్ట్‌కు పోటెత్తిన అభిమానులు

సిడ్నీ: ప్రస్తుతం భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న బోర్డర్- గవాస్కర్ ట్రోఫీలో ప్రతి మ్యాచ్‌కూ అభిమానులు పోటెత్తుతున్నారు. సిరీస్ నిర్ణయాత్మక ఐదో టెస్టు సిడ్నీ వేదికగా జరుగుతోంది. ఈ స్టేడియం కెపాసిటీ 48,000 కాగా.. ఐదో టెస్టు తొలి రోజు శుక్రవారం టీ విరామ సమయానికి 47,566 మంది ప్రేక్షకులు హాజరయ్యారు. ఈ మైదానంలో ఆసీస్, భారత్ మధ్య జరిగిన టెస్టు మ్యాచ్‌ల్లో తొలి రోజు ఇదే అత్యధిక హాజరు కావడం విశేషం. అంతేకాదు 1976 నుంచి సిడ్నీలో మొదటి రోజు ఆటకు ఇంత భారీ స్థాయిలో ప్రేక్షకులు రావడం ఇదే తొలిసారి అని క్రికెట్ ఆస్ట్రేలియా పేర్కొంది. ఇక్కడ 2004, జనవరిలో ఆసీస్, టీమ్ ఇండియా మధ్య జరిగిన టెస్టుకు ఫస్ట్ డే 44,901 మంది హాజరయ్యారు. 2007, జనవరిలో ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన యాషెస్ టెస్టు ఐదో రోజు ఆటను రికార్డు స్థాయిలో 46,070 మంది వీక్షించారు. భారత్, ఆసీస్ మధ్య ఐదో టెస్టుతో ఈ రెండు రికార్డులు బ్రేక్ అయ్యాయి.

మెల్‌బోర్న్‌లో ఇటీవల ముగిసిన బాక్సింగ్ డే టెస్టుకు కూడా అభిమానులు పోటెత్తారు. ఈ మ్యాచ్‌కు తొలి రోజు 87.242, రెండో రోజు 85,147, మూడో రోజు 83,073, నాలుగో రోజు 43,867, ఐదో రోజు 74,362 మంది ప్రేక్షకులు వచ్చారు. దీంతో ఆస్ట్రేలియా క్రికెట్ చరిత్రలోనే అత్యధిక మంది (3,73,691) వీక్షించిన మ్యాచ్‌గా రికార్డు సృష్టించింది. ఈ క్రమంలోనే 87 ఏళ్ల నాటి రికార్డును బద్దలు కొట్టింది. 1937లో ఆరురోజులపాటు జరిగిన యాషెస్ టెస్టును 3,50,534 మంది వీక్షించారు.



### విజయ్ హజారే ట్రోఫీలో..

# కరుణ్ నాయర్ పరుగుల వరద

### - హ్యాట్రిక్ సెంచరీలతో విధ్వంసం

విజయనగరం: విజయ్ హజారే ట్రోఫీలో 33 ఏళ్ల కరుణ్ నాయర్ పరుగుల వరద పారిస్తున్నాడు. విదర్భ కెప్టెన్‌గా ఉన్న అతను సెంచరీల మోత మోగిస్తున్నాడు. ఇప్పటికే వరుసగా రెండు శతకాలు బాదిన అతను.. శుక్రవారం విజయనగరంలో ఉత్తరప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ (112: 101 బంతుల్లో 11 ఫోర్లు, 2 సిక్సలు) మూడంకెల స్కోరు సాధించి హ్యాట్రిక్ సెంచరీ సాధించాడు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఉత్తరప్రదేశ్ 50 ఓవర్లలో 307 పరుగుల భారీ స్కోరు చేయగా, విదర్భ 47.2 ఓవర్లలోనే రెండు వికెట్ల నష్టానికి 313 పరుగులు చేసి ఘన విజయం సాధించింది.

గత నాలుగు మ్యాచ్‌ల్లో కరుణ్ నాయర్ నాటౌట్‌గా నిలిచాడు. జమ్మూ కాశ్మీర్‌పై (112 నాటౌట్: 108 బంతుల్లో), ఛత్తీస్‌ఘడ్‌పై (44 నాటౌట్), చండీగడ్‌పై (163 నాటౌట్ 107 బంతుల్లో), తమిళనాడుపై (111 నాటౌట్ 103 బంతుల్లో) పరుగుల వరద పారించాడు. దీంతో విదర్భ ఇప్పటివరకు ఆడిన ఐదు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించింది. కరుణ్ 2016లో ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్టులో ట్రిపుల్ సెంచరీ సాధించిన సంగతి తెలిసిందే. ఆ తరువాత భారత జట్టులో స్థానం కోల్పోయాడు. ఐపీఎల్లో గత రెండు సీజన్లలో అన్‌సోల్డ్ గాఉండగా.. ఇటీవల ముగిసిన మెగా వేలంలో రూ.50 లక్షలకు ఢిల్లీ క్యాపిటల్స్ అతడిని సొంతం చేసుకుంది.

### చెలరేగిన ప్రభ్‌సిమ్రన్

# విజయ్ హజారే ట్రోఫీలో వరుసగా మూడో సెంచరీ



పంజాబ్ ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్ విజయ్ హజారే ట్రోఫీలో దుమ్ము రేపుతున్నాడు. హైదరాబాద్‌తో శుక్రవారం అహ్మదాబాద్‌లో జరిగిన మ్యాచ్‌లో ప్రభ్‌సిమ్రన్ (137, 105 బంతుల్లో 20 ఫోర్లు, 3 సిక్స్‌లు) అద్భుత సెంచరీ సాధించాడు. ఇది అతడికి వరుసగా మూడో సెంచరీ కావడం విశేషం. గత రెండు మ్యాచ్‌లో.. ముంబయిపై (150 నాటౌట్), సౌరాష్ట్రపై (125) సెంచరీలు సాధించాడు. కాగా హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో అభిషేక్ శర్మ (93- నాటౌట్: 72 బంతుల్లో 7 ఫోర్లు, 6 సిక్సులు) కూడా అదరగొట్టాడు. అభిషేక్, ప్రభ్‌సిమ్రన్ జోడీ తొలి వికెట్‌కు 196 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. రమణ్ దీప్ సింగ్ (80, 53 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సు) కూడా దంచికొట్టాడు. అన్మోల్ ప్రీత్ (46), నేహల్ వధేరా (35) పరుగులు చేశారు. దీంతో పంజాబ్ 50 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 426 పరుగులు చేసింది. ఈ క్రమంలోనే విజయ్ హజారే ట్రోఫీలో ఒకే సీజన్లో రెండు సార్లు 400 పైచిలుకు స్కోరు చేసిన తొలి జట్టుగా పంజాబ్ రికార్డు సృష్టించింది. కాగా 427 పరుగుల లక్ష్యసాధనలో హైదరాబాద్ 346 పరుగులకు ఆలౌట్ అయింది.

గత మ్యాచ్‌లో సౌరాష్ట్రపై పంజాబ్ 424/5 స్కోరు చేసిన సంగతి తెలిసిందే. ఆ మ్యాచ్లో అభిషేక్ (170: 96 బంతుల్లో 22 ఫోర్లు, 8 సిక్సులు) ఆకాశమే హద్దుగా చెలరేగాడు. 425 పరుగుల లక్ష్యఛేదనలో సౌరాష్ట్ర 367 పరుగులకు ఆలౌటైంది.

24 ఏళ్ల ప్రభ్‌సిమ్రన్ ఐపీఎల్లో నూ పంజాబ్ జట్టుకే ఆడాడు. గత రెండు సీజన్లలో మెరుగైన ప్రదర్శన చేసి జట్టులో కీలక ఆటగాడిగా మారాడు. 2023 సీజన్లో ఓ సెంచరీ కూడా చేశాడు. దీంతో 2025 సీజన్ కు ముందు నిర్వహించిన మెగా వేలానికి ముందు ఇతడిని రూ.4 కోట్లకు పంజాబ్ రిటైన్ చేసుకుంది.

## బ్లో అప్



# కావాల్సింది, కోరుకోవాల్సింది.. ఆరోగ్యమే!



ప్రపంచంలోని సంపన్నుల గురించి మాట్లాడుతూ దర్శకుడు పూరి జగన్నాథ్ 'ఆరోగ్యమే మహాభాగ్యం' అని గుర్తుచేశారు. రోజుకు రూ.300 కోట్లు సంపాదిస్తున్నా... ఆరోగ్యంగా ఉండాలనే దేవుడిని కోరుకుంటారన్నారు. 'పూరి మ్యూజింగ్స్' పాడ్‌కాస్ట్‌లో తాజాగా బిలియనీర్లపై మాట్లాడారు.

"ఫోర్బ్స్ లెక్కల ప్రకారం.. ప్రపంచంలో ప్రస్తుతం దాదాపు 3 వేల మంది బిలియనీర్లు ఉన్నారు. వారిలో 10 శాతం మహిళలు. వాళ్లందరి ఆస్తి కలిపితే ఎన్నో ట్రిలియన్ డాలర్లు, ప్రపంచంలోని సగం సంపదంతా ఈ మూడు వేలమంది వద్దే ఉంది. ఎక్కువ మంది కోటీశ్వరులు టెక్నాలజీ, ఫైనాన్స్, రియల్ ఎస్టేట్ తదితర రంగాలకు చెందినవారు. 67 శాతంమంది బిలియనీర్లు స్వయంగా కష్టపడి పైకి వచ్చారు. మిగిలిన వారు వారసత్వంతో ఎదిగినవారు.

2023లో స్వయంగా ఎదిగిన బిలియనీర్ అలెగ్జాండర్ వాంగ్. అతడు 20 ఏళ్లకే సంపన్నుడయ్యాడు. కైలీ జెన్నర్ కూడా చిన్న వయసులోనే బిలియనీర్ అయింది. ఎక్కువమంది సంపన్నులు జీవించే ప్రాంతాలు కావడంతో న్యూయార్క్, మాస్కో, హాంకాంగ్,ముంబయిలను బిలియనీర్ సిటీస్ అని పిలుస్తారు. ఛారిటీల కోసం చాలామంది దానం చేశారు. వారెన్ బఫెట్, బిల్ గేట్స్ తమ సంపదలో 50శాతం ఇచ్చేశారు. ఎలాన్ మస్క్, జెఫ్ బెజోస్, రిచర్డ్ బ్రాన్సన్‌లాంటి వారు అంతరిక్ష పరిశోధనపై దృష్టి పెట్టారు. ఏదోకరోజు స్పేస్ ట్రావెల్‌ను అందుబాటులోకి తీసుకురావాలని శ్రమిస్తున్నారు. ఇలా ప్రతి బిలియనీర్‌కు ఒక విజన్ ఉంది.

ఈ మూడు వేల మంది సంపన్నులు దేవుడి ముద్దు పిల్లలు. వీరిలానే మనకూ వేల, లక్షల కోట్ల ఆస్తి కావాలని రోజూ మనం దేవుడిని మొక్కుతాం. మరి దేవుడు వారికి అన్నీ ఇచ్చాడు. అయినా మనకంటే ఎక్కువగా వారు దేవుడిని మొక్కుతారు. ఆరోగ్యంగా ఉండాలనే వారంతా కోరుకునేది. వయసు మీద పడుతున్న బిలియనీర్లు.. రోజులు గడుస్తుంటే భయపడుతూ బతుకుతుంటారు. ప్రతి గంటకు వారి బ్యాంకు ఖాతాలో డబ్బు జమ అవుతుంటుంది. ఎందుకంటే వారి ఆదాయం రోజుకు రూ.200 కోట్లు నుంచి రూ.300 కోట్లు ఉంటుంది. ఆయుష్షు ఎలాగూ పెరగదు కాబట్టి బతికినంత కాలం ఆనందంగా ఉంటూ మంచాన పడకుండా పోవాలనేది వారి కోరిక. మనదీ అదే ఆశ. అందుకే పెద్దలు 'ఆరోగ్యమే మహాభాగ్యం' అన్నారు. మనం జీవితంలో ఏం సాధించినా.. సాధించక పోయినా ఆరోగ్యంగా ఉంటే చాలు. ఏదోక రోజు దేవుడు మిమ్మల్ని కూడా ఎత్తుకుని ముద్దాడతాడు. అప్పటికి మీరు ఆరోగ్యంగా ఉంటే చాలు. అనుభవించేందుకైనా ఆరోగ్యం కావాలి". ఇదీ పూరీ లెసన్!

# ఆ గార్డ్స్.. షోకు కోసమే!

నటీనటుల బాడీగార్డులను ఉద్దేశించి బాలీవుడ్ నటుడు సోనూ సూద్ కీలక వ్యాఖ్యలు చేశారు. "ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించడం కోసం కొంతమంది బాడీగార్డులను పెట్టుకుంటారు. ఓసారి నా స్నేహితుడితో కలిసి కారులో ప్రయాణించిన్నప్పుడు మా పక్కన ఉన్న కారులో నుంచి ఒక వ్యక్తి బయటకు వచ్చాడు. చుట్టుపక్కల ఎవరూ లేపోయినా 'పక్కకు జరగండి' అంటూ అతడి బాడీగార్డ్ కేకలు వేశాడు. నిజం ఏంటంటే.. సెలబ్రిటీ ఎవరైనా ఎలాంటి హడావుడి లేకుండా షాపింగ్‌మాల్, హొటల్‌కు వెళ్తే.. ఎవరూ పట్టించుకోరు. నాకూ బాడీగార్డ్స్ ఉన్నారు. పబ్లిక్‌కి వెళ్లినప్పుడు ఎదుటి వారిని ఏమాత్రం ఇబ్బంది పెట్టవద్దని.. వారిపై అస్సలు చెయ్యి చేసుకోవద్దని చెబుతాను" అని సోనూసూద్ వివరించారు. తన తదుపరి చిత్రం 'ఫతేహ్' ప్రమోషన్స్‌లో భాగంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.



అనంతరం ఆయన 'దబాంగ్ 2'లో నటించే అవకాశం వస్తే రిజెక్ట్ చేశానని అంటూ..

"సల్మాన్‌తో నాకు మంచి అనుబంధం ఉంది. ఆయన్ని మా కుటుంబ సభ్యుడిగా భావిస్తుంటా. కలిసి వర్క్ చేసిన సందర్భాలు ఉన్నాయి. ఆయన హీరోగా నటించిన 'దబాంగ్‌'లో చెడ్డి సింగ్ పాత్రలో నటించా.

ప్రేక్షకులకు అది బాగానే నచ్చింది. 'దబాంగ్ 2' తెరకెక్కిస్తోన్న సమయంలో సల్మాన్, ఆయన సోదరుడు, చిత్ర నిర్మాత అర్బాజ్ ఖాన్ నన్ను సంప్రదించారు. సీక్వెల్లో కూడా చెడ్డి సింగ్ పాత్ర నన్నే చేయాలని అడిగారు. కథ విన్నాక నా రోల్ అంత ఆసక్తికరంగా అనిపించలేదు. అందుకే రిజెక్ట్ చేశా. ఎందుకు ఇలా చేశావని సల్మాన్ నన్ను అడిగారు. నా కారణాన్ని ధైర్యంగా చెప్పా. అయినా చేయమని అడిగారు. ఆసక్తి లేకుండా ఎలా నటిస్తానని అడిగా. వాళ్లు అర్థం చేసుకున్నారు" అని అన్నారు..

సోనూసూద్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రమే 'ఫతేహ్'. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందిన చిత్రమిది. జాక్వెలిన్ ఫెర్నాండెజ్ కీలక పాత్రలో నటిస్తున్నారు. జనవరి 10న విడుదల కానుంది.



# కిరణ్.. దిల్ రూబా

'క'తో మంచి విజయాన్ని అందుకున్నారు నటుడు కిరణ్ అబ్బవరం. ఆయన నటించిన సరికొత్త చిత్రం 'దిల్ రూబా'. విశ్వకరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. రుక్సర్ థిల్లాన్ కథానాయిక. మనసుని హత్తుకునే ప్రేమ కథతో ఇది తెరకెక్కుతోన్నట్టు సమాచారం. ప్రేమికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వచ్చేనెలలో విడుదలచేయనున్నారు. శుక్రవారం సినిమా టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ప్రేమికుడి పాత్రలో కిరణ్ అబ్బవరం నటన, డైలాగ్స్ యువతను ఆకట్టుకునేలా ఉన్నాయి. టీజర్‌ను షేర్ చేసిన ఆయన"లవ్‌లో ఉన్నవాళ్ల కోసమే కాదు బ్రేకప్ అయిన వాళ్లకోసం కూడా"అని పేర్కొన్నారు.



'భైరవం'తో సినీప్రియుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు బెల్లంకొండ సాయి శ్రీనివాస్. ఆయన, మంచు మనోజ్, నారా రోహిత్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి విజయ్ కనకమేడల దర్శకుడు. అదితి శంకర్, దివ్యా పిళ్లై, ఆనంది కథానాయికలు. శుక్రవారం సాయి శ్రీనివాస్ పుట్టినరోజును పురస్కరించుకొని చిత్రబృందం తాజాగా 'ఓ వెన్నెల' ఫుల్ లిరికల్ సాంగ్ రిలీజ్ చేసింది. తిరుపతి జావన లిరిక్స్ అందించగా.. అనురాగ్ కులకర్ణి, యామిని ఆలపించారు. ఈ చిత్రానికి శ్రీచరణ్ పాకాల స్వరాలు అందిస్తోన్న విషయం తెలిసిందే.

# దక్షిణాది దర్శకుడిని తిట్టేశా..

'ది కపిల్ శర్మ షో'తో విశేష ఆదరణను సొంతం చేసుకున్నారు నటి ఉపాసన సింగ్. తాజాగా ఆమె ఓఇంటర్వ్యూలో పాల్గొన్నారు. సినిమాల్లోకి అడుగుపెట్టిన సమయంలో తాను ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నానని అన్నారు. 'మైనే ప్యార్ కియా'లో హీరోయిన్‌గా మొదట తననే ఎంచుకున్నారని.. సల్మానాఖాన్ కంటే తాను ఎత్తుగా ఉండటం వల్ల తనని ఆ ప్రాజెక్ట్ నుంచి తొలగించారని తెలిపారు. దక్షిణాదికి చెందిన ఓ ప్రముఖ దర్శకుడు తనతో ఇబ్బందికరంగా వ్యవహరించాడని అన్నారు. "ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన సమయంలో నేనూ సమస్యలు ఎదుర్కొన్నా. దక్షిణాదికి చెందిన ఓ అగ్ర దర్శకుడి ప్రవర్తన వల్ల ఇబ్బందిపడ్డా. బాలీవుడ్ నటుడు అనిల్ కపూర్‌ను హీరోగా పెట్టి ఆయన ఒక సినిమా చేయాలనుకున్నారు. అందులోకి నన్ను హీరోయిన్‌గా ఎంచుకున్నారు. ఆమేరకు అగ్రిమెంట్స్‌పై సంతకం కూడా చేశా. ఈ సినిమాకు సంబంధించిన ప్రతి మీటింగుకు అమ్మ, చెల్లిని తోడు తీసుకువెళ్లేదాన్ని. 'ప్రతి మీటింగుకు వాళ్లనెందుకు తీసుకువస్తున్నావ్?' అని ఓరోజు ఆ దర్శకుడు నన్ను ప్రశ్నించాడు. ఓసారి రాత్రి 11.30 గంటలకు ఫోన్ చేసి సిట్టింగ్ కోసం హొటలుకు రమ్మని అడిగాడు. నా వద్ద కారు లేదని, రేపు ఉదయం ఆఫీసుకు వచ్చి కథ వింటానని బదులిచ్చా. దానికి ఆయన.. 'నీకు సిట్టింగుకు సరైన అర్థం తెలియదా? అని అడిగాడు.

నేను షాకయ్యా. ఆ తర్వాత రోజు ఉదయాన్నే కార్యాలయానికి వెళ్లి అక్కడ ఉన్న వాళ్లందరి ముందు ఆయన్ని తిట్టి బయటకు వచ్చేశా. ఆ ప్రాజెక్ట్ నా చేయి జారిపోవడంతో ఎంతో ఏడ్చేశా. ఆ ఘటన తర్వాత వారం రోజుల పాటు ఇంటినుంచి బయటకు రాలేదు. అనిల్ కపూర్‌తో సినిమా చేస్తున్నానని అందరికీ చెప్పా. ఇప్పుడు వాళ్లకు ఏం చెప్పాలా? అని ఆలోచించా. కానీ ఆ ఏడు రోజులే నన్ను మరింత స్ట్రాంగ్‌గా మార్చాయి. అమ్మ నాకెంతో సపోర్ట్ చేసింది. ఎన్ని సమస్యలు వచ్చినా ఇండస్ట్రీ వదలకూడదని అప్పుడే నిర్ణయించుకున్నా" అని ఆమె చెప్పారు. 'డర్', 'లోఫర్', 'భీష్మ', 'బాదల్, 'హంగామా', 'హల్చల్, 'డిస్కో సింగ్', 'బబ్లీ బౌన్సర్ వంటి చిత్రాల్లో ఉపాసన సింగ్ నటించారు.



పురాణ పాత్రలను ఆధారంగా చేసుకొని తెరకెక్కుతోన్న చిత్రం 'త్రిబాణధారి బార్బరిక్. భీముడి మనవడు, ఘటోత్కచుడి కుమారుడైన బార్బరికుడి కథతో ఈ చిత్రం రూపొందు తోంది. సత్యరాజ్, వశిష్ట ఎన్ సింహ, సాంచి రాయ్, సత్యం రాజేశ్, క్రాంతి కిరణ్, వీటీవీ గణేశ్, మొట్టా రాజేంద్ర, ఉదయభాను కీలక పాత్రలు పోషిస్తున్నారు. మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను దర్శకుడు మారుతి విడుదల చేశారు. ఇదొక అద్భుతమైన వర్క్ అన్నారు. టీముకు ఆల్ ది బెస్ట్ చెప్పారు.